

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

11-12-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 311, పేజీలు : 12 వెల : 8.00


**ఒక్కొక్కరికి పదికోట్లు.. ఆప్ కౌన్సిలర్లకు బిజెపి ఎర!** 5లో

**హిమాచల్ సిఎంగా సుఖ్వీందర్ ఎంపిక**

## టీచర్ల బదలీలకు మార్గదర్శకాలు

### రేపటినుంచి ప్రక్రియ మొదలు

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయుల బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ఉన్నత,ప్రాథమిక పాఠశాలల్లో పాఠ్యంశాల వారిగా ఉపాధ్యాయుల నియామకం కోసం బదలీల ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్నది.3-10 తరగతులకు 7,928 పాఠ్యంశ ఉపాధ్యాయుల అదనంగా కావాల్సిన అవసరాన్ని ప్రభుత్వ విద్యాశాఖ గుర్తించింది. ఇందుకోసం ప్రధానోపాధ్యాయుడు గ్రేడ్-2 సహా ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియను విద్యాశాఖ చేపట్టింది.బదిలీ ప్రక్రియ కారణంగా 2022-23 విద్యాసంవత్సరం ఒడిదొడుకులు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం విదా ్యశాఖను ఆదేశించింది.డిసెంబరు12 నుంచి జనవరి 12వ తేది వరకు కచ్చితంగా నెలరోజులపాటు బదలీల ప్రక్రియను ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా ప్రభుత్వ మార్గదర్శ కాలను జారీ చేసింది. జెడ్పీ. ఎంపీపీ పాఠశాలల్లోని గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయుల సర్వీసు కనీసం అయిదేళ్లు ఉండాలని ప్రభుత్వం తన ఉత్తర్వులో స్పష్టం చేసింది. ఉపాధ్యాయుల బదిలీలకు సర్వీసుతో సంబంధం లేదని ప్రభుత్వం ఉత్తర్వులో స్పష్టీకరించింది. బదిలీల ప్రక్రియకు సంబంధించి దరఖాస్తులను వెబ్ కౌన్సిలింగ్ ద్వారా నిర్వహిస్తామని వెల్లడించింది.

# ముంచేస్తున్న మాండుస్

### నెల్లూరు, చిత్తూరు, కడప, తిరుపతి జిల్లాల్లో తుఫాను తీవ్ర ప్రభావం

### పలు ప్రాంతాల్లో కుప్పకూలిన చెట్లు, తెగిన విద్యుత్ తీగలు

### తమిళనాడులోని మహాబలిపురం సమీపంలో తీరం దాటిన తుఫాను

### మరో రెండు రోజులు భారీ వర్షాలు



తిరుపతిలో పెనుగాలులకు వాహనాలపై కూలిన చెట్లు



నెల్లూరు జిల్లా తడలో భారీ వర్షాలకు నీటమునిగిన పంటచేలు

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మండూస్ తుఫాను ప్రభావం స్పష్టంగా కన్పిస్తోంది.గత అర్ధరాత్రి దాటిన తరువాత తుఫాను పుదుచ్చేరి- శ్రీహరికోట మధ్య మహాబలిపురం సమీపంలోతీరం దాటింది. వాయుగుండం బలహీనపడినప్పటికి ఆ ప్రభావంతో నాలుగైదు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి.ఈ సముద్రతీరంలో కొనసాగుతున్న అలజడితో మరో రెండు రోజులు ఉత్తర తమిళనాడు,దక్షిణ ఎపిలోని పలు జిల్లాల్లో అతిభారీ నుంచి భారీ వర్షాలు పడే అవకాశాలు కన్పిస్తున్నాయి.పలు చోట్ల చెట్లు కుప్పకూలి పోయాయి,కొమ్మలు విరిగి రోడ్లపై పడ్డాయి.పలు జిల్లాల్లో వాగులు వంకలు,ఉపనదులు పొంగి ప్రవాహిస్తున్నాయి.పెన్నా నది వరద నీరు భారీగా చేరుతుంది.పలు జిల్లాల్లో కరెంటు తీగలు తెగిపడటంతో ఆ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగింది. వివిధ జిల్లాల్లో లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి.జనవాసాల్లో రోడ్లు నీట మునిగి,ఇండ్లలోకి ప్రవేశించి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తోంది. పంటచేలు నీటమునిగాయి. వానలు సామాన్య జనజీవనంపై తీవ్ర ప్రభావం చూపించింది.ప్రభుత్వం అప్రమత్తమై సహాయక చర్యలను ముమ్మరంగా చేసింది.పలు చోట్లు పునరావాసానికి తరలించింది. నెల్లూరు. తిరుపతి, చిత్తూరు జిల్లాలపై తుఫాను ప్రభావం తీవ్రంగానే ఉంది.నెల్లూరు జిల్లాలో ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతుంది.80కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తున్నాయి.తుఫాను ప్రభావం తగ్గే వరకు వేటకు వెళ్మిద్దని మత్య్సకారులకు అధికారులు సూచిస్తున్నారు.

ప్రకాశం జిల్లాలోను వర్ష ప్రభావం కనిపిస్తోంది.మాండుస్ తుఫాను ప్రభావంతో అర్ధరాత్రి నుంచి తిరుపతి,చిత్తూరు జిల్లాల్లో ఈదురు గాలులుతో కూడిన భారీ వర్షం కురుస్తోంది.తిరుపతి నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. ఘాట్ రోడ్డులో వాహనదారులను టీటీడీ, పోలీసు సిబ్బంది అప్రమత్తం చేస్తోంది.తిరుపతికి భారీగా తరలివచ్చిన భక్తులు వర్షంలో తడిసి ముద్దవుతున్నారు. గదుల్లో ఆశ్రయం పొందిన భక్తులు బయటకు రావడం లేదు.నగరంలోని లక్ష్మీపురం, రామానుజ, అన్నమయ్య కూడళ్లు, పద్మావతివురం, లీలామహాల్, వెస్ట్ చర్చి, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, కృష్ణనగర్‌లోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. కడప జిల్లాలో తుఫాను ప్రభావంతో పలు ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి, కడప, రాయచోటి, రాజంపేట, పులివెందుల, రైల్వే కోడూరుల్లో భారీ వర్షం కురుస్తుంది. అన్నమయ్య జిల్లాలోను భారీ వానలు కురుస్తున్నాయి. ఆయా జిల్లాల్లో అధికార యంత్రాంగం కంట్రోలు రూమ్‌లు ఏర్పాటు చేసింది. తూర్పుగోదావరిజిల్లాల్లో సన్నటి తుప్పరతో పాటు మోస్తరు వానలు ≫2

# తక్షణమే తుఫాను సాయం

### అధికార యంత్రాంగం అప్రమత్తం

### ప్రభావిత జిల్లాలపై దృష్టి

### మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లొద్దు: సిఎం జగన్



**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** మాండస్ తుఫాను ప్రభావిత జిల్లాలపై పూర్తి దృష్టి పెట్టి సహాయక చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. మాండూస్ తుఫాను తీరం దాటినప్పటికి ఆ ప్రభావం రాష్ట్రంలోని పలు జిల్లాలపై పడింది. కీలకంగా ఆరు జిల్లాల్లో తుఫాను కారణంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నారు. నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాలో ప్రభావం స్పష్టంగా కన్పిస్తోంది.దీంతో శనివారం సీఎం జగన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులకు కీలకాదేశాలు జారీచేసారు. తుఫాను తీరం దాటినప్పటికి మరో రెండు రోజులు ఆ ప్రభావం రాష్ట్రంపై ఉంటుందని వాతావరణ శాఖతెలిపింది. ఈ నేపథ్యంలో సిఎం జగన్ అధికారులకు సహాయకచర్యలపై పలు ఆదేశాలు ఇచ్చారు,మత్స్యకారులు ఎవరు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లకుండా నిరోధించాలనే ఆదేశాల అమలు విషయంలో అత్యంత కీలకంగా వ్యవహరించాలని కోరారు.ఎక్కడా మత్స్యకారులు గల్లంతు వంటి సమాచారం వెలుగులోకి రాకూడదన్నారు. ఒక వేళ తుఫాను సమాచారం తెలియక మత్స్యకారులు వేటకు వెళ్ళితే, వెంటనే వారిని వెనక్కు తెప్పించే ప్రయత్నం చేయాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సిఎం జగన్ ఆదేశించారు.ప్రతి సహాయక శిబిరంలో వైద్యసేవలు, నాణ్యమైనఆహారం, మంచి నీరు ఉండాలన్నారు.ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు జరగాలన్నారు.విద్యుత్తు ఇబ్బంది ఏర్పడితే శిబిరాల్లో ప్రత్యామ్నయం ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి బాధిత కుటుంబానికి రూ.2000తో పాటుగా వారు వెళ్లే సమయానికి అవసరమైన అన్ని సహాయక చర్యలు తీసుకోవాలన్నారు.సహాయక కార్యక్రమాల్లో ఎక్కడా రాజీలేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సీఎం జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.ఆయా జిల్లాలకు అదనంగా నిధులను కేటాయించినట్లు అధికారులకు సిఎం జగన్ తెలిపారు. వర్షాల తరువాత కుడా వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని సిఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.

తిరుమల దర్శనానికి వచ్చిన భక్తులకు సహాయంగా నిలవాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. రైళ్లు,విమానా రద్దెయిన పరిస్థితుల్లో వారికి అన్ని రకాలుగా తోడుగా ఉండాలన్నారు.ప్రమాదకర పరిస్థితుల నేపథ్యంలో భక్తులు కిందకు రాకుండా పైనే ఉంచాలని ఆదేశాలు జారీ చేసారు.కనీసం ఒకటి,రెండు రోజుల పాటి వారికి తగిన వసతులు కల్పించాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి 25 కేజీల బియ్యం, వంటనూనె ప్యాకెట్, ఉప్పు. పప్పు, కారం, ఉల్లిపాయలు అందించాలని సిఎం జగన్ సూచించారు.తుఫాను వలన కురిసే భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకుని చర్యలు ఉండాలన్నారు. అవసరమైన చోట్ల సహాయ కార్యక్రమాలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. రిజర్వాయర్లు, చెరువులు, నీటివనరుల వద్ద ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనావేస్తూ తగిన విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వానలు తగ్గిన వెంటనే పంటచేలను పరిశీలించి నష్టం అంచనా వేయాలని తెలిపారు.

## పార్టీ ఎమ్మెల్యేలతో 14న సిఎం భేటీ

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎంఎల్‌ఏపనితీరును మరో పర్యాయం సీఎం జగన్ సమీక్షనున్నారు.ఆయా నియోజకవర్గాలో పార్టీ అంతర్గత నిర్వహించిన సర్వే అంశాలు,వచ్చే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి 18 నెలల ముందునుంచే పూర్తి స్థాయిలో జనంతో మమైకం కావడం తదితరంశాలను సీఎం జగన్ ఈ నెల14న సమీక్షిస్తారు,ఆయా నియోజకవర్గాలల్లో గడప,గడపకు కార్యక్రమం, సంక్షేమ కార్యక్రమాల అమలు తదితర కార్యక్రమాల్లో ఎంఎల్‌ఎలు ఎంత మేరకు సమర్ధవంతంగా వ్యవహరించారనే అంశంపై తన దగ్గర వున్న ఫీడ్ బ్యాక్ నివేదికల్లో అంశాలను వారికి వివరిస్తారు. పనితీరు సరిగ్గా లేని ఎంఎల్‌ఏలను ఈ సమావేశంలో ఆయన తీవ్ర స్థాయిలోనే హెచ్చరికలు జారీ చేసే అవకాశం ఉందంటున్నారు.ఇప్పటికి ఎంఎల్‌ఏల పని తీరుపై సిఎం జగన్ గత సమావేశంలో మార్గదర్శకాలు జారీ చేసారు.ఎంఎల్‌ఎలు తమ పనితీరు మార్చుకోకుంటే వారి స్థానే వేరొకరికి ఎంఎల్‌ఏ అభ్యర్థిత్వాన్ని ఇస్తామని, వారిని పక్కపెడతామని హెచ్చరించారు.సాధ్యమైనంత వరకు 151 అసెంబ్లీ స్థానాల్లో గతంలో గెలిచిన వారికే తిరిగి టిక్కెట్లు ఇవ్వాలనే లక్ష్యంతో పార్టీ ఉన్నందున వారు కుడా వారిపై ఉన్న నమ్మకాన్ని మరింత వృద్ధి చేసుకోవాలని స్పష్టం చేసారు. తాజాగా నిర్వహించే సమావేశంలో ఆయా ఎంఎల్‌ఏలకు వారిపై ఫీడ్ బ్యాక్‌ను అనుసరించి సిఎం జగన్ మార్గదర్శకాలు ఇస్తారు.



తిరుపతి జిల్లా సోమలలో వరదలకు కొట్టుకుపోయిన రోడ్డు

## తిరుమల-తిరుపతి అతలాకుతలం

### పెనుగాలులకు కూలిన చెట్లు

### పాపవినాశనం, శిలాతోరణం, శ్రీవారి మెట్టుదారి మూసివేత

**తిరుమల, డిసెంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన మాండూస్ తుఫాన్ తమిళనాడు పుదుచ్చేరి వద్ద తీరం దాటిన తరువాత తిరుపతి జిల్లాను అతలాకుతలం చేసింది. శనివారం వేకువజామున నుంచి జోరువాన కురవడంతో తిరుపతి నగరం, తిరుమల సప్తగిరులు జలమయమయ్యాయి. జోరువానకు తోడు బలమైన ఈదురుగాలులు వీయడంతో తిరుమలలోని ఏఎన్‌సి ప్రాంతంలో భారీ వృక్షం నేలకూలింది. తిరుపతి నగరంలో పలుకాలనీల్లో చెట్లు కూలిపోవడం, రోడ్లపై నీరుమోకాటిలోతు నిలచిపోయింది. తిరుపతి లక్ష్మీపురం కూడలి సమీపంలోని కెనడీనగర్‌లో విద్యుత్‌స్తంభం నేలకొరిగింది. భారీ వృక్షం విరిగి పడటంతో ఓ కారు పాక్షికంగా ధ్వంసమైంది. 25ఇళ్లు వరదనీటితో మునకకు గురయ్యాయి. శనివారం ఉదయానికి మాండూస్ బీభత్సం సృష్టించింది.

తిరుమలలో కూడా వేకువజామున నుంచి బలమైన వర్షం కురవడంతో వరదనీటితో జలమయమైంది. శ్రీవారి ఆలయం ముందు పరిసరాల్లో నీరునిలిచింది. ప్రధాన జలాశయాలు దాదాపు పూర్తిగా వరదనీటితో నిండి జలకళ సంతరించుకున్నాయి. పాపవినాశనం గేట్లను తెరవడంతో వరద నీరు ఔట్‌ఫ్లో సమీపంలోని అటవీ ≫2

## డిస్కంల నడుమ ఉద్యోగుల బదలీలు

### ఆమోదించిన ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార_ప్రతినిధి:** రాష్ట్రంలోని విద్యుత్తు సంస్థల ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్తను తెలిపింది.దాదాపు 17 ఏళ్ళ తరువాత ఏపీ ట్రాన్స్‌కో, ఏపీ జెన్‌కోతో పాటు ఏపీ తూర్పు,మధ్య, దక్షిణ ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ(డిస్కంలలోని ఉద్యోగులు ఒక సంస్థ నుంచి మరో సంస్థకు బదిలీ అయ్యే అవకాశాన్ని కల్పించింది.ఈ విధమైన బదిలీలపై 2005లో బ్యాన్ అమలులోకి వచ్చింది.దాంతో ఏ సంస్థ పరిధిలోని ఉద్యోగులు అదే సంస్థ పరిధిలోనే బదిలీలవుతున్నారు. ఏపీఈపీడీసీఓఎల్ పరిధిలోని పని చేసే ఉద్యోఉలు ఆ సంస్థ పరిదిలోనే జిల్లాల్లోనే బదిలీ అవుతూ వచ్చారు.నూతనంగా ప్రభుత్వం వెసులుబాటులోకి తీసుకుని వచ్చిన విధానంతో ఏపీఈపీడీసీఓఎల్ పరిధిలోని ఉద్యోగులు ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని జిల్లాలకు బదిలీని కోరవచ్చు.ఈ బదిలీల ప్ర క్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు ఏపీ ట్రాన్స్‌కో హెచ్‌ఆర్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ చైర్మన్ ఓ కమిటిని ఏపీ ఇందనశాఖ ఏర్పాటు చేసింది.ఈ మేరకు ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వి.విజయానంద్ ఉత్తర్వులను జారీ చేసారు.ఈ నెల12వ తేదిలోగా సిబ్బంది తమ బదిలీ అభ్యర్ధన దరఖాస్తులను హెచ్‌ఆర్ కమిటీకి అందించాల్సి ఉంటుంది. నిబంధనల ప్రకారం దరఖాస్తు ప్రతిపాదనలను పరిశీలించిన తరువాత కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి అందజేస్తోంది. ప్రభుత్వ ఇంధన శాఖ పరిశీలననంతరం ఉద్యోగుల బదిలీలు జరుగుతాయన్నారు.

## రాజంపేట నియోజకవర్గంలో విషాదం

### ఒంటిమిట్ట మండలంలో ముగ్గురు మృతి

**తుఫాను తాకిడికి 110 ఎకరాల్లో నేలకూలిన అరటితోటలు** 2లో




## విజయవాడ రైల్వే స్టేషన్‌లో క్యూఆర్ కోడ్ విధానం

### ప్రయాణికులకు తప్పిన తిప్పలు

### యుటిఎస్ యాప్ అందుబాటులోకి

**విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ రైల్వే ప్రయాణీకులకు టికెట్‌ల కోసం కంగారుపడుతూ బండి రావడానికి అర్ధగంట ముందునుంచే క్యూలైన్లో నిలబడే కష్టాలు తప్పాయి. రైల్వే స్టేషన్‌లో ఎక్కువ సేపు వేచిఉండకుండా, కాళ్లు నొప్పి పుట్టేలా క్యూలో నిల్చోకుండా క్యూ ఆర్ కోడ్‌ను అధికారులు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఫలితంగా దానిని స్కాన్ చేసి కావాల్సిన టికెట్‌ను తీసుకొనే వెసులుబాటు ప్రయాణీకులకు లభించింది. ప్రయాణీకుల రద్దీని తగ్గించేందుకు యూటీఎస్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చి విస్తృతంగా ప్రచారం చేశారు. దీంతో చాలా మంది ప్రయాణీకులు దాని ద్వారానే టికెట్ తీసుకుంటున్నారు. మరీ ముఖ్యంగా ఉదయం వేళ విజయవాడ నుండి విశాఖ,చెన్నై,సికింద్రాబాద్ ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్ల ప్రయాణీకులు జనరల్ టిక్కెట్ల కోసం పడరాని పాట్లు పడేవాడు. చాలాసేపు ముందుగానే స్టేషన్‌కు చేరుకుని టికెట్ కోసం క్యూలో నిల్చునేవారు. ఒక్కోసారి టికెట్ తీసుకోవడానికి ముందే రైలు కదిలి పోవడంతో కౌంటర్ల వద్ద పెరిగిపోతున్న రద్దీ సమస్యను పరిష్కరించేందుకు అధికారులు యూటీఎస్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చి స్టేషన్‌లో ఎక్కడికక్కడ క్యూఆర్‌కోడ్‌లను ఏర్పాటు చేశారు.

ప్రయాణీకులు స్టేషన్‌కు చేరుకున్నాక యూటీఎస్ యాప్‌ను ఓపెన్ చేసి అక్కడి క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే సరి.ఎక్కడికి కావాలంటే అక్కడికి టికెట్ తీసుకొని ఎంచక్కా వెళ్లిపోవచ్చు. క్షణాల్లోనే టికెట్ చేతిలోకి వస్తుండటంతో ప్రయాణీకుల వెతలు తప్పాయి. టికెట్ కౌంటర్ల వద్ద రద్దీ తగ్గింది. టికెట్ కోసం స్టేషన్‌కు ముందుగా రావాల్సిన భాధ కూడ తప్పింది. ఈ ప్రయోగం సత్ఫలితాలు ఇస్తుండటంతో ప్రస్తుతం 5 బుకింగ్ కౌంటర్ల వద్ద ఏర్పాటు చేసిన ఈ క్యూ ఆర్ కోడ్‌లను దశల వారీగా అన్ని ప్లాట్‌ఫామ్‌ల లోనూ ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

## గుజరాత్ సిఎంగా మళ్లీ భూపేంద్ర పటేల్

### శాసనసభా పక్ష నేతగా ఏకగ్రీవ ఎన్నిక

**గాంధీనగర్, డిసెంబరు 10:** గుజరాత్ ముఖ్యమంత్రిగా మళ్లీ భూపేంద్రపటేల్‌నే నియమించేందుకు హైకమాండ్ నిర్ణయించింది. రెండోసారి శాసనసభా పక్షనేతగా ఎన్నికయిన భూపేంద్రపటేల్ ఈనెల 12వ తేదీ ప్రమాణస్వీకారంచేస్తారని ప్రకటించారు. బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతోపాటుప్రధాని నరేంద్రమోడీ, హోం మంత్రి అమిత్‌షాలుకూడా ఈ ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొంటారు. గుజరాత్ బిజెపి చీఫ్ సిఆర్‌పాటిల్‌మాట్లాడుతూ సోమవారం పటేల్ కొత్త ముఖ్యమంత్రిగా ప్రనమాణం చేస్తారని గాంధీనగర్‌లోని హెలిపాడ్‌గ్రౌండ్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని ప్రకటించారు. 60ఏళ్ల భూపేంద్రపటేల్ ప్రస్తుతముఖ్యమంత్రిగా రాజీనామాచేసారు. దీనితో పాటే ఆయన కేబినెట్‌కూడా మొత్తం రద్దయింది. కొత్తప్రభుత్వం ఏర్పాటుకోసం ఆయన ఇప్పటికే గవర్నర్‌ను కలిసి విజ్ఞప్తిచేసారు. రాష్ట్రంలో బిజెపి వెల్లువలాంటి విజయం సొంతంచేసుకుంది. 60 ఏళ్ల భూపేంద్రపటేల్ అంచలంచెలుగా బిజెపిలో ఎదిగారు. గత ప్రభుత్వంలో ఆయన పనితీరుకు మెచ్చిన హైకమాండ్ మళ్లీ ఆయనకే పగ్గాలు అప్పగించింది. సీనియర్ బిజెపి నాయకులు రాజ్‌నాథ్ సింగ్, బిఎస్ యెడియూరప్ప, అర్జున్ ముండాలు కేంద్రపరిశీలకులుగా శనివారం ఎమ్మెల్యేల సమావేశం నిర్వహించారు. అందరూ ఏక ≫2



కడప జిల్లాలో తుఫాను ధాటికి ధ్వంసమైన అరటి తోటలు

# ముంచేస్తున్న మాండూస్

≫ కురుస్తున్నాయి.వానలు భారీగా కురిసే అవకాశం ఉండటంతో వాతావరణ హెచ్చరిక మేరకు అధికారులు అప్రమత్తమయ్యారు. ధాన్యం కొనుగోళ్లను ముమ్మరం చేశారు. జిల్లాలో ఇప్పటి వరకు 30,126 మంది రైతుల నుంచి 1.46లక్షల 417 మెట్రిక్‌టన్నుల ధాన్యంసేకరించారు. వాన ప్రభావం ధాన్యంపై పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. మాండూస్ తుఫానుప్రభావంతో తిరుమలలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వానలు నేపథ్యంలో టిటిడి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టింది. వర్షం కారణంగా పాపవినాశనం, జపాలి, వేణుగోపాలస్వామి ఆలయం,ఆకాశగంగ, శ్రీవారి పాదాలకు వాహనాలను టీటీడీ అనుమతించడం లేదు. ఘాట్‌రోడ్లలో అక్కడక్కడా కొండ చరియలు విరిగిపడుతున్నాయి.ఈ క్రమంలో వాహనదారులకు టిటిడి అప్రమత్తం చేసింది.ఈ పరిణామాల నడుమ తిరుపతిలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎంఎల్‌ఏ భూమన నాగిరెడ్డి పర్యటించారు. విశాఖ, ఉమ్మడి గోదావరి, కృష్ణా, ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోను, ఇతర జిల్లాలోను తుఫాను కారణంగా మంగు వాతావరణం నెలకుంది.వాతావరణం చల్లబడింది.పగటి ఉష్ణోగ్రతలు 12-18 డిగ్రీల నడుమ ఉన్నాయి. సన్నటి జల్లు వానలు కురుస్తున్నాయి. తుఫాను కారణంగా కురుస్తున్న వానలు, వరదలపై ఏపీప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి ఆయా జిల్లా కలెక్టర్లు, అధికారులతో టెలికాన్ఫరెన్స్ ను నిర్వహించారు.తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను పర్యవేక్షించడంతో పాటుగా నేడు,రేపు పర్యటించాలని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. రాష్ట్ర విపత్తుల నిర్వాహణాధికారి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో శుక్రవారం అర్ధరాత్రిదాటిన తరువాత నుండి శనివారం ఉదయంవరకు అన్నమయ్య జిల్లాలో 23.3మిమీ, చిత్తూరు జిల్లాలో 30.5 మిమీ, ప్రకాశం జిల్లాలో 14.1 మిమీలు,నెల్లూరు జిల్లాలో 57.6మిమీలు, తిరుపతి జిల్లాలో 75.7 మిమీలు,కడప జిల్లాలో 14.5 మిమీల వర్షపాతం కురిసింది. లభించిన సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలోని ఆరుజిల్లాలో 109 ప్రాంతాల్లో 64.5 మిమీటర్ల వర్షపాతం నమోదైంది. తుఫాను ప్రభావంతో పలు తీరాల్లో సముద్రం 10 నుంచి 20 మీటర్లుమేరకు సముద్రం ముందుకు వచ్చాయి. తిరుపతితో పాటు పలునగరాల్లో వర్షపు నీరు రోడ్లు పైకి రావడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగింది. విజయవాడ,గుంటూరు.నెల్లూరు, కడప, చిత్తూరు నగరాలపైన తుఫాను ప్రభావం చూపింది.

# రాజంపేట నియోజకవర్గంలో విషాదం

## ఒంటిమిట్ట మండలంలో ముగ్గురు మృతి

### తుఫాను తాకిడికి 110 ఎకరాల్లో నేలకూలిన అరటితోటలు

### పొంగి ప్రవహించిన గుంజననది

**రాజంపేట అర్బన్, డిసెంబరు 10 ప్రభాతవార్త :** మాండూస్ తుఫాను తాకిడితో కడప – అన్నమయ్య జిల్లాల పరిధిలోని రాజంపేట నియోజకవర్గంలో విషాదం నెలకొంది. ఒంటిమిట్ట మండలంలో తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షం, ఈదురుగాలులతో గోడ కూలిన దుర్ఘటనలో కొమ్ము పద్మావతి(43) అనే మహిళ అక్కడికక్కడే మరణించింది. అలాగే ఇదే మండలంలోని సాలాబాదు ఎస్‌టికాలనిలో నీటికుంటలోపడి హర్ష(6), భ్రావ్య(5) అనే చిన్నారులు దుర్మరణం చెందారు. ఇంటి ముందు మరుగుదొడ్డి కోసం తవ్విన గుంతలోకి నీరు చేరాయి. ఈ సమయంలో వారు అక్కడికి వెళ్లి జారిపడడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే కుటుంబ సభ్యులు దగ్గరని వెలికితీసి 108లో కడప రిమ్స్‌కు తరలించారు. వారు మరణించినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. దీంతో సాలాబాదు దళితవాడలో విషాదం నెలకొంది. కాగా మాండూస్ తుఫాను తాకిడికి రాజంపేట డివిజన్‌లో అరటి తోటలకు భారీ నష్టం వాటిల్లింది. ఆకేపాడు ప్రాంతంలోనే 110 ఎకరాల అరటి తోటలు నేలకూలాయి. పలుచోట్ల బొప్పాయి తోటలు కూడా దెబ్బతిన్నాయి. పోలి పంచాయతీలో దెబ్బతిన్న అరటి తోటలను ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పరిశీలించారు. రైతులను ఆదుకోవాలని కలెక్టర్‌కు ఫోన్‌ద్వారా తెలియజేశారు. అలాగే ఒంటిమిట్టలో మరణించిన మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే సొంతంగా అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయాన్ని ఎంపిపి జనార్దన్‌రెడ్డి ద్వారా అందజేశారు. రాజంపేట రెవెన్యూ డివిజన్‌లో ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగలేదని ఆర్‌డిఒ కోదండరామిరెడ్డి 'వార్త'కు తెలిపారు. తుఫాను తాకిడికి 76 లక్షల నష్టం వాటిల్లినట్లు తెలిపారు. పంచాయతీ రాజ్ రోడ్లకు 20 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు తెలిపారు. రైల్వేకోడూరు అత్యధికంగా 19 సెం.మి వర్షపాతం నమోదు అయ్యింది. గుంజననది పొంగి ప్రవహించింది. ముస్లెరు, పుల్లంగేరు కూడా పొంగి ప్రవహించాయి. రాజంపేటలో కూడా 10 సెం.మి మేర వర్షపాతం నమోదు అయ్యింది.

**వందలాది ఎకరాల్లో పంట పొలాలు మునక..**

**తడ, డిసెంబరు 10 ప్రభాతవార్త:** మాండోస్ తుపాను ప్రభావంతో భారీ వర్షాల వల్ల వందలాది ఎకరాల వరిపంట జలమయమైంది. గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు తడ మండలంలోని పలు గ్రామాల్లోపంట నీటిపాలైంది. వర్షం ప్రభావం ఎక్కువగా ఉన్నందున లేత వరిపైరుతో పాటు ముదురు చల్లకం పైర్లు కూడా దెబ్బతిన్నట్లు రైతులు తెలిపారు. అవసరమైన సమయాన వర్షాలు లేకుండా ప్రస్తుతం ఒకేసారి కుంభవృష్టిగా కురవడం వల్ల పంట నష్టం ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇదిలావుంటే తడ మండలంలోని పంట నష్టాన్ని అంచనా వేయాలని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించినట్లు తెలిసింది. వ్యవసాయ, ఉద్యానవన శాఖలకు నష్టాలు అంచనా వేయాలని మండల స్థాయి అధికారులకు ఆదేశాలు అందాయి. తుపాను వెలిసినప్పటికీ వరద ప్రభావం వల్ల పల్లెల్లో పాడైపోయిన పారిశుధ్యంను తిరిగి పునరుద్ధరించాలని, దెబ్బతిన్న రోడ్ల గురించి ఉన్నతాధికారులకు తెలపాలని కూడా చెప్పారు. ఇదిలావుండే ఒక్క తడ మండలంలోనే వరిపంట భారీగా దెబ్బతిన్నట్లు అధికారులకు రైతుల నుంచి విజ్ఞప్తులు అందుతున్నాయి. పాముల కాలువ సమీపంలో పంట మునిగి పైభాగం మాత్రమే కనిపిస్తోంది. శనివారం సాయంత్రానికి కూడా వరద ప్రభావం తగ్గకపోవడంతో నెర్రికాలువ గట్టుబలుచోట్ల నీటితో ప్రవహిస్తున్నాయి. రైతులు కూడా అక్కడక్కడా వరద నీటిని మళ్లించుకుంటూ పంటను కాపాడుకునే ప్రయత్నిస్తున్నారు.



శనివారం బెంగళూరులో జాతీయ గ్రామీణాభివృద్ధి అకాడెమీ కొత్త క్యాంపస్‌ను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్

# అతలాకుతలం

≫ ప్రాంతంలోకి వది లారు. లోతట్టు ప్రాంతాలను అప్రమత్తం చేసి బాధితులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చూశారు. సప్తగిరుల కొండల్లోంచి భారీగా వరదనీరు చేరడంతో శ్రీనివాసమంగాపురం సమీపంలోని శ్రీవారిమెట్లు కాలినడక దారి మెట్లపై భారీగా వరదనీరు రావడంతో దారిని తాత్కాలికంగా మూసివేశారు. తిరుమలలోనూపాపవినాశనం, శిలా తోరణం, శ్రీవారిపాదాలకు వెళ్లేమార్గాలను ఉదయం నుంచే టిటిడి అధికారులు ముందు జాగ్రత్తగా మూసేసి రాకపోకలనునిషేధించారు. ఈ మార్గంలో భక్తులరాకపోకలను ఆదివారం మధ్యాహ్నం వరకు నిలుపుదలచేయనున్నారు. ఇదిలా ఉండగా మాండూస్ తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా తిరుమల, తిరుపతిలో భారీ వర్షం కురుస్తుండటంతో తిరుమలకు వచ్చే రెండో ఘాట్ మార్గంలో ద్విచక్రవాహనాలను నిలుపుదల చేశారు. ఉదయం నుంచి ఘాట్‌లో పూర్తిగా ద్విచక్రవాహనాలను అనుమతించలేదు. రెండోఘాట్‌లో వరదనీటి ఉధృతి ఎక్కువగా ఉండటం, బలమైన గాలులు వీయడంతో ఈ చర్యలు తీసుకున్నారు. తిరుమలకొండపై కూడా ఉదయం నుంచి పొగ మంచు దట్టంగా అలముకుంది. మనిషికి మనిషి దగ్గరగా చేరవరకు గుర్తించలేని పరిస్థితి ఏర్పడింది. దేవదేవుని ఆలయం కూడా పొగమంచుతో కమ్మేసింది. ఆలయంలోపలకు వెళ్లే భక్తులు, దర్శనానంతరం వెలుపలకు వచ్చే భక్తులు అప్రమత్తంగా ఉన్నారు. ఆలయం పరిసరాలు పూర్తిగా పొగ మంచుతో కమ్మేయడంతో భక్తులు కూడా కొంత ఇబ్బంది పడ్డారు. తుఫాన్ బీభత్సంతో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. మొదటిఘాట్‌లోనూ వరదనీరు ప్రవహించే చోట్ల విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బందిని నియమించి వాహనదారులను, అలిపిరి మార్గంలో కాలినడక భక్తులకు జాగ్రత్తలు సూచిస్తున్నారు. తిరుమలలో పలు ప్రాంతాలు వరదనీరు చేరింది. ఆటోక్లినిక్ వాహనాలను, క్రేన్‌లను సిద్దంగా ఉంచుకున్నారు. తిరుమల కొండపై,శ్రీవారి మెట్టుదారి, ఘాట్‌రోడ్లపై పరిస్థితిని ఎప్పటికప్పుడు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, సిఇ నాగేశ్వరరావు, సివిఎస్‌ఒ నరసింహకిశోర్ క్రిందిస్థాయి అధికారులను అప్రమత్తం చేస్తూ సమాచారం సేకరిస్తున్నారు. శనివారం రాత్రి 11గంటలకే రెండోఘాట్‌లో వాహనాలను తాత్కాలికంగా నిలుపుదలచేశారు. మాండూస్ తుఫాన్ తీరం దాటడంతో బీభత్సం సృష్టించింది. శనివారం సాయంత్రం వరకు తిరుమలలో ఎడతెరపిలేని వాన కురిసింది. పూర్తిగా మారిన వాతావరణంతో చలిగాలులు బలంగా వీస్తున్నాయి.

# భూపేంద్ర పటేల్

≫ గ్రీవంగా భూపేంద్రపటేల్‌కు మద్దతిస్తూ తీర్మానించడంతో పటేల్ శాసనసభా పక్ష నేతగా ఎన్నికయ్యారు. ఇదిలా ఉండగా శనివారమే గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు తమను ఆహ్వానించాలని తమ పార్టీ మెజార్టీ స్థానాలు గెలుచుకున్నదని లేఖను అందించారు.

# సిబిఐకి నేడు కవిత వివరణ

## ప్రగతి భవన్‌కు వెళ్లి సిఎంతో చర్చించిన కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,డిసెంబరు10:** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో టిఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆదివారంనాడు సిబిఐ అధికారులు విచారించనున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో, పలువురు న్యాయ నిపుణులతో కవిత చర్చించి తగు సలహాలు తీసుకునేందుకు శనివారం సాయంత్రం ప్రగతి భవన్‌కు వెళ్లారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఆదివారంనాడు కవిత స్టేట్‌మెంట్ సిబిఐ తీసుకోనున్న నేపథ్యంలో కవిత ప్రగతి భవన్‌కు వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో కవిత ప్రమేయంద ఉందని సిబిఐ ఆరోపించింది. ఈ మేరకు సిబిఐ కవితకు సీఆర్పీసీ సెక్షన్ 160 కింద నోటీసులు సైతం జారీ చేసింది. అంటే ఈ స్కామ్‌కు సంబంధించి ఆమెను తొలుత ఒక సాక్షిగా విచారిస్తారు. హైదరాబాద్‌లోగానీ, ఢిల్లీలో గానీ వీలున్నచోట ఈనెల 6వ తేదీన విచారణకు హాజరు కావాలని నోటీసులో పేర్కొంది. దీనిపై స్పందించిన కవిత తన ప్రమేయం ఉందంటూ వచ్చిందంటున్న ఫిర్యాదు కాపీ, ఎఫ్ఆర్ఐ కాపీ కావాలని సిబిఐకి లేఖ రాయగా, దానికి స్పందించిన సిబిఐ మద్యం కేసుకు సంబంధించి ఎఫ్ఐఆర్ కాపీని వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లుగా సమాచారం ఇచ్చింది. కవిత ఆ ఎఫ్ఐఆర్‌ను పరిశీలించి అందులో తన పేరు లేదని, అయినప్పటికీ సిబిఐ విచారణకు సహకరిస్తానని, 6వ తేదీన తాను అందుబాటులో ఉండలేనని తెలిపారు. ఈనెల 11,12,14,15వ తేదీలలో తాను హైదరాబాద్‌లో తన నివాసంలో అందుబాటులో ఉంటానని సిబికి సమాచారం అందించారు. దీనిపై స్పందించిన సిబిఐ ఈనెల 11న విచారణ జరిపేందుకు అంగీకరించింది. ఈనెల 11న ఉదయం 11 గంటలకు వాంగ్మూలం నమోదు చేస్తామని సిబిఐ అధికారులు కవితకు రిప్లై ఇచ్చారు. దీంతో ఆదివారం సిబిఐ అధికారులు బంజారాహిల్స్ రోడ్ నంబర్ 14లోని ఆమె నివాసంలో కవితను ప్రశ్నించనునా న్నరు.

**కవిత నివాసం వద్ద భారీగా ఫ్లెక్సీలు**

మరోవైపు కవిత నివాసం వద్ద భారీగా ఫ్లెక్సీలు వెలిశాయి. రోడ్డుకు ఇరువైపుల హోర్డింగ్స్, బ్యానర్స్‌లను భారీ ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు ఏర్పాటు చేశారు. కవితను ఉద్దేశిస్తూ... 'డాటర్ ఆఫ్ ఫైటర్... విల్ నెవర్ ఫియర్' అని బ్యానర్లపై రాశారు. సిబిఐ విచారణలో తేలే విషయాలను బట్టి ఆమెను కేసులో ముద్దాయిగా చేర్చవచ్చునని తెలుస్తోంది.

# కెసిఆర్‌ది ఆబ్కారీ సర్కార్

## బిజెపితో కలిసి రండి.. ప్రగతి భవన్ బద్దలు కొడదాం : తెలంగాణ ఎంపిబండి సంజయ్

**కోరుట్ల, ప్రభాతవార్త:** ఎమ్మెల్యేల్లారా మీలో తెలంగాణ రక్తం ప్రవహిస్తే మాతో కలిసి రండి ప్రగతి భవన్ బద్దలు కొడుదామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ అన్నారు. 5వ విడుత ప్రజా సంగ్రామ యాత్ర కోరుట్ల మండలంలో ముగించుకొని కోరుట్ల చేరుకోగా పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మంగళహారులతో ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక కార్గిల్ చౌరస్తా నుండి కొత్త బస్టాండ్ వరకు పాదయాత్రతో వచ్చి స్థానిక కొత్త బస్టాండ్ ప్రాంతంలో ప్రసంగించారు. గత 4ఏళ్లలో నోటిఫికేషన్లు ఇవ్వడమే తప్పా ఒక్క ఉద్యోగాన్ని భర్తీ చేయడం చేతగాని దద్దమ్మ కేసీఆర్ అని అన్నారు. రైతులకు రుణమాఫీ చేయకుండా సబ్సిడీలన్ని బంద్ చేసి రైతుల ఉసురు తీసుకుంటున్నార్నారు. లక్ష కోట్ల దొంగ సారా దందా, పత్తాల దందాలతో కేసీఆర్ బిడ్డ రాష్ట్రం పరువు తీశారన్నారు. దొంగసారా, క్యాసినో దందా స్కాంలు చేసిన కేసీఆర్ బిడ్డను ఎందుకు అరెస్ట్ చేయకూడదన్నారు. కేసీఆర్ పాలనలో కుల వృత్తులన్నీ ధ్వంసమయ్యాయని, ఒక వర్గం వారే నిర్వహిస్తున్నారన్నారు. కరోన సమయంలో గల్ఫ్ నుండి హిందూ యువకులను తరలించి ఒక్కొక్కరికి రూ. 15నుండి 20వేలు వసూలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఒక వర్గం వారికి ఉచితంగా బాదం, పిస్తాలు పెట్టి పోషించారన్నారు. టీఆర్ఎస్ ఎమె ల్యేలో ఎంతో మంది ఎమె ల్లేకు సీయం అయ్యే అర్హత ఉన్నప్పటికీ కేసీఆర్ మాత్రం తన కొడుకును సీయం చేసేందుకు సిద్ధమై వారందరినీ అవమానపరస్తున్నార్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఉచితంగా నాణ్యమైన విద్య, వైద్య అందించడంతో పాటూ ఇల్లు లేని పేదలందరికీ పక్కా ఇండ్లు కట్టిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ, మాజీ ఎమె ల్యే యెండాల లక్ష్మీనారాయణ, బీజేపీ నాయకులు సురభి నవీన్, జెఎన్.వెంకట్, సునీతలతో పాటూ బీజేపీ ప్రజాప్రతినిధులు నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

**బిజెపికి అవకాశం ఇస్తే పేదోళ్ల రాజ్యం తెస్తాం : బండి సంజయ్**

బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు విచ్చేసిన ఇతర రాష్ట్రాల నేతలంత ప్రీపెయిడ్, పోస్ట్ పెయిడ్ గాళ్లేనని, బీజేపీకి అవకాశం ఇస్తే పేదోళ్ల రాజ్యం తీసుకువస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ అన్నారు. 5వ విడుత ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా శనివారం కోరుట్ల మండలంలోని యూసుఫ్‌నగర్, అయిలాపూర్, కిసాన్‌రావుపల్లె, కోరుట్ల పట్టణంతో పాటూ వెంకటాపూర్‌లో ఎంపీ సంజయ్ పాదయాత్ర సుమారు 13.5కిలోమీటర్లు కొనసాగింది. శుక్రవారం రాత్రి యూసుఫ్‌నగర్‌లో బస ఏర్పాటు చేయగా ఉదయం నుండి రాత్రి వరకు పాదయాత్ర కొనసాగి వెంకటాపూర్ వరకు చేరుకోగా వెంకటాపూర్ సభ ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ ఆవిర్భావ కార్యక్రమం టీఆర్ఎస్ సంతాప సభల ఉందని ఎద్దేవా చేశారు. లక్ష కోటల దొంగసారా దందా చేసి కేసీఆర్ బిడ్డను చూసి దేశమంతా నవ్వుతుందని, తెలంగాణ ఆడబిడ్డలు తలదించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. బిడ్డను అరెస్టు చేస్తారనే భయంతో తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి లబ్దిపొందుతున్నారన్నారు. తెలంగాణలో కేసీఆర్ చెల్లని రూపాయని, ఆయన ముఖం చేసి ఓట్లేసే రోజులు పోయాయన్నారు. మండలంలోని అయిలాపూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాడని, కేసీఆర్ దేశ పర్యటనల పేరుతో అటేపోతాడన్నారు. గత సంవత్సరం నుండి పేదోళ్ల కష్టాలు, బాధలు తెలుసుకునేందుకు ఈ పాదయాత్ర చేస్తున్నానని, పాదయాత్రలో తెలుసుకున్న అంశాలను బీజేపీ మానిఫెస్టోలో పెడుతామన్నారు. వేములవాడ ఆలయానికి రూ. 100కోట్లు, బాసరకు రూ. 120కోట్లు ప్రకటించిన కేసీఆర్ ఒక్క రూపాయి అయినా విడుదల చేశారని, ఇప్పుడు కొండగట్టుకు రూ. 100కోట్లు అనడం హాస్యాస్పదమన్నారు. కొండగట్టుకు ఇంతవరకు పోనీ కేసీఆర్ అక్కడే కూర్చి వేసుకొని 100కోట్ల పనులు చేయిస్తాడని ప్రశ్నించరు. కేసీఆర్ సభకు గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను తరలించడంతో పాటూ వారితో కూర్చీలు మోయించడం సహా పనులు చేయించారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని రూ.5లక్షల కోట్ల అప్పుల కుప్పగా చేశారని, పంజాబ్‌లో రైతులకు కేసీఆర్ ఇచ్చి చెక్కులు చెల్లని పరిస్థితిదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే తెలంగాణ అభివృద్ధి జరుగుతుందని, ప్రధాని మోడీ ఇస్తున్న నిధులతో కేసీఆర్ తన ఫోటో పెట్టుకొని ప్రచారం చేసుకుంటున్నాడన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:10/12/22

DAY - SINGAM SERIES Dr No:164
1st Prize Rs.100000/- 344357
2nd Prize Rs.7000/- 42733
3rd Prize Rs.3500/-
22031 30527 35004 44144 52588
58058 64875 66054 68104 83096
4th Prize Rs.200/-
0476 1185 2299 2398 2479 2502 6379
6753 7442 9442
5th Prize Rs.100/-
2641 2718 3138 5006 5310 5934 6134
6962 7561 7842
6th Prize Rs.50/-
0066 1607 3136 4554 6126 7778 9179
0704 1611 3183 4669 6191 7798 9305
0729 1623 3375 4732 6370 7995 9318
0747 1706 3420 4787 6417 8018 9451
0772 1781 3514 5034 6621 8192 9617
0885 1803 3936 5053 6654 8208 9661
1034 1935 4093 5064 6731 8239 9664
1132 1940 4121 5223 6755 8265 9775
1165 2127 4131 5245 6772 8388 9825
1197 2216 4200 5391 6907 8487 9889
1213 2684 4208 5482 7014 8538
1312 2828 4262 5844 7117 8718
1334 2863 4273 5977 7644 8753
1405 2907 4378 6098 7765 9102
1450 3059 4390 6104 7769 9176

DAY - KUIL SERIES Dr No:164
1st Prize Rs.100000/- 627893
2nd Prize Rs.7000/- 98084
3rd Prize Rs.3500/-
03834 09037 19974 25706 44844
62303 63755 76625 83429 88865
4th Prize Rs.200/-
0748 0980 2399 3735 5120 5822 6679
7000 7389 9173
5th Prize Rs.100/-
0402 2831 4806 5025 5054 5395 5680
5743 6851 8412
6th Prize Rs.50/-
0062 2232 3375 4840 6598 7665 8608
0092 2260 3630 4966 6716 7780 8781
0215 2306 3685 5045 6769 7879 8808
0398 2329 3807 5348 6839 8018 9079
0414 2403 3857 5458 6881 8086 9111
0487 2456 4006 5524 6947 8098 9175
0657 2620 4217 5583 7015 8194 9318
1045 2623 4334 5636 7051 8203 9651
1122 2825 4494 5783 7123 8307 9756
1200 2878 4553 5890 7279 8327 9988
1268 3020 4630 5895 7347 8406
1306 3049 4639 6018 7392 8407
1430 3155 4686 6084 7470 8445
1578 3297 4730 6393 7521 8531
1966 3325 4823 6472 7600 8594

ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:10/12/22

DAY - ROSA SERIES Dr No:164
1st Prize Rs.100000/- 986986
2nd Prize Rs.7000/- 84910
3rd Prize Rs.3500/-
09996 20550 29375 33052 70787
71209 74008 86119 86852 97632
4th Prize Rs.200/-
0553 0798 1867 4135 4649 6728 6875
8440 8814 9430
5th Prize Rs.100/-
0457 1878 2914 3668 4208 4598 4625
5662 5896 8408
6th Prize Rs.50/-
0010 1452 2600 4134 6864 7860 9036
0133 1580 2944 4231 6941 7938 9121
0142 1818 3101 4305 6959 7960 9178
0202 1846 3114 4484 7330 7974 9281
0220 1863 3198 4688 7365 8015 9359
0495 1923 3218 4927 7398 8017 9376
0629 1954 3380 5077 7429 8138 9651
0782 2005 3420 5324 7450 8305 9758
0977 2021 3543 5603 7459 8375 9812
1063 2097 3798 5605 7485 8403 9995
1082 2267 3860 5623 7512 8480
1147 2294 3895 5732 7597 8653
1314 2314 3939 5871 7704 8700
1335 2381 4002 6246 7733 8859
1380 2525 4019 6318 7819 8992

DAY - DEER SERIES Dr No:164
1st Prize Rs.100000/- 448349
2nd Prize Rs.7000/- 78682
3rd Prize Rs.3500/-
16074 16767 21011 23637 28252
57796 67487 68388 86847 91265
4th Prize Rs.200/-
0254 0556 3263 4597 6807 6904 7161
7687 8442 9108
5th Prize Rs.100/-
1924 2128 2330 2972 4061 5935 6177
7124 7974 9576
6th Prize Rs.50/-
0014 1569 2915 4647 7020 8510 9332
0022 1582 2952 4731 7096 8579 9442
0247 1632 2960 5295 7183 8727 9444
0665 1788 2990 5497 7275 8770 9565
0704 1940 2992 5842 7293 8816 9595
0722 1964 3057 5897 7318 8824 9841
0758 1990 3269 6023 7440 8978 9844
0766 2099 3403 6129 7542 9024 9918
1032 2320 3459 6162 7625 9060 9932
1148 2367 3613 6456 7627 9073 9940
1301 2433 3770 6672 7875 9123
1307 2570 3780 6736 7991 9135
1328 2624 4168 6916 8070 9170
1475 2660 4258 6976 8198 9206
1491 2665 4628 6990 8500 9293

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:10/12/22

DAY - THANGAM SERIES Dr No:164
1st Prize Rs.100000/- 825724
2nd Prize Rs.7000/- 14437
3rd Prize Rs.3500/-
05740 06814 17853 37481 44750
51947 52750 55042 68373 71669
4th Prize Rs.200/-
0042 0995 1818 1989 3047 3494 5626
6531 6878 8574
5th Prize Rs.100/-
0823 1013 3630 3933 5099 5345 6279
7667 9524 9967
6th Prize Rs.50/-
0041 1349 2929 4267 5981 7358 9160
0081 1458 2948 4305 6237 7430 9310
0135 1460 3076 4381 6260 7650 9328
0152 1604 3112 4386 6296 7715 9336
0167 1710 3122 4543 6511 7887 9343
0333 1745 3148 4649 6537 8002 9455
0345 1751 3221 4715 6539 8157 9809
0631 1764 3283 4742 6576 8191 9848
0679 1873 3461 4966 6648 8242 9870
0717 2037 3492 5213 6811 8390 9913
0722 2045 3766 5458 7043 8552
1053 2126 3796 5516 7097 8581
1084 2390 3993 5583 7098 8719
1118 2441 4099 5772 7120 8956
1251 2662 4129 5781 7134 9120

DAY - VAIRAM SERIES Dr No:23
1st Prize Rs.50000/- 226150
2nd Prize Rs.7000/- 35122
3rd Prize Rs.3500/-
06311 10902 20042 21643 38454
40702 62031 67839 82359 97027
4th Prize Rs.200/-
1185 2088 3879 5692 6341 7553 7813
8055 8175 8999
5th Prize Rs.100/-
1703 2018 2654 3814 4449 5403 6548
7042 7324 8244
6th Prize Rs.50/-
0001 1582 2762 4551 6133 7283 8516
0099 1758 2855 4597 6143 7377 8622
0107 1808 3017 4607 6253 7414 8687
0456 1813 3126 4754 6297 7460 8739
0581 1907 3253 4794 6310 7567 8867
0598 1945 3310 4880 6387 7594 9004
0621 2165 3688 4928 6639 7628 9319
0743 2215 3716 4980 6783 7933 9724
0821 2368 3768 5009 6947 8000 9900
1048 2377 3784 5141 7114 8018 9922
1119 2451 4051 5219 7166 8034
1143 2545 4301 5443 7188 8094
1341 2570 4302 5499 7195 8195
1407 2647 4529 5684 7209 8227
1550 2733 4531 6076 7249 8277

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:10/12/22

DAY - NALLANERAM SERIES Dr No:164
1st Prize Rs.50000/- 265783
2nd Prize Rs.7000/- 77735
3rd Prize Rs.3500/-
03611 18752 30604 32723 32916
51961 68672 69636 78276 94589
4th Prize Rs.200/-
0927 1621 1685 2437 2853 3437 6218
7396 8494 9878
5th Prize Rs.100/-
0005 0495 1409 2857 3660 5135 5924
6510 7625 8526
6th Prize Rs.50/-
0001 1460 3068 4325 5685 7543 9085
0352 1473 3206 4489 5878 7909 9178
0570 1648 3556 4510 6089 8036 9258
0670 1752 3701 4706 6092 8434 9354
0784 1929 3744 4714 6217 8448 9451
0799 1930 3830 4721 6470 8452 9549
0827 2326 3890 4929 6621 8678 9596
0830 2416 3929 5104 6940 8686 9624
0868 2505 3999 5114 6972 8714 9830
1235 2543 4078 5154 7025 8716 9856
1237 2643 4112 5198 7179 8843
1251 2660 4114 5369 7226 8884
1286 2685 4195 5379 7331 8921
1355 2924 4201 5586 7342 8971
1380 2972 4265 5650 7452 9032

DAY - MANI SERIES Dr No:23
1st Prize Rs.50000/- 724989
2nd Prize Rs.7000/- 83736
3rd Prize Rs.3500/-
03059 04082 12161 32922 38383
55068 63088 66552 84682 94611
4th Prize Rs.200/-
0897 2897 3339 4024 4961 5272 6320
6750 6999 9653
5th Prize Rs.100/-
0990 2238 4686 4787 4870 5402 6620
7315 9181 9947
6th Prize Rs.50/-
0444 1389 3331 4131 5898 7562 9422
0455 1554 3479 4143 5941 7769 9481
0493 1776 3508 4192 6046 7818 9581
0616 1814 3537 4194 6129 7847 9778
0636 1816 3598 4241 6195 7848 9795
0739 1961 3692 4337 6254 7883 9878
0791 2016 3694 4723 6621 8124 9879
1025 2086 3721 4852 6855 8196 9880
1067 2213 3847 5057 6947 8320 9894
1118 2281 3874 5172 6989 8720 9976
1239 2488 3913 5205 6995 8850
1262 2964 3945 5413 7100 8918
1284 2966 3965 5491 7313 9016
1330 3260 3980 5561 7318 9162
1376 3288 3997 5742 7329 9174

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:10/12/22

DAY - KUMARAN SERIES Dr No:164
1st Prize Rs.50000/- 465740
2nd Prize Rs.7000/- 32292
3rd Prize Rs.3500/-
08380 13508 18786 55760 65526
67380 68545 70190 83354 86719
4th Prize Rs.200/-
0519 0666 1714 3373 4596 7600 7807
7998 8343 9036
5th Prize Rs.100/-
0189 0464 0669 1808 2097 3105 4122
5621 7393 8072
6th Prize Rs.50/-
0117 1343 2975 4402 5787 7395 9066
0227 1468 3086 4424 5963 7417 9183
0262 1562 3183 4501 6050 7424 9417
0435 1787 3229 4562 6218 7783 9442
0713 1848 3341 4801 6260 7802 9770
0769 1914 3347 4882 6321 7866 9786
0814 2116 3396 4907 6630 8002 9820
0843 2197 3528 4934 6664 8041 9877
1036 2234 3696 4945 6711 8366 9926
1111 2356 3775 5047 6759 8446 9963
1202 2371 3938 5131 6887 8633
1231 2590 4026 5183 7106 8657
1293 2604 4116 5320 7119 8660
1320 2919 4258 5408 7125 8958
1332 2952 4319 5499 7263 8983

DAY - VISHNU SERIES Dr No:164
1st Prize Rs.50000/- 332862
2nd Prize Rs.7000/- 84538
3rd Prize Rs.3500/-
08137 10121 17475 26086 58625
59081 59356 60126 70265 71089
4th Prize Rs.200/-
0526 2354 2661 3436 5792 6834 7215
8308 9433 9782
5th Prize Rs.100/-
0837 1244 3286 3417 3959 4631 4855
6745 8472 8629
6th Prize Rs.50/-
0083 2063 3833 5194 6578 7786 9049
0096 2212 4209 5318 6697 7803 9069
0105 2300 4255 5354 6730 7856 9092
0196 2523 4300 5493 6768 7930 9221
0384 2865 4348 5572 6830 7964 9250
0429 2895 4411 5630 6860 8003 9336
0480 2897 4504 5732 6980 8180 9597
0715 3039 4513 5966 7017 8290 9960
0902 3061 4526 6103 7041 8380 9980
0939 3413 4553 6143 7050 8554 9991
0983 3499 4653 6193 7089 8675
1094 3642 4823 6367 7363 8699
1376 3729 4925 6458 7366 8745
1633 3749 5025 6486 7466 8875
1965 3822 5189 6493 7557 9023

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:10/12/22

SWARNALAXMI SERIES Dr No:164
1st Prize Rs.50000/- 719128
2nd Prize Rs.7000/- 87810
3rd Prize Rs.3500/-
19666 21553 32119 43434 54523
65322 76303 87220 98306 98540
4th Prize Rs.200/-
0624 0918 2917 2998 4817 5210 7200
7809 7948 7949
5th Prize Rs.100/-
0122 0275 0950 1766 4162 4526 4865
4959 8084 8236
6th Prize Rs.50/-
0009 0662 1982 3657 5298 6896 8644
0180 0734 2000 3891 5442 7146 8738
0182 0813 2207 4138 5539 7194 8740
0237 0971 2225 4183 5560 7234 8795
0258 1010 2293 4297 5674 7276 8825
0302 1099 2532 4534 5820 7517 9007
0365 1104 2583 4555 5858 7785 9446
0375 1238 3112 4593 6039 7924 9469
0438 1255 3132 4678 6118 8090 9600
0446 1457 3134 4842 6283 8281 9659
0501 1497 3196 4888 6350 8285
0537 1759 3204 5007 6356 8351
0621 1789 3232 5089 6467 8368
0643 1837 3432 5133 6793 8377
0657 1850 3556 5134 6874 8516

DAY - LION SERIES Dr No:23
1st Prize Rs.50000/- 831297
2nd Prize Rs.7000/- 42311
3rd Prize Rs.3500/-
18645 29739 31596 42990 47589
53513 64332 64975 75362 86725
4th Prize Rs.200/-
0592 1488 2125 3649 5825 7774 7896
8215 9065 9789
5th Prize Rs.100/-
0854 3452 3804 4698 4983 5609 5629
6598 6774 9957
6th Prize Rs.50/-
0090 1904 2783 4342 5316 6870 8556
0148 1952 2971 4504 5495 6922 8589
0219 2108 3207 4509 5526 7056 8654
0353 2163 3211 4619 5537 7228 8718
0463 2253 3235 4653 5599 7373 8807
0483 2390 3239 4671 5602 7426 8869
0596 2411 3570 4804 5650 7514 8903
0720 2459 3590 4814 5698 7597 9124
0870 2462 3643 4835 5901 7651 9296
0918 2552 3675 4842 6360 8072 9912
0994 2562 3925 4947 6386 8087
1197 2597 3930 5063 6414 8141
1536 2625 4062 5140 6416 8162
1614 2703 4177 5199 6464 8288
1652 2704 4252 5281 6793 8479

## వారం - వర్జ్యం

11-12-2022 ఆదివారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తి జ్యేష్ఠ
తదియ మ.01-08; పునర్వసు సా.06-27
శేష వర్జ్యం ఉ.06-56
తిరిగి వర్జ్యం తె.03-20 ల 05-06
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. ముఖ్యమైన నిర్ణయాలు అమలు చేస్తారు.

**వృషభం:** సంతానాభివృద్ధి సంతృప్తికరంగా టుంది. శుభ కార్యాలకు హాజరవుతారు.

**మిథునం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. చిరు వ్యాపారులకు లాభం.

**కర్కాటకం:** విద్యా, వైద్య రంగాల్లో వున్నవారికి పదోన్నతి లభిస్తుంది.

**సింహం:** చిరకాల వాంఛ నెరవేరుతుంది. తాహతుకు మించిన రుణాలు చేస్తారు.

**కన్య:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. శుభ వార్తలు వింటారు. రుణాలు తీరుస్తారు.

**తుల:** సన్నిహితుల సహకారం లభిస్తుంది. ముఖ్య వర్తమానం తెలుసుకుంటారు.

**వృశ్చికం:** కళాకారులకు సన్మాన యోగం. శత్రువులు మిత్రులవుతారు. గృహ ప్రాప్తి.

**ధనుస్సు:** ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి. ఉద్యోగులకు పనివత్తిడి అధికం.

**మకరం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కుంభం:** కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**మీనం:** సాహితీ చర్చలు వాయిదా. ఉద్యోగులకు ఎదురు చూస్తున్న పదోన్నతి లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 65.32 కోట్లు
మరణాలు-66.57 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 210
మరణాలు - 1

**తెలంగాణలో**

తాజా కేసులు- 9
మృతులు -0

# విజయవాడ అమరావతి ఎక్స్‌ప్రెస్ నర్సాపూర్ వరకు..

# జైపూర్-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ కర్నూలు వరకు పొడిగింపు

- తెలుగు రాష్ట్రాల్లో పలు రైళ్ల గమ్యస్థానాల పెంపు
- టైం టేబుల్‌కమిటీ ప్రతిపాదనలను ఆమోదించిన రైల్వే బోర్డు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వివిధ ప్రాంతాల మధ్య తిరుగుతున్న పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల గమ్యస్థానాలను ప్రయాణికుల సౌకర్యార్థం వివిధ ప్రాంతాలకు పెంచాలని భారతీయ రైల్వే టైం టేబుల్‌కమిటీ చేసిన ప్రతిపాదనలను రైల్వే బోర్డు ఆమోద ముద్ర వేసింది. విజయవాడ-సాయినగర్ షిర్డి-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 17208/07 ఎక్స్‌ప్రెస్ రైలును మచిలీపట్నం వరకు పొడిగించారు. విజయవాడ-ధర్మవరం-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 17215/16 ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా మచిలీపట్నం వరకు పొడిగించారు. దీంతో ఈ నాలుగు రైళ్లకూడా గుడివాడ, గుడ్లవల్లేరు, పెదనరైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. విజయవాడ-హుబ్లీ-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 17225/26 అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను నర్సాపూర్ వరకు పొడిగించారు. దీంతో అమరావతి ఎక్స్‌ప్రెస్ గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, భీమవరం, పాలకొల్లు రైల్వే స్టేషన్లలో నిలుస్తోంది. తాండూరు-నాందేడ్-తాండూరుల మధ్య తిరిగే నెంబర్ 17663/64 ఎక్స్‌ప్రెస్ రైలును గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని రాయచూరు వరకు పొడిగించార. ఈ రైళ్లకు సేడం, చిత్తాపూర్, సైదాపూర్, యాద్గీర్‌రైల్వే స్టేషన్లలో హాల్టింగ్ కల్పించారు. హైదరాబాద్-హడాప్సర్-హైదరాబాద్‌ల మధ్య తిరిగే నెంబర్ 17013/14 త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఖాజీ పేట వరకు పొడిగించారు. దీంతో ఈ రైళ్లు సికింద్రాబాద్, భువనగిరి జనగాం రైల్వే స్టేషన్లలో నిలుస్తోంది. నంద్యాల-కడప-నంద్యాల మధ్య తిరిగే నెంబర్ 77401/02 పాసింజర్ రైలును రేణిగుంట వరకు పొడిగించారు. దీంతో ఈ పాసింజర్ రైళ్లు మార్గ మధ్యంలో ఒంటిమిట్ట, నందలూరు, రాజంపేట, ఓబుళవారిపల్లి, కోడూరు, బాలపల్లె రైల్వే స్టేషన్లలో హాల్టింగ్ కల్పించారు. నిజామాబాద్-కరీంనగర్-నిజామాబాద్‌ల మధ్య తరిగే నెంబర్ 77259/60 పాసింజర్ రైళ్లను బోధన్ వరకు పొడిగించారు. దీంతో ఈ రైళ్లు మార్గ మధ్యంలో జనకంపేట, గాంధీ పార్కులలో నిలుస్తోంది. విశాఖ-కాచిగూడ-విశాఖల మధ్య తిరిగే నెంబర్ 12861/62 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను మహబూబ్‌నగర్ వరకు పొడిగించారు. దీంతో ఈ రైళ్లు మార్గ మధ్యంలో కాచిగూడ, సాద్‌నగర్, మహబూబ్‌నగర్, గద్వాలలో నిలుస్తోంది. విశాఖ-విజయవాడ-విశాఖల మధ్య తిరిగే నెంబర్ 22701/02 డబుల్‌డెక్కర్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను గుంటూరు వరకు పొడిగించారు. ఇందుకు సంబంధించి ఆయా రైళ్లకు సంబంధించిన రైళ్ల రాకపోకల వివరాల తేదీలను నిర్ణయించి తగుచర్యలు తీసుకోవాల్సిందిగా పేర్కొంటూ రైల్వే బోర్డు ఈ మేరకు ఆయా రైల్వే జోన్, డివిజన్‌లను ఆదేశించింది.

# నీట మునిగిన శ్రీకాళహస్తి

## భారీగా పంట నష్టం



నదిలో నీటి ప్రవాహం దృశ్యం

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 10 ప్రభాతవార్త** ఈ ఏడాది వర్షాభావంతో అల్లాడుతున్న అన్నదాతలకు మాండూస్ తుఫాను జనాన్ని గడ గడ లాడించింది, రెండు రోజుల పాటు ఇటు జనాన్ని గడ గడలాడించగా అధికారులకు కంటిమీద కునుకు లేకుండా చేసింది.గ్రామాలకు పట్టణాలకు సంబంధం లేకుండా చేసింది.రోడ్లను చిందర వందర చేసింది,రైతులకు వెతలు మిగిల్చింది.ఎటు చూసినా వరదలే వరదలు అన్నట్లు మారింది. 2008 తరువాత మళ్ళీ భారీ ఎత్తున ఒక్కరోజు వర్షం జన జీవనాన్ని అతలాకుతలం చేసింది. నష్టాలను ఇప్పటి వరకు అంచనా వేయటానికి వీల్లేకుండా ఉంది. శనివారం సాయంత్రం వరకు అందిన సమాచారం మేరకు శ్రీకాళహస్తి పట్టణంతో చుట్టుపక్కల ఉన్న పల్లెలకు సంబంధాలు తెగాయి. ఇక పట్టణంలో వాన నిలిచినా జన జీవనం కుదుట పడలేదు. శ్రీకాళహస్తి రెవెన్యూ కార్యాలయం వద్ద శనివారం ఉదయం 227 మిమీల వర్షపాతం నమోదైనట్లు తహశీల్దార్ జరీనా తెలిపారు. శివారు కాలనీలు నీటిలో తేలియాడుతున్న తెప్పలా కనబడుతున్నాయి.ఎటు చూసినా నీళ్ళు అన్నట్లు జలమయమైంది. ప్రభుత్వ కార్యాలయాలు నీటిలో తెప్పలా తేలియాడుతూ కనబడింది. ముఖ్యంగా ఏరియా ఆసుపత్రి, అర్బన్, తొట్టంబేడు పోలీసుస్టేషన్లు ఆర్ అండ్‌బి అతిధి గృహం, జూనియర్ కళాశాల ప్రాంతాలతో పాటు తుడా కార్యాలయం, విద్యుత్ సబ్ స్టేషన్‌ల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.ఇక లోతట్టు ప్రాంతాలైన ఎంఎంవాడ, సంతమైదానం చెంచులక్ష్మికాలనీలో కొంత భాగం లో నీరు ప్రవేశించి గందరగోళంగా మారింది.సోమవారం సాయంత్రానికి కూడా రోడ్ల మీద, పంటపొలాల్లో నీరు నిలిచి సముద్రంలా మారింది. ఎటుచూసినా వర్షపు నీరుతో మునక ప్రాంతాలుగా మారింది. శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న కాలనీ ఎస్‌డికె నగర్. ఈ కాలనీ అయ్యలనాడు చెరువుకు దిగువన ఉంది. అయితే పట్టణంలోని నీటితో పాటు కైలాసగిరుల్లో కురిసిన వర్షపు నీరు మంచినీళ్ళ గుంట నిండితే వచ్చే నీళ్ళు ఈ చెరువుకు చేరుతుంది. ఈ చెరువుకు వచ్చే వరవ కాలువ ఆక్రమణలకు గురైంది. దాంతో ఎంఎంవాడ పరిస్థితి దయనీయంగా మారింది. ఇక చెరువులోతట్టు ఆర్‌అండ్‌బి కార్యాలయం, జూనియర్ కళాశాలలను నిర్మించటంతో నీరు నిల్వ ఉండటానికి వీల్లేకుండా పోయింది. దాంతో నీరు.నిండాయి. మిగులు నీరు ఎటు వెళ్ళాలో తెలియని స్థితి ఇప్పటికే ఆర్‌అండ్‌బి అతిధి గృహం, కార్యాలయం నీటిలో తెప్పల్లా తేలుతున్నాయి. 9వవార్డు సచివాలయం బిసి హాస్టల్ పరిస్థితితోపాటు విద్యుత్ సబ్‌స్టేషన్ నీటిలో తేలియాడుతున్నాయి.ఇక ఈ కార్యాలయాలకు దిగువన ఉన్న ఎస్‌డికె నగర్ పరిస్థితి దయనీయంగా మారింది. శనివారం ఉదయం మోకాలులోతునీళ్ళు పారుతుంది. రోడ్డు మీదనే చేపలు పడుతున్నారు. కాలనీలో లక్షలు వెచ్చించి నిర్మించుకున్న అందమైన ఇళ్లలోకి నీరు చేరుతుంది. అధికారులు కూడా ఏమి చేయలేని దుస్థితి చోటు చేసుకుంది. రాకపోకలకు తీవ్ర అంతరాయం కల్గుతుంది. చుట్టుపక్కల నీళ్ళు నిలిచి గందరగోళంగా మారింది.

**మున్సిపల్ అదికారుల తిప్పలు:** శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో పురాతన కాలం నాటి కాలువలు నేటి అవసరాల్ని తీర్చలేకపోతున్నాయి. ముఖ్యంగా జయరామారావువీధి, సంతమైదానంలో పరిస్థితి దయనీయంగా మారింది. అంతేకాక కాలువలను ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టడంతో భారీ వర్షాలతో పరిస్థితి ఆగమ్మగోచంగా మారింది. మున్సిపల్ కమిషనర్ బాలాజినాయక్ ముందు జాగ్రత్తగా గొడ్డెరు,ఎస్‌డికె నగర్ ప్రాంతాల్లోని అక్రమణలను తొలగించటంతో ఆ ప్రాంత ప్రజలు సురక్షితమయ్యారు. ఇక్కడ వచ్చిన భారీ నీరు స్వర్ణముఖి నదిలో కలిసింది.అయితే ఎడతెరపి లేని వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు వారి సిబ్బందిచే పనులు చేయించారు. ఇక అన్ని సచివాలయాలు పని చేశాయి. ప్రభుత్వ పాఠశాలలు మూత పడ్డాయి. ముందుజాగ్రత్త చర్యలుగా ప్రైవేటు పాఠశాలలు కూడా పని చేయలేదు. ఎడతెరపిలేని వర్షంతో దుకాణాలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి.

# బడి ఈడుపిల్లలు చక్కగా చదువుకోవాలి

## రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ అప్పారావు

**తిరుమల,డిసెంబర్ 10 ‿ పభాతవార్తప్రతినిది** .:ర్బాష్ట్రంలో బడి ఈడు పిల్లలు బడిలోఉండి చక్కగా చదువుకోవాలనే ఆశయంతో ముఖ్యమంత్రి నాడునేడు కార్యక్రమం అమలుచేశారని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావుఅన్నారు.

ప్రతి పిల్లవాడు చక్కగా చదువుకుని ఆ కుటుంబం, ఆ తరువాత గ్రామం, జిల్లా, రాష్ట్రం బాగుపడాలనే సంకల్పం ముఖ్యమంత్రిదన్నారు.

ప్రతి కుటుంబంలో పిల్లలు బడిలో ఉండాలని ,బాలల హక్కులను పరిరక్షిస్తామని తెలిపారు. శనివారం ఉదయం అప్పారావు వెంకన్నను దర్శించుకున్నారు.

# తొట్టంబేడు మండలాన్ని కుదిపేసిన తుఫాన్

**తొట్టంబేడు, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** మాండూస్ తుఫాను ప్రభావం తొట్టంబేడు మండలాన్ని తీవ్రంగా కుదిపేసింది. లోతట్టు ప్రాంతాల్లో సహా పలుదళిత, గిరిజనవాడలు నీటితో నిండిపోయాయి. ఎక్కడ చూసినా రోడ్లుపై నీటిప్రవాహం కనపడుతూ పంటపొలాలు చెరువులను తలపిస్తున్నాయి. శుక్రవారం నుంచి శనివారం ఉదయం వరకు ఎడతెరపిలేని వర్షం పడడంతో మండలంలో ఎన్నడూ లేని విధంగా ఒకేరోజు 216.6మి.మీ వర్షపాతం నమోదవడం రికార్డుచోటుచేసుకుంది. మండలంలో ఈనెల వర్షపాతం175.5మి.మీ వర్షపాతం నమోదవ్వాల్సి ఉండగా ఈనెల 2వతేదీన 13మి.మీ. 9వ తేదీన 3.6మి.మీ వర్షపాతం నమోదైంది. ఒక్క పదోతేదీ మాత్రమే 216.6మి.మీ వర్షపాతం నమోదైంది. గతనెల సాధారణ వర్షపాతం 330.4మి.మీ ఉండగా 267.6మి.మీ వర్షపాతం మాత్రమే నమోదైంది. రెండు రోజుల పాటు కురిసిన వర్షాలకు గ్రామాల్లో ప్రజల జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఓవైపు లోతట్టు ప్రాంతాల్లో ఇండ్లు నీటిలో ముగిపోవడంతో పాటు రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. ఇక మండలంలోని చిట్టత్తూరు పంచాయతీ కొత్తకండ్రిగ గ్రామంలో రోడ్డుపైనే నీటిప్రవాహం రావడంతో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇండ్లలోకి నీరు చేరడంతో వారు బిక్కుబిక్కుమంటూ ఉన్నారు. గ్రామంలోని నిమ్మకాయల శ్రీరాములురెడ్డి, లక్ష్మమ్మలు ఇంటిలోకి నీరు మోకాలిలోతు చేరడంతో వారిద్దరిని చుట్టుపక్కల కాలనీ వాసులు వారి ఇంటికి తీసుకెళ్ళారు. ఇక బోనుపల్లికి వెళ్లే మార్గంలో ఉన్న ఏరు పొంగి ప్రవహించడంతో బోనుపల్లి, కంచనపల్లి, అంజూరు, శ్రీకృష్ణాపురం గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. ఇక కారాకొల్లు గ్రామానికి వెళ్ళే సమీపంలో ఉన్న వాగు పొంగడంతో దొంగలముడూరు, కారాకొల్లు గ్రామాలకు రాకపోకలు లేవు. శుక్రవారం రాత్రి నుంచి విద్యుత్ సరఫరా లేకపోవడంతో గ్రామస్తులు అవస్థలు పడ్డారు. ఇక చిట్టత్తూరు నుంచి రామలింగాపురంకు వెళ్లే మార్గం వర్షపునీటితో కొట్టుకుపోవడంతో ఈమార్గంలో కూడా రాకపోకలు లేవు. చియ్యవరం మార్గంలో ఉన్న వాలగలమంద బ్రిడ్జిపై నీటి ప్రవాహం ఓమోస్తారుగా ప్రవహిస్తోంది. మండలంలో వరిపైర్లు ఎక్కడ చూసినా చెరువులను తలపిస్తున్నాయి. చిట్టత్తూరు, కొత్తకండ్రిగ, రాంబట్లపల్లి, చియ్యవరం, చోడవరం, కాసారం, లక్ష్మిపురం గ్రామాల్లో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. వర్షాభావ పరిస్థితిని తెలుసుకునేందుకు తహశీల్దార్ ఐ.సుబ్రమణ్యం, సీనియర్ అసిస్టెంట్ మురళీ, విఆర్‌ఓ గోపి, పంచాయతీ కార్యదర్శి భార్గవ్‌లు గ్రామస్తులతో చర్చించారు. చిట్టత్తూరు కొత్తకండ్రిగ వద్ద కొందరు మట్టిని తొలడంతో వర్షపునీరంతా సమీపంలోని ఇండ్లలోకి చేరుకుంది. దీంతో అధికారులు చిట్టత్తూరు సర్పంచ్ కృష్ణమూర్తి, గ్రామస్తులతోచర్చించి వర్షపునీటిని వెళ్ళేందుకు జెసిబితోకాలువలు తవ్వించారు. ఏది ఏమైనా మాండోస్ తుఫాను తొట్టంబేడు మండలాన్ని కుదిపేసిందని చెప్పవచ్చును.




# మోడీ డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని ట్రిపుల్ ఇంజన్‌తో కూలుస్తాం!

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త**దేశంలో మతోన్మాద కార్పొరేట్ భక్తుల కబంధ హస్తాలు నడుపుతునన మోడీ డబుల్ ఇంజన్ ప్రభ్వాన్ని ట్రిపుల్ ఇంజన్‌లో కూలుస్తామని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం అఃల భారత కార్యదర్శి బి.వెంకట్ హెచ్చరించారు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలోని దండమూడి రామలక్ష్మి కళ్యాణ మండపంలో గత మూడ్రోజులుగా నిర్వహిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 29వ మహాసభలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన విలేఖర్ల సమావేశం నిర్వహించారు. మోడీ డబుల్ ఇంజన్‌ను కూల్చడానికి వ్యవసాయ కార్మికులు, కార్మికులు, దళితులు, రైతులను ఏకం చేస్తామన్నారు. ఈ క్రమంలోనే వచ్చే ఏడాది ఏప్రియల్ 5వ తేదిన పార్లమెంట్ మార్చ్ నిర్వహించనున్నట్టు ప్రకటించారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పూర్తి పరిహారం ఇచ్చేందుకు సీఎం జగన్ నోరు విప్పాలన్నారు. ప్రజల జీవన విధానాలు మారేందుకు కార్మిక లోకాన్ని ఏకం చేసి ఐక్య ఉద్యమాలు నిర్మిద్దామని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణయ్య పిలుపునిచ్చారు.

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్, ఎ.రవి, జిల్లా అధ్యక్షుడు ఎం.జీవరత్నం, కార్యదర్శి పి.రామకృష్ణ పాల్గొన్నారు.

# మంచుపల్లకి కవితా సంపుటి పుస్తకావిష్కరణ



కవితా సంపుటిని ఆవిష్కరిస్తున్న మంత్రి రోజా

**పుతూ_్తరు, డిసెంబరు 10 ప్రభాతవార్త :** రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్.కె.రోజా శనివారం తిరుపతిలో రాయచోటి ఎమ్మెల్యే, అసెంబ్లీ వ్యవహారాల సమన్వయకర్త గడికోట శ్రీకాంత్ రెడ్డి ఒఎస్‌డిగా అమరావతిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఎం.ప్రభాకర్ రచించిన మంచుపల్లకి కవితా సంపుటి పుస్తకాన్ని ఆవిష్కరించారు. రచయిత ప్రభాకర్ కడప జిల్లా పొద్దుటూరు పట్టణానికి చెందిన వారు. సాహిత్యంలో రచయితకు ఇటీవలే తమిళనాడు హోసూరులోని ఆసియా వేదిక్ కల్చరర్ ఇంటర్నేషనల్ యూనివర్శిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఇది వరకు డాక్టర్ ప్రభాకర్ నో మోర్ టియర్స్', 'జననం-జీవనం-మరణం', వాయులీన విధ్వాంసుడు పెద్ద జమాలప్ప జీవిత సంగ్రహం, అభివృద్ధి - సంక్షేమం, శ్రీకృష్ణదేవరాయల 500 సంవత్సర పట్టాభిషేక మహోత్సవం తదితర పుస్తకాలను రచించారు. పుత్తూరు పట్టణంలోని పలు విద్యా సంస్థలు సంయుక్తంగా 2021వ సంవత్సరంలో డాక్టర్ ప్రభాకర్‌కు 'సాహితీ రత్న' బిరుదుతో గౌరవించాయి. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ సామాజిక స్పృహ, విజ్ఞానం తదితర అంశాలకు సంబంధించిన రచనలు కూడా చేసి సమాజాన్ని జాగృత పరచాలని రచయిత డాక్టర్ ప్రభాకర్‌ను కోరారు. ఆయన మరిన్ని రచనలు చేయాలని ఆకాంక్షించారు. రచయిత డాక్టర్ ఎం.ప్రభాకర్ మాట్లాడుతూ మొదట నో మోర్ టియర్స్, తన రెండో కవితా సంపుటి మంచుపల్లకి అని తెలిపారు. జీవితం సంపూర్ణమవడానికి మనిషి మస్తిష్కానికి కవిత్వం అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉమర్ ఖయ్యాం, గాలిబ్ గజల్స్, ఎంకి, కిన్నెర సాని పాటలు, కృష్ణశాస్త్రి పక్షాలు, గుంటూరు శేషేంద్ర శర్మ, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత సి.నారాయణరెడ్డి, శ్రీశ్రీ కవిత్వంతో తాను ప్రభావితమైనట్టు తెలిపారు. ఆవిష్కరణ కార్యక్రమంలో పుత్తూరు మునిసిపల్ వైస్‌చైర్మన్ డి.జయప్రకాష్ (చిట్టి), కెఎంఆర్ గ్రూప్ ఆఫ్ కాలేజీస్ డైరక్టర్ కె.టి.ప్రసాద్‌రెడ్డి, మాజీ ఎజిపి బి.రవీంద్ర, రాయలసీమ విద్యాసంస్థల అధినేత ఆనందరెడ్డి, మంత్రి సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లోరోసిస్‌తో చతికిలబడుతున్న బతుకులు

## - ఆర్థిక స్థితిగతుల కారణంగా ప్రాణాలమీదికి తెచ్చుకుంటున్న ప్రజలు

## - మోకాళ్ల నొప్పులు పోవడానికి స్టెరాయిడ్స్ వినియోగిస్తున్న ఆర్‌ఎంపిలు

**ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** మోకాళ్ల నొప్పి తగ్గేందుకు వేసుకున్న ఇంజెక్షన్ వికటించి ఇద్దరు మృతి చెందిన సంఘటన శ్రీ సత్యసాయి జిల్లా ఓబుళదేవరచెరువు మండలం తుమ్మలకుంట్లపల్లిలో చోటు చేసుకున్న విషయం విదితమే. తుమ్మలకుంట్లపల్లి గ్రామానికి చెందిన పప్పూరమ్మ(52), బసప్పగారిపల్లికి చెందిన మంకముతక రామప్ప(60) మృతి చెందారు. తుమ్మలకుంట్లపల్లి గ్రామానికి చెందిన ఓబుళేసు, పీరాల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. శ్రీ సత్యసాయి జిల్లా ఓబుళదేవరచెరువు మండలంలో కొన్ని మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని భూ గర్భ జలాలలో అధిక శాతం ఫ్లోరిన్ కెమికల్ అధికంగా ఉంది. అయితే ఇటీవల కాలంలో అంటే గడచిన 10 సంవత్సరాల నుండి మినరల్ వాటర్‌ను ప్రజలు తాగడానికి వినియోగిస్తున్నారు. అయితే గతంలో చేతిపంపునీరు, బావుల్లో నీరు తాగడానికి ఉపయోగించేవారు. ఆ సందర్భంలో అప్పటి కాలంలో ఉన్న నడివయస్కులు, వృద్ధులకు ఆ నీటిలో ఎక్కువ శాతం ఫ్లోరిన్ ఉండడం వల్ల వారికి ఎముకలు చాలా బలహీనమై మోకాళ్ల చిప్పలు, కీళ్లు అరిగిపోయి చతికిలపడ్డాయి. ఈ నేపథ్యంలో తాము నడవలేనిసి స్థితిలో ఉన్న కారణంగా లక్షలు వెచ్చించి వైద్యచికిత్సలు చేయించుకోలేక నాటు వైద్యులను ఆశ్రయించక తప్పడం లేదు. ఇందుకు మరో కారణం ఏమిటంటే కేవలం రూ 500లతో మోకాళ్లకు ఇంజెక్షన్‌లు వేసి నయం చేస్తామన్న గంపెడు ఆశతో నాటు వైద్యుల బారిన పడుతున్నట్లు తెలుస్తోంది. గ్రామీణుల అవసరాన్ని కొంత మంది నాటువైద్యులు అవకాశంగా తీసుకుని మోకాళ్ల నొప్పులు నయం చేస్తామంటూ మెడికల్ క్యాంపులు పెడుతూ తమ పబ్బం గడుపుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే అమడగూరు మండలం పూలకుంటపల్లి గ్రామ పంచాయితీ కేంద్రంలో చిత్తూరు జిల్లాలోని కలికిరి, సదుం, మహల్ తదితర ప్రాంతాల నుంచి ఆర్‌ఎంపి వైద్యులు ఈ నెల 3వ తేదీన మెడికల్ క్యాంపు పెట్టారు. ఇందులో భాగంగానే దాదాపు 30 మందికి పైగా నడివయస్కులు, వృద్ధులకు మోకాళ్లకు ఇన్‌జెక్షన్‌లు వేసినట్లు తెలిసింది. కాగా వీరిలో 20 మందికి పైగా ఈ సూది మందు వేసిన వారు ప్రస్తుతం బాగానే ఉన్నట్లు సమాచారంగా ఉంది. అయితే మిగిలిన 5, 6 మందికి ఈ మందు వికటించి ఇద్దరు మృతి చెందగా మరో నలుగురు పరిస్థితి ఆందోళకరంగా ఉంది. ఇందుకు ప్రధాన కారణం మోకాళ్ల నొప్పులను తగ్గించేందుకు ఆర్‌ఎంపి వైద్యులు కొత్తగా మందులు ఏవి కనిపెట్టలేదన్నది జగమెరిగి సత్యం మరీ ముఖ్యంగా మోకాళ్ల నొప్పులను తగ్గించేందుకు వారు ప్రధానంగా వాడే మెడిషన్ విషయానికి వస్తే స్టెరాయిడ్స్, కార్టీజోన్స్ తప్ప వేరే ఏ మందు వాడడం లేదని పలువురు మెడికల్ సర్జన్ డాక్టర్లు ఘంటాపథంగా చెబుతున్నారు. ఇందులో మొద టిగా హైలురానిక్‌యాసిడ్, కార్టికోస్టెరాయిడ్, ప్లానెట్‌రిచ్‌ప్లాస్మా, విస్కోసంప్లిమెంటేషన్ వంటి ఇంజెక్షన్‌లను లేదా మాత్రలను ఇస్తారని ఇందులో ప్రత్యేక ఏమీ లేదని ప్రముఖ వైద్యులు చెబుతునా న్రరు. ఈ స్టెరాయిడ్స్, కార్టీజోన్ మందులను వైద్య నిపుణల పర్యవేక్షణలో మాత్రమే అది తగిన మోతాలో మాత్రమే వినియోగించాలని చెబుతున్నారు. మరీ ముఖ్యంగా ఈ స్టెరాయిడ్స్ ఇంజెక్షన్‌లు వేసేటప్పుడు దయాబెటిష్, హైబీపి,



వైద్యం వికటించి మంచానపడ్డ పీరా

ఆస్మా ఉన్న వారికి అదికూడా వారి వయసును బట్టి, రోగనిరోదకశక్తిని బట్టి వేయాలని సూచిస్తున్నారు. పూలకుంటపల్లిలో నాటు వైద్యులు కూడా ఇదే తరహాలో స్టెరాయిడ్స్‌ను మితిమీరిన మోతాదులోనూ, వృద్ధులకు, షుగర్, బీపి ఉన్న వారికి వాడడం వల్ల వారు ఆమోతాదుకు తట్టుకోలేక మృతి చెంది ఉండవచ్చునని వైద్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నాటు వైద్యులు ఆర్థికంగా పుంజుకోవాలన్న ఉద్దేశ్యంతో గ్రామీణ ప్రాంతాల వారి జీవితాలతో చెలగాటం ఆడడం శ్రేయస్కరం కాదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# తుఫాన్ ఎఫెక్ట్ !

## తిరుమలలో పాపవినాశనం గేట్లు ఎత్తివేత

## - ఐదు జలాశయాల్లో నిండుకుండలా వరదనీరు

**తిరుమల,డిసెంబర్ 10 ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడి తీరందాటిన మాండూస్ తుఫాన్ ప్రభావంతో శనివారం వేకువజాము నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఎడతెరపిలేకుండా జోరు వాన కురుస్తుండటంతో భారీగా వరదనీరు చేరింది. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తిరుమలక్షేత్రంలోని ఐదు ప్రధాన జలాశయాలకు భారీగా వరదనీరు చేరింది. ఇప్పటికే ఈశాన్యరుతుపవనాలు, బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో గతనెలలో కురిసిన వర్షాలకు వరదనీటితో జలకళ సంతరించుకున్నా, మాండూస్‌తో పూర్తిగా జలాశయాలన్నీ సామర్ధ్యానికి చేరాయి. పూర్తిస్థాయి నీటిసామర్థ్యం వరకు వరదనీటితో నిండిపోయి నిండుకుండల్లా మారాయి. శనివారం ఉదయానికి తిరుమలకు ప్రధాన తాగునీటి జలాశయమైన గోగర్భండ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 2,894 అడుగులు అయితే దాదాపు 2,893 అడుగుల వరకు నీరు చేరింది. పాపవినాశనం 697.14అడుగులు కాగా పూర్తిస్థాయిలో నీటితో కళకళలాడుతోంది. భారీగా వరద నీరు చేరుతుండటతో మధ్యాహ్నానికి పాపవినాశనం గేట్లు తెరిచి నీటిని బయటకు విడుదలచేశారు. ఆకాశగంగ జలాశయం 685లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యంతో నిండిపోయింది. ఇక తిరుమలలో మరో రెండు ప్రధాన పెద్దజలాశయాలు కుమారధార, పసుపుధార తీర్థాలు. పసుపుధార 2,833లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యం, కుమారధారతీర్థం 4,258లక్షల గ్యాలన్లు నీటి సామర్థ్యంతో తొణికసలాడుతున్నాయి. తిరుమల లోని ఐదు జలాశయాలు కలిపి 14,304, 49లక్షలగ్యాలన్లు నీటిసామర్థ్యం . శనివారంనాటికి ఈ ఐదుజలాశయాలు పూర్తిస్థాయిలో 13, 886,49లక్షల గ్యాలన్లు నీటితో ఉన్నాయి. ఇప్పుడు కురిసిన భారీ వర్షాలకు ఐదు జలాశయాల్లో నీరు దాదాపు పూర్తిస్థాయిలో చేరి ంది. తిరుమలలోని జలాశయాలన్నీ నీటితో నిండి పోయాయి. టిటిడి అధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భక్తులసంఖ్య రోజుకు 95వేలమంది వరకు తిరుమలకు వచ్చేరోజుల్లో నీటి వాడకం కూడా అధికంగానే వుంటుంది. అన్ని జలాశయాలు నిండితే ఏడాదివరకు నీటిసమస్య తలెత్తదు.

# వైఎస్సార్సీ అధికారిక ట్విట్టరు ఖాతా హ్యాక్

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారిక ట్విటరు ఖాతా హ్యాకింగ్ గురైంది.శుక్రవారం అర్ధరాత్రి నుంచి కొందరు హ్యాకర్లు వైకాంగ్రెస్ పార్టీ ట్విటరు ఖాతాను హ్యాక్ చేసి వింతవింత ట్వీట్‌ను చేయడాన్ని ఆ పార్టీ డిజిటల్ మీడియా ప్రతినిధులు గుర్తించారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ(ఆంగ్లంలో పెద్ద అక్షరాలల్లో) పేరిట ఆ పార్టీ ఏర్పాటు చేసిన ట్విటరు ఖాతాలో ప్రభుత్వ కార్యక్రమాలు,సీఎం జగన్ ప్రసంగాలు,పార్టీకి సంబంధించిన కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు పోస్టులు పెడుతుంటారు.ట్విటర్ ఖాతాలో ప్రొఫైల్ ఫోటో, ఖాతా వివరాలను హ్యాకర్లు మార్చివేసినట్లు తెల్లవారు జామున గుర్తించారు.పలు రకాల జంతువుల కార్టూనుల ఫోటోలను హ్యాకర్లు ట్విటరులో హ్యాకర్లు పోస్టు చేసారు.కొన్ని గంటలూ ఈ తరహా పోస్టులు కొనసాగుతున్నాయి,

పార్టీ ట్విటరు ఖాతా హ్యాకింగ్‌ను గుర్తించి వైకాంగ్రెస్ పార్టీ డిజిటల్ మీడియా విభాగం గుర్తించింది.పోస్టుల్లో భిన్నత్వాన్ని ఈ విభాగం గుర్తించింది.ట్విటరు ఖాతా పునరుద్దరణ కోసం ప్రయత్నాలు చేస్తోంది.

ఈ ఖాతాను హ్యాక్ చేసిన వారిని సైబర్‌క్రైమ్ పోలీసు గుర్తించినట్లు సమాచారం ప్రచారం అవుతుంది.

# అంతంత మాత్రంగానే రబీసాగు

తెలుగు రాష్ట్రాలతో పాటు, దేశవ్యాప్తంగా రబీ (యాసంగి) సాగు ఆలస్యమయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. సీజను ప్రారంభమై నెల రోజులు అయినా ఇంకా స్పీడందుకోలేదు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఖరీఫ్ (వానాకాలం) పంటల వసూళ్లలో జరుగుతున్న ఎనలేని జాప్యం కారణంగా రబీ సాగుకు రైతులు సమాయత్తం కాలేని నిస్సాహాయ పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం ఖరీఫ్ కోతలు పూర్తవ్వాలంటే ఈ నెలాఖరు వరకూ సాధ్యం అయ్యేలా కనిపించడం లేదు. దీనికి తగినట్లుగా కొన్ని చోట్ల అధిక వర్షాలు, మరికొన్ని చోట్ల లోటువర్షపాతం వెరసి ఖరీఫ్ పంటల కోతలు, మార్కెటింగ్‌కు అంతరాయం ఏర్పడుతుండగా, రబీనాట్లకు అవాంతరాలు ఎదురవుతున్నాయి. ప్రస్తుతపరిస్థితుల్లోవివిధ ప్రాంతాల్లో నారు మడులు పూర్తయ్యే సరికే ఈ నెలాఖరు అయ్యే వీలుంది. దీంతో జనవరి నెలాఖరుకు గాని రబీ నాట్లు పూర్తయ్యే అవకాశాలు లేవనేది స్పష్టమవుతోంది. మరోపక్క కేంద్రం ప్రకటిస్తున్న మద్దతు ధరలు, దీనికి తగినట్లుగా కొనుగోలు కేంద్రాల్లో కోతల ఫలితంగా వ్యవసాయ పంటలనిమిత్తం రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రానిదుస్థితి నెలకొంది. ఏటా పెట్టుబడులు పెరుగుతున్నా, మద్దతు ధరలు మాత్రం ఆ మేరకు పెరగడం లేదు. కేంద్ర ధరల నిర్ణయక కమిటీ ఆధ్వర్యంలోఅంతంత మాత్రంగా పెంచి మద్దతు ధరలను ప్రకటిస్తున్నాతక్కువ పెట్టుబడి పెడుతున్న రాష్ట్రాలను పరిగణలోకి తీసుకోవడం విచిత్రం. ఇక కేంద్రం ప్రకటిస్తున్న మద్దతు ధరలు గిట్టుబాటుకాని నేపథ్యంలో ఆయారాష్ట్ర ప్రభుత్వాలుదానికి అదనంగా మరికొంత మొత్తాన్ని ప్రకటించడం సర్వసాధారణం. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో అక్కడి ప్రభుతాలు కేంద్రం ప్రకటించే మద్దతు ధరలకు అదనంగా క్వింటాకు రూ.500నుండిరూ.800 వరకూ భరిస్తూ రైతులకు నష్టంలేకుండా సహాయం చేస్తున్నాయి. అయితే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మాత్రం రెండు ప్రభుత్వాలు అటువంటి అదనపు ఆర్థిక సాయాన్ని చేయకుండా చోద్యం చూస్తున్నాయి.

ప్రస్తుత రబీ సీజనులో దేశ వ్యాప్తంగా సాగు ఇంకా ఊపందుకోలేదు. సీజన్ ప్రారంభమై నెల దాటినా ఇంకా ముందుకు సాగడం లేదు. రబీ సాగుకు కేంద్ర రాష్ట్రాలు అరకొరగానే ఏర్పాట్లు చేయడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రస్తుత 2022-23 రబీలో విత్తనాలను యధావిధిగా పంపిణీ చేయడమే కాకుండా రాష్ట్రాల్లోని వర్షపాత లోటు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచడానికి పప్పు ధాన్యాలు, నూనెగింజల విత్తన మినీ కిట్లను నేషనల్ సీడ్ కార్పొరేషన్, నాఫెడ్ వంటి సంస్థల ద్వారా కేంద్రం అందిస్తోంది. రబీలో ప్రత్యేక కార్యక్రమంగా 18 రాష్ట్రాల్లోని 301 జిల్లాల్లో రూ.50.41 కోట్ల విలువ చేసే 26,53,183 రాప్సీడ్, అవాలు మినీకిట్లను ప్రంపిణీ చేపట్టింది. ఖరీఫ్‌లో వర్షపాతం తక్కువ,లోటు ఉన్న బీహార్, ఉత్తరప్రదేశ్,జార్ఖండ్‌తో పాటు, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లోని కొన్ని ప్రాంతాలకు పప్పుధాన్యాలు, నూనెగింజల విత్తన మినీకిట్‌లను పంపిణీ చేసింది. తెలంగాణ,తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వంటి దక్షిణాది రాష్ట్రాల కోసం రబీకి వేరుశెనగ వంటి నూనెగింజలు, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, రాజస్థాన్‌లో అవిసె గింజలు, మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణల్లో కుసుమ, సోయాబీన్ వంటి చిన్న నూనెగింజలను పంపిణీ చేసింది. మద్దతు ధరల విషయానికి వస్తే రబీ సీజనులో ఎంఎస్పీని కేంద్రం పెంచింది. గోధుమలు,ఆవాలు, శనగలు, మసూర్, బార్లీ, కుసుమ పంటలకు రూ.200 నుండి రూ.500 వరకూ పెంచింది. అలాగే 2022-23 పంట కాలంలో 180.18 లక్షల టన్నుల యూరియా, 55.38 లక్షల టన్నుల డీఏపీ, 14.35 లక్షల టన్నుల ఎంఒపి, 56.97 లక్షల టన్నుల ఎన్‌పికె, 33.64 లక్షల టన్నుల ఎస్ఎస్పీ అవసరం ఉంటుందని అంచనా వేసింది. ఇందులో ఇప్పటివరకూ యూరియా 92.54 లక్షల టన్నులు, డీఏపీ 36.90 లక్షల టన్నులు, ఎంఒపి 5.28 లక్షల టన్నులు, ఎన్‌పికె 40.76 లక్షల టన్నులు, ఎస్ఎస్పీ 24.79 లక్షల టన్నులను అందుబాటులో ఉంచింది. ఇక తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల వద్ద 54.11 లక్షల టన్నుల యూరియా, 12.33 లక్షల టన్నుల డీఏపీ, 5.03 లక్షల

**సిహెచ్ వి వి రఘుబాబు**

టన్నుల ఎంఒపి, 24.77 లక్షల టన్నుల ఎన్‌పికె, 15.54 లక్షల టన్నుల ఎస్ఎస్పీ ఎరువుల నిల్వలు ఉన్నాయి. అయితే కొన్ని రాష్ట్రాల్లో వర్షాలు, మరికొన్ని రాష్ట్రాల్లో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రస్తుత రబీ సీజనులో దేశవ్యాప్తంగాఇప్పటి వరకూ 514.41 లక్షల హెక్టార్లలో మాత్రమే వివిధ పంటలు సాగయ్యాయి. వీటిలో గోధుమలు 255 లక్షల హెక్టార్లలో, వరి కేవలం 10 లక్షల హెక్టార్లలో వేశారు. కాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రబీ పంటల సాగు రైతులకు పెను భారంగా తయారైంది. గత ఏడాదితో పోలిస్తే వ్యవసాయ పెట్టుబడులు రెట్టింపు అయ్యాయి. పెట్టుబడులు భారీగా పెరగడం, పంటలకు తెగుళ్లు, చీడ పీడలు సోకడం, అసలు పంటలను కొనుగోలు చేస్తారో లేదో తెలియక అన్నదాతల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. వ్యవసాయ పరికరాల ధరలు 20 నుండి 100 శాతం పెరిగాయి. వరి నాట్ల నుండి దాదాపు అన్ని పంటల సాగుకు పెద్ద ఎత్తున ఖర్చు చేయాల్సి వస్తోంది. రెండు తెలుగు రాష్ట్రంల్లో దాదాపు అన్ని ప్రాంతాల్లోనూ వరి నాట్లు వేయడానికి కూలీలు దొరకడం లేదు. మరి కొన్ని ప్రాంతాల్లో ఒక్కో కూలిరోజుకు రూ.500 నుండి రూ. 700 వరకూ డిమాండ్ ఉంటోంది. యంత్రాలను ఉపయోగిస్తే వాటికి డీజిల్ ధరలు, డ్రైవర్ల జీతాలు పెరగడంతో అద్దె భారీగా ఉంటోంది. ఈ పరిస్థితుల్లో తెలంగాణలో వానాకాలం పంటలు పూర్తయిన ప్రాంతాల్లో పొలాలు దుక్కులు దున్ని యాసంగి పంటల సాగుకు సిద్ధం చేస్తూ విత్తనాలు వేస్తున్నారు. వానాకాలం సాగు చేసిన వరి పంట కోతలు పూర్తయ్యేందుకు మరో రెండు వారాలు పట్టనుంది. నాలుగో వారం నుండి తెలంగాణలో యాసంగి పంటల సాగుఊపందుకుంటుందనే అంచనాలు ఉన్నాయి. ఇందుకుగాను తెలంగాణకు 10.21 లక్షల టన్నుల ఎరువులను కేంద్రం కేటాయించింది. ఇందులో యూరియా 7.89 లక్షల టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 5.76 లక్షల టన్నులు, డీఏపీ 1.25 లక్షల టన్నులు, పొటాష్ 1.02 లక్షల టన్నులు, సూపర్ ఫాస్పేట్ 0.29 లక్షల టన్నులు కేటాయించింది. సాగు విషయానికి వస్తే సాధారణ విస్తీర్ణం 47,85,513 ఎకరాలు కాగా ఇప్పటి వరకూ 13.27 శాతం మేర 6,35,227 ఎకరాల్లో విత్తడం జరిగింది. గత ఏడాది ఇదే సమయానికి 8,14,862 ఎకరాల్లో విత్తనాలు వేశారు. ప్రధాన పంట వరి సాగు నత్తనడకన సాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా 33.53 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయాలనే లక్ష్యం కాగా ఇప్పటివరకూ కేవలం 6,459 ఎకరాల్లోనే పడ్డాయి. ఈ విధంగా వరి నాట్లు ఒక్క శాతానికి కూడా చేరలేదు. అయితే కంది, పెసర, శెనగ, మినుము వంటి అన్ని రకాల పప్పు ధాన్యాలు 76.90 శాతంగా 3.01 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. అలాగే 1.17 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 19,127 ఎకరాల్లో జొన్న, 1,572 ఎకరాల్లో గోధుమ, 2.75 లక్షల ఎకరాల్లో శెనగ, 18,453 ఎకరాల్లో మినుము, 1,775 ఎకరాల్లో పెసర, వేరుశెనగ 1.40 లక్షల ఎకరాలు, పొద్దుతిరుగుడు 3,585 ఎకరాలు, కుసుమ, ఆవాలు మరో 9 వేల ఎకరాల్లో సాగయ్యాయి. దీనికి తగినట్లుగా ఈ సీజనులో తెలంగాణలో విత్తనాలకు కొరత ఏర్పడింది. మేలు రకం విత్తనాలను అందుబాటులో ఉంచడంలో వ్యవసాయ శాఖ విఫలమైంది. మూడు కిలోలు ఉండే ఆర్ ఎక్స్ బ్యాగ్ 900 రూపాయలు ఉండగా వ్యాపారులు ఒక్కోలా 1,800 రూపాయల నుండి 3,500 రూపాయల వరకూ అమ్ముతున్నారు. విత్తనాలకు ఇచ్చే రాయితీలకు సైతం మంగళం పాడింది. కందులు, పెసలు, మినుములు, సోయాబీన్, మొక్కజొన్న, వేరుశెనగ, పొద్దుతిరుగుడు తదితర పంటలకు సంబంధించిన విత్తన సబ్సిడీని అధికారులు ఎత్తివేశారు. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే రాష్ట్ర వ్యాప్తంగా 28 శాతం మేర వివిధ పంటలు సాగయ్యాయి. మొత్తం 58 లక్షల ఎకరాల లక్ష్యానికి గాను ఇప్పటి వరకూ 16 లక్షల ఎకరాల్లో వేశారు. ఇందులో వరి 20.77 లక్షల ఎకరాలకు 12 శాతం మేర 2.45 వేల ఎకరాల్లో నాట్లు పడ్డాయి. వరి, కంది, మొక్కజొన్న తదితర ఆహార ధాన్యాల సాగు లక్ష్యం 52.45 లక్షల ఎకరాలకు 27 శాతం చొప్పున 14.10 లక్షల ఎకరాల్లో, ఆయిల్ సీడ్ 3.68 లక్షల ఎకరాలకు 27 శాతంగా లక్ష ఎకరాల్లో సాగు చేశారు. ఈ విధంగా తెలుగు రాష్ట్రాల్లో రబీ సాగు జోరందుకోవాలంటే జనవరి వరకూ సమయం పట్టే అవకాశాలు కన్పిస్తున్నాయి. ●




# మోడీ మేజిక్!

గుజరాత్

అనూహ్యమైన ఆధిక్యం, ఇప్పుడు బిజెపి సొంతం. గుజరాత్‌లోనే గతంలో సృష్టించిన రికార్డులను సైతం అధిగమించి సరికొత్త రికార్డును ఎన్నికల తెరపై నిలిపింది. రాజకీయ విశ్లేషకుల అంచనాలను సైతం మించి బిజెపి దూసుకుపోయింది. ఇది ఒక రకంగా ఆ పార్టీకి శుభసూచకమే. కేంద్రంలో నరేంద్రమోడీ, అమిత్‌షాలు అధికారంలో ఉండగా గుజరాత్‌లో బిజెపి ఓడిపోయే అవకాశమే లేదు. అందుకే అందరు బిజెపి మరోసారి తప్పక విజయం సాధించగలదనే అంచనా వేశారు. ఎగ్జిట్‌పోల్స్ కూడా అదే చెప్పాయి. అయితే ఆ పోల్స్‌లో ఇచ్చిన నంబర్ల కంటె చాలా ఆధిక్యతతో బిజెపి వరుసగా ఏడోసారి అధికారంలోకి రావడమే విశేషం. ఎన్నికలంటే ఓట్లు, సీట్లే గనుక జయాపజయాలను వాటితోనే తూచడం జరుగుతుంది. ఆ లెక్కన చూస్తే బిజెపి సాధించిన విజయం అద్వితీయం. అసెంబ్లీలోని 182 సీట్లలో 156 సీట్లు సాధించడమంటే సాధారణ విషయమేమీకాదు. గతంలో కాంగ్రెస్ మాధవ్‌సింహ్ సోలంకి నాయకత్వంలో అత్యధికంగా 149 సీట్లు సాధించి రికార్డులు సృష్టించగా, ఇప్పుడు ప్రధాని మోడీ నాయకత్వంలో బిజెపి ఆ రికార్డును అధిగమించి 156 సీట్ల దాకా వెళ్లింది. పశ్చిమబెంగాల్‌లో లెఫ్ట్‌ఫ్రంట్ గతంలో వరుసగా ఏడుసార్లు అధికారంలోకి వచ్చి దేశఎన్నికల చరిత్రలోనే సరికొత్త రికార్డు సృష్టించగా, ఇప్పుడు బిజెపి కూడా గుజరాత్‌లో వరుసగా ఏడోసారి అధికారంలోకి వచ్చి లెఫ్ట్‌ఫ్రంట్ రికార్డుతో సరితూగింది. అంతేగాక ఓట్ల శాతంలో కూడా ఈ ఎన్నికల్లో బిజెపి సరికొత్త రికార్డును సృష్టించడం మరో విశేషం.అధికార బిజెపికి అత్యధికంగా 52.50 శాతం ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థిఅయిన కాంగ్రెస్‌కు 27.28శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. ఢిల్లీలోను, పంజాబ్‌లోను అధికారంలో ఉన్న కేజ్రీవాల్ నాయకత్వంలోని ఆప్ గుజరాత్ ఎన్నికల్లో బరిలోకిదిగి దాదాపు 13శాతం ఓట్లు సాధించిందంటే దేశంలో ఆ పార్టీ క్రమంగా ఎలా బలం పెంచుకొంటున్నదో అర్థంచేసుకోవచ్చు.ఇక్కడ బాగా నష్టపోయింది కాంగ్రెస్ ఒక్కటే. ఉత్తరప్రదేశ్ తరహాలోనే

**ఎ.వి.వి ప్రసాద్**

గతంలో గుజరాత్‌లోనూ ఓ వెలుగు వెలిగిన కాంగ్రెస్ పార్టీ క్రమంగా కనుమరుగయ్యే దశకు చేరుకొంది. గుజరాత్‌తోపాటు ఎన్నికలు జరిగిన హిమాచల్‌ప్రదేశ్‌లో మెజరిటీ సీట్లు సాధించి అధికారంలోకి రాగలిగినా అక్కడ ఆ పార్టీకి లభించిన ఓట్ల శాతం ఆశాజనకంగా లేదనేచెప్పాలి. అక్కడ కాంగ్రెస్‌కు 43.9 శాతం ఓట్లు వస్తే,బిజెపికి 43శాతం లభించాయి.అంటే తేడా ఒక్క శాతం కంటె తక్కువన్నమాట. అంత తక్కువ తేడాతో అధికారంలోకి వస్తే అది నిరంతరం ఆందోళన కలిగిస్తూనే ఉంటుంది. గుజరాత్‌వరకుచూస్తే కాంగ్రెస్‌కు తీవ్రనష్టం వాటిల్లిందనే చెప్పాలి.కనీసం ప్రతిపక్ష హోదానైనా దక్కించుకోలేకపోయింది. ఆ హోదారావడానికి కనీసం 19 సీట్లు లభించవలసి ఉండగా,కాంగ్రెస్‌కు దానికి రెండు తక్కువగావచ్చాయి.



నరేంద్రమోడీ

అదే సమయంలో బిజెపి మరింతగా బలపడడం గమనించవలసిన అంశం. దానికి ప్రధాన కారణం మోడీ తన రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యమివ్వడమేనని చెప్పాలి. ఇటీవలి కాలంలో గుజరాత్‌లో అన్నిరంగాలలోను సాధించిన ద్విగుణీకృతమైన అభివృద్ధి ఆ పార్టీ ఆధిక్యతను పెంచడానికి ఎక్కువ దోహదపడిందనిపిస్తుంది. ప్రధాని మోడీ కాలికిబలపం కట్టుకొన్నట్లుగా రాష్ట్రంలో అడుగడుగునా పర్యటించి, సాధించిన అభివృద్ధిని ప్రజలకు తెలియచెప్పడంలో నూరు శాతం ఫలితాలు సాధించారని కూడా చెప్పాలి. 15రోజుల్లో 31 ఎన్నికల ర్యాలీలలో పాల్గొనడమేగాక కీలకమైన అహ్మదాబాద్, సూరత్ జిల్లాల్లో రెండు భారీరోడ్‌షోలు కూడా నిర్వహించారు. ముఖ్యంగా అహ్మదాబాద్‌లో 16 నియోజకవర్గాల పరిధిలో డిసెంబర్ 1న చేపట్టిన భారీరోడ్‌షోకు దాదాపు 10లక్షల మంది తరలివచ్చారంటే ప్రజలను ఆకర్షించడంలో మోడీ మంత్రం ఎంత బాగా పనిచేసిందో అర్థమవుతుంది. అమిత్ షా అయితే నెలరోజులపాటు రాష్ట్రంలోనే మకాంవేశారు.కేంద్ర మంత్రులు, సీనియర్ నేతలు రాష్ట్రానికి ప్రవాహంలా వచ్చారు. బూత్‌స్థాయిలో ఓటింగ్ శాతం పెరిగేట్లు చేయడంలో బిజెపి నేతలు కృతకృత్యులు కావడం వల్లనే ఓటింగ్ శాతం అంత అధికంగా పెరిగినట్లు కనిపిస్తుంది. 2017లో కాంగ్రెస్ గెలిచిన మూడుడజన్ల సీట్లపై ఈసారి బిజెపి ప్రధానంగా దృష్టిని కేంద్రీకరించింది.మోర్బీ, సురేంద్రనగర్, సోమనాథ్, అమ్రేలీ వంటి కాంగ్రెస్ కంచుకోటల్ని సైతం కూల్చివేయడానికి ప్రణాళికలు వేసి ఫలితం సాధించింది.మూడేళ్ల క్రితం లోక్‌సభ ఎన్నికల్లో 62 శాతం ఓట్లతో 173అసెంబ్లీ స్థానాలకు సమానమైన 26పార్లమెంటు సీట్లను బిజెపికి అప్పగించిన ప్రజలు ఇప్పటికీ అదే ఆదరాభిమానాలను కలిగి ఉన్నారని తాజా ఫలితాలతో తెలుస్తుంది. ఈ విజయాలను సాధించడంలో మోడీప్రభావమే ప్రధానంగా కనిపిస్తుంది. జనాభాలో దాదాపు 13 శాతం ఉన్న పటేదార్ల మద్దతును తిరిగి కూడగట్టుకోవడంలో మోడీ రూపొందించిన వ్యూహం మరింత రాచబాటనువేసింది. పటేదార్ల నేత హార్దిక్‌పటేల్‌ను కాంగ్రెస్‌నుంచి రప్పించడంలో వ్యూహం ఫలించడం,రిజర్వేషన్లలో వారికి లాభం చేకూరడం బిజెపికి ఎక్కువలాభించాయి. ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కువగా ఉన్నదని ప్రతిపక్షాలు చేసిన ప్రచారం కూడా తాజా ఫలితాలతో వీగిపోయింది. ఇక దృష్టి అంతా మరో 12 లేదా14నెలల్లో జరిగేసాధారణ ఎన్నికలపైనే.గుజరాత్ మోడల్ ఆ ఎన్నికలపై కూడా పనిచేస్తే మరోసారి బిజెపి కూటమి తప్పక అధికారంలోకి వస్తుందనే చెప్పాలి.ఓ అయిదారు రాష్ట్రాలలోని ప్రాంతీయపార్టీలు బలంగా ఉన్నచోట కూడా ఫలితాలు మెరుగు పరచుకొనే కృషిని బిజెపి సమర్థంగా చేయగలిగితే వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి రాగలుగుతుంది. మోడీ, అమిత్‌షాల వ్యూహరచన ఎలా ఉంటుందో మరి. ●

# చరిత్రపుటలకెక్కిన 'స్వలింగ' చట్టబద్ధత!

అమెరికా

ప్రపంచవ్యాప్తంగా స్వలింగ వివాహాల జనాభా పెరుగుతోంది. ఒకే లింగనిష్పత్తికి చెందిన వారు పెళ్ళిళ్లు చేసుకోవడం ప్రపంచంలోని మొత్తం 33దేశాలు చట్టబద్ధం చేసాయి. అత్యధికంగా మెక్సికోలో ఉన్నట్లు తేలింది. ప్రపంచంలో సుమారు 1.35 బిలియన్ల జనాభా ఇలా స్వలింగ వివాహాలు చేసుకుంటున్న జంటలున్నారు. అంటే ప్రపంచంలోని మొత్తం జనాభాలో వీరి వాటా 17శాతంగా ఉంది. ఇటీవలే కొత్తగా ఆండోర్రాదేశంలో స్వలింగ వివాహాలకు అనుమతినిచ్చే చట్టం వచ్చే ఏడాది ఫిబ్రవరినుంచి అమలుకువస్తోంది. వీరిలో స్వలింగవివాహాలు చేసుకున్న జంటలు 44.7 సంవత్సరాల సగటు వయసుతో ఉన్నారు.అదేవిధంగా లెస్బియన్లుగా పేర్కొంటున్న మహిళల్లో వయసు సగటున 49.6గా ఉంటున్నట్లు అంతర్జాతీయ సర్వేలు సైతం చెపుతున్నాయి. వీరిలో శ్వేతజాతీయులు 74శాతం ఉంటే లాటిన్ అమెరికా జనాభాల్లో 11 శాతం, నల్లజాతీయుల్లో తొమ్మిది శాతం మందివరకూ ఉన్నారు. అమెరికా చట్టసభల్లో తాజాగా స్వలింగ వివాహాలు, కులాంతర వివాహాలను చట్టబద్ధంచేసే బిల్లుకు ఆమోదం పొందడం ఆదేశంలోని సేమ్‌సెక్స్ జంటల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. సెనేట్‌లో ఆమోదం పొందిన ఈ బిల్లు తాజాగా ప్రతినిధుల సభలోకూడా ఆమోదంపొందింది. ఇక బిల్లుపైఅమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సంతకంచేస్తే చట్ట రూపంలోకి వస్తుంది.ఎన్నోఏళ్లుగా ఈ స్వలింగ వివాహాలు, కులాంతర వివాహాలు చేసుకుంటున్న జంటల పరిరక్షణకోసం అమెరికాలో పెద్దపెద్దపోరాటాలే జరిగాయి. గడచిన మూడుదశాబ్దాలుగా జరుగుతున్న ఈపోరాటం ఇపుడు వారికి ఊరటనిచ్చింది. ఈ బిల్లు 258:169 ఓట్ల మెజార్టీతో ఆమోదం పొందింది. డెమొక్రాట్లతోపాటు రిపబ్లికన్లు 38 మంది సైతం ఈ బిల్లుకు మద్దతు తెలపడంతో అనూహ్యమెజార్టీతో ఆమోదం పొందిందని సభస్పీకర్ నాన్సీ పెలోసీ ప్రకటించారు. రిపబ్లికన్లలో 169మంది మాత్రం ఈ బిల్లును వ్యతిరేకించారు. అయినా కూడా ఈ బిల్లుకు చట్టబద్ధత కావాలని పోరాడుతున్న మహిళా నేతల్లో స్పీకర్ నాన్సీ పెలోసీ

**గన్ని మోహన్**

కూడా ఒకరు. గతనెలలోనే సెనేట్‌లో ఈ బిల్లును 61:36 ఓట్లతేడాతో ఆమోదించారు. ఆ తర్వాత వివాహ చట్టం కోసం ఓటింగ్ నిర్వహించారు. ఓటింగ్ సమయంలో సెనేట్ డెమొక్రాట్లు 12మంది రిపబ్లికన్లు కూడా బిల్లుకు తమసమ్మతి తెలుపుతూ ఓటింగ్‌లో పాల్గొన్నారు. ప్రతి అమెరికన్ గౌరవం, సమానత్వం కోసమే డెమొక్రాట్లపోరాటానికి చట్టరూపం కలుగుతోందని, స్వలింగ, కులాంతర వివాహాల ఉల్లంఘనను సమర్థించాలని ఈసందర్భంగా సభలో స్పీకర్ పెలోసీ మద్దతివ్వడం చూస్తుంటే అమెరికా జనాభాలో అత్యధికంగా ఉన్న ఈజనాభాకు పెద్ద ఊరట లభించినట్లయింది. అమెరికా చట్టాల ప్రకారం వివాహసమానత్వాన్ని కాపాడేందుకు చట్టం చర్యలుచేపడుతుంది. ఈ బిల్లు వల్ల అన్ని రాష్ట్రాల్లో ఇకపై ఈ తరహా పెళ్ళిళ్లకు గుర్తింపు వస్తుంది. ఈ చట్టం ఎల్జీబిటి న్యాయవాదుల మద్దతుతోపాటు చర్చ్‌ఆఫ్ జీసస్‌క్రైస్ట్ ఆఫ్ లేటర్‌డే సెయింట్స్‌సహా అనేక మతపరమైన సంస్థల మద్దతు కూడా లభించింది. అయినా కూడా చాలామంది అమెరికా మతపరమైన సాంప్రదాయ వాదులు ఇప్పటికీ స్వలింగ వివాహాన్ని బైబిల్‌కు విరుద్ధంగానే భావిస్తున్నారు. 2015లో అమెరికా సుప్రీంకోర్టు స్వలింగ వివాహాలను చట్టబద్ధంచేస్తూ తీర్పునిచ్చింది. దీనితో ఈ తీర్పుకు అనుగుణంగా ఇప్పుడు బైడెన్ పాలకులకు చట్టం తప్పనిసరిగా చేయాల్సిన అవసరం ఏర్పడింది. కొత్తగా వస్తున్న ఈబిల్లుతో 1996నాటి వివాహ పరిరక్షణ చట్టం రద్దవుతుంది. ఈ చట్టంప్రకారం వివాహాన్ని ఒకపురుషుడు, ఒకస్త్రీమధ్య కలియకగా నిర్వచించింది. సుప్రీంకోర్టు తీర్పులో స్వలింగ జంటలకు సమాఖ్య ప్రయోజనాలను నిరాకరించిన వివాహ పరిరక్షణ చట్టంలోని కొంతభాగం 2013లోనే మార్పులు చేసారు. ఇపుడు ఈ కొత్తచట్టంతో అమెరికా సంయుక్త రాష్ట్రాల పరిధిలోని స్వలింగ సంపర్కులు, కులాంతర వివాహాలు చేసుకునే జంటలకు ఎంతో రక్షణ లభిస్తుందని అంచనా. ప్రత్యేకించి ఈబిల్లుపైనే డెమొక్రాట్లు చిరకాలంగా పోరాటం చేసారు. 2019 నాటి జనాభా లెక్కలను పరికిస్తే అమెరికాలో స్వలింగ జంటలు 9.80 లక్షలమందివరకూ ఉన్నారు. అలాగే 4.69 లక్షలమంది అవివాహిత స్వలింగ సంపర్కులు ఉన్నట్లు తేలింది.వీరు ఇప్పటికీసహజీవనం చేస్తున్నట్లు అమెరికా జనాభా గణాంకాల నివేదికల్లోనే స్పష్టం చేసారు.వీటికితోడు ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటే 1.91లక్షలమంది చిన్నారులు వారిస్వలింగ తల్లితండ్రులతోనే జీవిస్తున్నారు. ప్రస్తుతం సాంప్రదాయ బద్ధంగా జరుగుతున్న మహిళ పురుషజంటలవివాహాలతోపోలిస్తే వీరి జనాభా రానురాను పెరుగుతోంది. అలాగే వివిధ కులాలుమతాల్లో పెరుగుతున్న చైతన్యంతో యువతలో కూడా ప్రేమవివాహాలకు మొగ్గుచూపిస్తున్నారు. రాజకీయాల్లో ఓటుబ్యాంకు కోసమైనా వీరివివాహాలకు చట్టబద్ధత తీసుకురావాలన్న నినాదం డెమొక్రాట్లు భుజాన వేసుకున్నారు.సుమారు 30ఏళ్లనుంచి ఈ హక్కుల పరంగా పోరాటం జరుగుతున్నప్పటికీ రిపబ్లికన్ల హయాంలో ఇలాంటి చట్టాలకు అంతగా ప్రాధాన్యత లభించలేదు.ఇపుడు జోబైడెన్ అధ్యక్షుడుగా ప్రమాణం చేసినతర్వాత ఎన్నాళ్లుగానో స్వలింగజంటలకు మోక్షం లభించినట్లయింది.వారి వివాహాలకు చట్టంరక్షణ కల్పిస్తోంది.అందుకేనేమో ఇపుడుడెమొక్రాట్లవైపే ఈజనాభా ఎక్కువ శాతం మొగ్గుచూపుతున్నట్లు అక్కడి సర్వేలు కూడా స్పష్టంచేస్తున్నాయి.కొన్ని దేశాల్లో ఈవివాహాలు ఎక్కువగా మహిళల్లోనే కనిపిస్తున్నాయి. ఈతరహా జంటల్లో మొత్తం 53.4శాతం వారే ఉంటున్నట్లు అంచనా.కేవలం 46.6శాతం మంది మాత్రమే పురుషులుంటున్నారు.మొత్తంగాచూస్తే ఏళ్లతరబడి ఎదురుచూస్తున్నబిల్లు ఆమోదంపొంది చట్టబద్ధతకురావడంతో ఇపుడు ఈజాతిలో అనందాలకు అవధుల్లేవు. ●




శ్వేతసౌధం

# బిసిలకు న్యాయం జరిగేదెప్పుడు?



మన్నరం నాగరాజు

భారతదేశ ప్రజలమైన మేము అనే భావాక్యంతో మన రాజ్యాంగం ప్రారంభమవుతుంది. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ప్రజలను పాలనలో భాగస్వామ్యం చేయడం, ప్రజాప్రతినిధులు, అధికారులు, న్యాయమూర్తులు ప్రజానీకానికి జవాబుదారీ వహించడం కీలకం. వీటికి చట్టబద్ధత కల్పించిందే రాజ్యాంగం. రాజ్యాంగ బద్ధత ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. ఇక భారత్ ఒక సంపూర్ణ ప్రజాస్వామ్య దేశం. అర్థబానిస సమాజం నుంచి రాజరికం దాకా వచ్చి ప్రస్తుతం ప్రజాస్వామ్యం వద్ద మనదేశం నిలిచింది. అందుకు ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు సాగాయి. అన్నీ కులాలకు, సామాజికవర్గాలకు వారి జనాభా దామాషా వాటా దక్కాలి. అప్పుడే దేశంలో సమైక్యత, సమగ్రత, శాంతి వెల్లివిరిస్తుంది. కానీ ఈ దేశంలో గత 75సంవత్సరాలుగా తెలంగాణలో మెజారిటీ ప్రజలు 56శాతం జనాభా కలిగిన బిసిలకు విద్య, ఉద్యోగ, ఆర్థిక రాజకీయ, న్యాయ సామాజిక రంగాలలో వాటా దక్కడం లేదు. ఉన్నత న్యాయస్థానాలలో ప్రైవేట్‌రంగంలో, పారిశ్రామిక రంగాలలో కనీస ప్రాతినిధ్యం లేదు. బిసిలకు రావలసిన వాటా కోసం మరోసారి అధ్యయనం జరగాలి. బిసిలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, వాటా కల్పించాల్సిన సమయం ఆసన్నమైంది. ఎందుకంటే బిసిలు పన్నులు కట్టి కేంద్రరాష్ట్ర బడ్జెట్లు పెంచుతున్నారు. బిసిలు కష్టపడి పనిచేసి దేశ సంపద సృష్టిస్తున్నారు. బిసిలు ఓట్లేసి రాజ్యాధికారం ఇస్తున్నారు. ఇది ఒక కోణం. ఇంకొక కోణంలో బిసిల మానవ వనరులను, వారి శక్తియుక్తులను ప్రతిభను, సృజనాత్మక శక్తిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవలసిన అవసరం ఉంది. భారతదేశం ప్రపంచంలో అగ్రభాగాన నిలవాలంటే అధికశాతం జనాభా గల బిసిలను అభివృద్ధి చేయకపోతే ఎలా అవుతుంది?వారి మేధోశక్తిని, శ్రమశక్తిని పూర్తిస్థాయిలో వినియోగించాలి. భారతదేశంలోని బిసిలకు అన్ని రంగాలలో ముఖ్యంగా రాజకీయ, పాలన, న్యాయ, ఆర్థిక, పారిశ్రామిక, ఉద్యోగాలలో జనాభా ప్రకారం ఇవ్వాలి. ఈ దేశంలోని దాదాపు 85 కోట్ల మంది బిసిలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించలేదు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఒక సర్వేలో బిసిల శాతం రాజకీయ రంగంలో 14 శాతం, ఉద్యోగరంగంలో 15 శాతం, ఉన్నత న్యాయవ్యవస్థలోనూ 2 శాతం, పారిశ్రామిక రంగంలో ఒక శాతం మాత్రమే ప్రాతినిధ్యం ఉన్నట్లు లెక్కలు తేల్చారు. దేశంలోని దాదాపు 75 శాతం జనాభా గల బిసిలకు 75 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత కూడా ఇంత తక్కువ ప్రాతినిధ్యం చూస్తే ఈ దేశం ప్రజాస్వామ్యదేశం ఎలాఅవుతుంది? ఈ దేశ సామాజిక పునాదుల నిర్మాణం కులం ఆధారంగా నిర్మించబడింది. అలాంటప్పుడు ప్రతికులానికి, వర్గానికి వారి వారి జనాభా నిష్పత్తిలో అన్ని రంగాలలో వాటా ఇవ్వాలి. కాని ఏడు దశాబ్దాలుగా ఇవ్వకుండా అన్యాయం చేశారు. ఇప్పుడైనా ఇవ్వడానికి ముందుకు రావాలి. రాజకీయ రంగంలో బిసిల ప్రాతినిధ్యం 14 శాతం దాటలేదని కేంద్రప్రభుత్వం ఇటీవల సేకరించిన గణాంకాల ద్వారా తెలిసింది. కేంద్రమంత్రి వర్గంలో రాష్ట్ర మంత్రి వర్గంలో లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్ర అసెంబ్లీలు, కౌన్సిల్‌లో 75 సంవత్సరాలు బిసిల ప్రాతినిధ్యం సర్వేచేసి లెక్కించగా, 14 శాతం దాటలేదంటే బిసిలకు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తుంది. అలాగే దేశంలో 29 రాష్ట్రాలు ఉంటే 16 రాష్ట్రాల నుండి ఒక బిసి ఎంపి స్థానం కూడా లేదు. దేశంలో 2,642 బిసి కులాలు ఉండగా 2,550 కులాలు ఇంతవరకు పార్లమెంటులో అడుగుపెట్టలేదు. తెలంగాణలో 119 ఎమ్మెల్యేలు ఉంటే బిసిలు కేవలం 21 మంది మాత్రమే ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 175 మంది ఎమ్మెల్యేలు ఉండగా బిసిలు కేవలం 42 మంది మాత్రమేఉండటం శోచనీయం. ఇంత తక్కువ ప్రాతినిధ్యం చూస్తే ఇదెలా ప్రజాస్వామ్యమవుతుంది. 56 శాతం జనాభా గల బిసిలకు ప్రాతినిధ్యం ఏదని ప్రశ్నించాల్సిన అవసరం ఉంది. బిసిలు ఓట్లు వేయడానికేనా! అలాంటప్పుడు ఇది ఎట్లా ప్రజాస్వామ్యం అవుతుంది. ఇంత అన్యాయమా! ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారింది. డబ్బుల ప్రభావం ఎన్నికల మీద విపరీతంగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో డబ్బులు లేని




బిసిలు ఎన్నికలలో గెలవలేరు. ప్రజాస్వామ్యం, ధనస్వామ్యంగా మారింది. రానురాను ఎన్నికల ఖర్చు పెద్దఎత్తున పెరుగుతుంది. కొన్ని రాష్ట్రాల్లో ఎంపి ఎన్నికల ఖర్చు అనాది కారణంగా దాదాపు 50 కోట్ల నుండి రూ.100 కోట్ల వరకు ఖర్చుపెడుతున్నారు. ఎమ్మెల్యే ఎన్నికల ఖర్చు రూ.5కోట్ల నుండి రూ. 40కోట్ల వరకు ఖర్చుపెడుతున్నారు. ప్రజాస్వామ్యం ఎలా మనుగడ కొనసాగుతుంది. పేద బిసి కులాల వారు ఇంత పెద్దమొత్తం ఖర్చు ఎలా పెడతారు.ఎలా పోటీ చేస్తారన్న వెయ్యి మిలియన్ డాలర్ల ప్రశ్న. బిసిలకు రిజర్వేషన్లు పెడితే తప్ప బిసిలు ఎన్నికల్లో పోటీ చేయలేరు. ఈ దేశంలోని ప్రతి కులానికి, సామాజిక వర్గానికి వారి వారి జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ రాజకీయ రంగాలలో ప్రాతినిధ్యం కల్పించడం ప్రజాస్వామ్య మౌలిక లక్షణం. బిసిలకు విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించారు. కానీ రాజకీయ రంగంలో బిసిలకు రిజర్వేషన్లు కల్పించలేదు. రాజ్యాంగ రచన సమయంలోనే బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాల్సినప్పటికీ కానీ కల్పించకుండా అన్యాయం చేశారు. 75 సంవత్సరాల కాలంలో 121 సార్లు రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో పెట్టారు కానీ బిసిలకు రాజ్యాధికారంలో వాటా కల్పించడానికి పార్లమెంటులో బిసిబిల్లు పెట్టలేదు. 75 సంవత్సరాల ప్రజాస్వామ్య వ్యవస్థలో దేశంలో అతిపెద్ద జనాభా గల బిసిలకు రాజకీయ రంగంలో 14 శాతం ప్రాతినిధ్యం లేదంటే చట్టసభలలో బిసిలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెట్టవలసిన అవశ్యకతను తెలుపుతుంది. రాజకీయ రిజర్వేషన్లు పెట్టినప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన అర్థం వస్తుంది. ప్రజాస్వామ్యంలో మూడు వ్యవస్థలు కీలకమైనవి. న్యాయవ్యవస్థ, శాసన వ్యవస్థ, ఎగ్జిక్యూటివ్ వ్యవస్థ. ఇందులో అన్ని సామాజిక వర్గాలకు వారి ఎస్సీ,ఎస్టీ, బిసి,మైనార్టీలకు వారి జనాభా ప్రకారం ప్రాతినిధ్యం ఉండడం ప్రజాస్వామ్యంలో అనివార్యమైన పరిణామం. రాజ్యాంగబద్ధమైన బాధ్యత కూడా. ఇలాంటి పరిస్థితులలో పార్లమెంటులో బిసిబిల్లు పెట్టవలసిన సమయం కూడా ఆసన్నమైంది. పార్లమెంటులో బిసిబిల్లు పెట్టి చట్టసభలలో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని, జాతీయ బిసిసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గత 35 సంవత్సరాలుగా రాష్ట్రంలో వేలాది ఉద్యమాలు జరిగాయి. పార్లమెంటు వద్ద ధర్నాలు జరిపి 40 సార్లు ప్రధానమంత్రితో చర్చలు జరిపారు. అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన అగ్రకులాలకు ఒకే రోజులో బిల్లుపెట్టి ఆఘమేఘాల మీద 10 శాతం రిజర్వేషన్లు పెట్టిన కేంద్ర ప్రభుత్వం. ఇక మూడు శాతం వారికి,పది శాతం రిజర్వేషన్లా?కాకా కాలేల్కర్ కమిటీ, మండల్ కమిషన్, వివిధ రాష్ట్రాల్లో ఏర్పాటు చేసిన బిసి కమిషన్లు అన్నీ బిసిలు, ఓబిసిల జనాభా 52-55 శాతంగా నిర్ధారించాయి. చట్టప్రకారం జనాభా లెక్కల్లో ఎస్సీ,ఎస్టీ వివరాలు సేకరిస్తున్నారు. అందులో నిర్ధారించిన వారి జనాభాకు అనుగుణంగా వరుసగా 15 శాతం, 7.5 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సమూహంలో వీళ్లను మినహాయించారు. అంటే 55+15+7.5 కలిపితే 77.5 శాతం. మిగిలిన 22.5 వారికి 10 శాతం రిజర్వేషను కల్పిస్తూ ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. ఈ 22.5 శాతంలో 15 శాతం ముస్లింలు ఉన్నారు. ఈ 15 శాతం ముస్లింలలో 2019 నుండి ఇప్పటివరకు 0.5 శాతం మంది కూడా విద్యా, ఉద్యోగావకాశాలు పొందలేకపోయారు. ఈ ఏడున్నర శాతం ఈడబ్ల్యుఎస్ వర్గాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారు అంటే 8లక్షల లోపు ఆదాయం ఉన్నవాళ్లు రెండున్నర శాతానికి మించి ఉండరు. దీనివల్ల తేలేదేమిటంటే మూడుశాతం వారికి పదిశాతం రిజర్వేషన్లు దోచిపెట్టడమే. కానీ బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్లు పెట్టాలని 35 సంవత్సరాలుగా పోరాడుతున్నా ఇంతవరకు కేంద్రప్రభుత్వం పట్టించుకోవడం లేదు. బిసిలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండా ఇంకా వారి సంక్షేమ పథకాలచుట్టే తిప్పడం పాలకుల అవకాశవాదానికి పరాకాష్ఠ. విద్యా, ఉద్యోగ, రాజకీయ, పారిశ్రామికి, ఆర్థిక రంగాల్లో దేశం రాకెట్ కంటే వేగంగా దూసుకుపోతున్నా, కొన్ని కులాలకు మాత్రం తాబేలు కంటే మెల్లగా తమ జాతి పయనాన్ని కొనసాగించడం పాలకుల ద్వంద్వవైఖరికి నిలువెత్తు నిదర్శనం. ప్రజాస్వామ్యంలో అన్నివర్గాల ప్రజలకు అన్ని రంగాలలో ప్రాతినిధ్యం ఉండాలి. కానీ మన భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో మెజారిటీ ప్రజలైన బిసిలకు రాజకీయ పాలన, విద్యా, ఉద్యోగ రంగాలలో ప్రాతినిధ్యం లేకపోవడానికి కారణాలను లోతుగా పరిశీలించవలసిన అవసరం ఉంది. లేనిపక్షంలో భవిష్యత్‌లో రాబోయే బిసి విప్లవానికి అగ్రకుల పాలకులు, ప్రభుత్వాలు ఆహుతి కాకతప్పదు. ●



## హిమాచల్ సిఎంగా సుఖ్వీందర్ సుఖు

**సిమ్లా, డిసెంబరు 10:** హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడుగా పని చేస్తున్న సుఖ్వీందర్‌సింగ్ సుఖును రాష్ట్ర ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎంపిక చేసారు. 58ఏళ్ల సుఖు హమీర్‌పూర్‌జిల్లాలోని నాదౌన్ నియోజకవర్గంనుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రెండురోజులపాటు రాష్ట్ర రాజధానిలో నడిచిన హైడ్రామాకు పరిశీలకులు తెరదించారు. రాయల్‌కుటుంబానికి చెందిన మాజీ సిఎం వీరభద్రసింగ్ సతీమణి ప్రతిభాదేవిసింగ్, ఆమెకుమారుడు విక్రమాదిత్యసింగ్‌లు గట్టిపోటీ ఇచ్చినప్పటికీ హైకమాండ్ సుఖువైపే మొగ్గు చూపించింది. పరిశీలకులు బసచేసిన హోటల్ ఎదుట రెండు వర్గాలు భారీ బలప్రదర్శనలకు దిగినప్పటికీ హైకమాండ్ రాష్ట్ర పరిస్థితులను పరిగణనలోనికి తీసుకుని సుఖునే ఎంపికచేసింది. విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యుఐనుంచి అంచలంచెలుగా ఎదిగిన సుఖు ప్రస్తుతం కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్‌గా కొనసాగుతున్నారు. న్యాయవిద్యలో పట్టభద్రుడయిన సుఖ్వీందర్ పూర్తికాలం కాంగ్రెస్ రాజకీయాల్లోనే కొనసాగారు. హిమాచల్‌ప్రదేశ్ యూనివర్సిటీలో ప్రముఖ కార్యకర్తగా కూడా పనిచేసారు. 1980లో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర యూనిట్‌కు నియమితులయ్యారు. రాష్ట్రయూత్‌కాంగ్రెస్‌కు 2000వ సంవత్సరంలో ప్రాతినిధ్యం వహించారు. ఇతర జిల్లాలనుంచే వచ్చినప్పటికీ సిమ్లా మున్సిపల్ ఎన్నికల్లో రెండుసార్లు గెలిచారు. 2008లో రాష్ట్ర యూనిట్ కార్యదర్శిగా పనిచేసారు. తర్వాత 2019లో కుల్దీప్ రాథోర్‌నుంచి రాష్ట్రచీఫ్ పగ్గాలు చేపట్టారు. ఆయనకు వీరభద్రసింగ్‌తో ఎప్పుడూ సంబంధాలు సక్రమంగా లేవు. ఆయన్నుంచే పిసిసి చీఫ్ పదవిని హైకమాండ్ వీరభద్రసింగ్ సతీమణి ప్రతిభాసింగ్‌కు అప్పగించింది. ఎన్నికైన ఎమ్మెల్యేలతో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ హైకమాండ్‌కే పార్టీ శాసనసభాపక్ష నేత ఎంపిక బాధ్యతలను అప్పగిస్తూ తీర్మానించారు. అసెంబ్లీ 68 స్థానాల్లో 40గెలుచుకున్న కాంగ్రెస్ రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపడుతోంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 210, ఒకరు మృతి

### దేశంలో మొత్తం బాధితులు 4,46,74,649

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబరు 10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 210 కేసులు నమోదయ్యాయి. మృతులసంఖ్య లేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తంబాధితుల సంఖ్య 4,46,74,649కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తంబాధితుల్లో ఇప్పటి వరకు 4,41, 39,948 మంది కోలుకోగా 4047 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,654కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,36,125కి చేరగా,79,87,486 మంది వరకు కోలుకున్నారు.1,48,407మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,27,053కి చేరింది.అందులో 67,54,079మంది కోలుకున్నారు.71,521మంది మరణించారు.కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,71,513కి చేరింది. అందులో 40,29,708మంది కోలుకున్నారు.40,306మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,247కి చేరింది.అందులో 35,56.121 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## ఉగ్రవాదుల ఇళ్లపై బుల్డోజర్ కవాతు షురూ!

**శ్రీనగర్, డిసెంబరు 10:** జమ్ముకాశ్మీర్‌లో బుల్డోజర్ కవాతును భద్రతా బలగాలుప్రారంభించాయి. కాశ్మీర్‌లో పుల్వామా ఘటననిందితుడి ఇంటిని నాశనంచేసారు. ఉగ్రవాదసంస్థలపై కఠిన చర్యలుచేపట్టిన కేంద్రం శనివారం ఈకూల్చివేతలు ప్రారంభించింది. అయితే ఈ ఇంట్లో ఉండే ఉగ్రవాది పాక్ ఆక్రమిత కాశ్మీర్‌కు పరారయ్యాడు. ఆ ఇంట్లో ప్రస్తుతం ఎవరూ ఉండటంలేదు. పుల్వామా జిల్లాలోని రాజౌరిలో పాకిస్తాన్ జైషే మహ్మద్‌కు చెందిన ఉగ్రవాది ఆషిక్ నెన్‌గ్రూ ఇంటిని ప్రభుత్వం బుల్డోజర్‌తో ధ్వంసంచేసింది. ఆషిక్‌నెన్‌గ్రూ పుల్వామా ఘటనలో నిందితుడిగా ఉన్నాడు. గతంలో ఓ టెన్నల్‌ద్వారా



పాకిస్థాన్‌కు పారిపోయిన ఆషిక్ పికెలో ఉంటూ భారత భూభాగంపై ఉగ్రదాడులకు ప్లాన్‌చేస్తున్నాడు. స్థలాన్ని అక్రమంగా ఆక్రమించి ఇంటిని కట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. పుల్వామా ఘటనతోనేకాకుండా అనేక ఉగ్రదాడుల్లో ఆషిక్ పాల్గొన్నట్లు కేంద్ర ప్రభుత్వ విచారణసంస్థలు పేర్కొంటున్నాయి. భారత సర్కారుజారీచేసిన ఉగ్రవాదజాబితాలో నెన్‌గ్రూకూడా చేర్చారు. ఆషిక్ ఇల్లు కూల్చివేత చర్యతో టెర్రరిస్టులు వారికి సహాయపడేవారికి ప్రభుత్వం స్పష్టమైన సందేశాన్ని ఇవ్వాలని భావించింది. ఉగ్రవాదవర్గాలకు ఆశ్రయం కల్పించినా సాయపడినా ఇలాంటి కఠినమైన పరిణామాలు ఎదుర్కొనాల్సి ఉంటుందని ప్రభుత్వం హెచ్చరించినట్లయ్యింది.

## కొడుకు చేతిలో హత్యకు గురైన బాలివుడ్‌నటి



**ముంబయి:** ఆస్తుల తగాదాలు రక్త సంబంధీకులను సైతం మట్టుబెడతాయని దానికి ముంబైలో జరిగిన హత్య ఒక ఉదంతం. ప్రముఖ సీనియర్‌నటి వీణాకపూర్(74)ను ఆమె కుమారుడే దారుణంగా హత్యచేసాడు. ఈ సమాచారం తెలుసుకున్న బాలివుడ్ వర్గాలు నిర్ఘాంతపోయాయి. వీణాకపూర్‌కు ఇద్దరు కొడుకులు వారిలో ఒకడు సచిన్ ఆమెను ఆస్తికోసం చంపేసాడు. వీణాకపూర్ మరో కొడుకు అమెరికాలో ఉంటాడు. ఆతనికి అనుమానం రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేసాడు. పోలీసులు కూపీ లాగడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. వీణాకపూర్, సచిన్‌మధ్య ఆస్తి గొడవలు జరిగాయి. సహనం కోల్పోయిన సచిన్ తల్లిని బేస్‌బాల్ బ్యాట్‌తో కొట్టి చంపేశాడు. ఈ సంఘటనలో ఆతనికి లాలేకూరోర్ మండల్‌కూడా సాయంచేసాడు. పోలీసుల విచారణలో సచిన్ తన నేరాన్ని అంగీకరించాడు. డబ్బుకోసం కన్నతల్లినే దారుణంగా హత్యచేసిన కొడుకు ఘాతుకాన్ని బాలివుడ్‌వర్గాలు తీవ్రవిచారం వ్యక్తంచేసి మృతికిసంతాపం ప్రకటించాయి.

## బిఎస్ఎఫ్ పాక్‌రేంజర్ల మధ్య సరిహద్దుల్లో కాల్పులు



**జైపూర్, డిసెంబరు 10:** రాజస్థాన్‌లోని పాకిస్థాన్ సరిహద్దు వెంబడి ఇరుపక్షాల సైనికుల మధ్య కాల్పులు జరిగాయి. రాజస్థాన్‌లోని గంగానగర్ జిల్లాలోని అనూప్ ఘర్‌సెక్టార్‌వద్ద ఈసంఘటన జరిగినట్లు సమాచారం. సరిహద్దు భద్రతాదళం, పాక్ రేంజర్ల మధ్య అంతర్జాతీయ సరిహద్దుల్లో కాల్పులు జరిగినట్లు బిఎస్ఎఫ్ ప్రకటించింది. సరిహద్దుల్లో భారత్‌పాకిస్థాన్ రాజస్థాన్ సరిహద్దువద్ద మొదటిసారి కాల్పులు సంఘటన చోటుచేసుకుంది. అయితే ఈ సంఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తేలింది. అయితే ఉద్రిక్తతలను సడలించేందుకుగాను బిఎస్ఎఫ్ ఒక సమావేశం నిర్వహించేందుకు నిర్ణయించింది. శనివారం ఈ సమావేశానికి వారినికూడా ఆహ్వానించింది. అనూప్ ఘర్ సెక్టార్‌లోనే ఈ భేటీ నిర్వహించి ఇరుపక్షాలపరిస్థితులపై పరస్పరం చర్చించాలనినిర్ణయించింది. మొదట పాకిస్థాన్‌వైపునుంచి కాల్పులుప్రారంభం అయ్యాయని స్థానికులు చెప్పారు. దీనితో బిఎస్ఎఫ్ జవాన్లు ప్రతిఘటనపరంగా కాల్పులుజరిపారు. గుజరాత్, పంజాబ్, జమ్ము ప్రాంతాల్లోని అంతర్జాతీయ సరిహద్దు ఉంది. అయితే రాజస్థాన్ సరిహద్దు వెంబడి ఇలా ఎదురు కాల్పులు జరగడం చాలా కాలం తర్వాత ఈవారంలోనే జరిగింది. మరింత సమాచారం కోరుతున్నట్లు బిఎస్ఎఫ్ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు.

# ఒక్కొక్కరికీ పదికోట్లు ఎరవేస్తున్న బిజెపి


## ఆమ్ ఆద్మీ మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకుల ధ్వజం




**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ఢిల్లీమున్సిపల్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీ అఖండమెజార్టీతో గెలుపొందడంతో కేంద్రంలోని బిజెపి అప్పుడే కొనుగోళ్ల కార్యక్రమాన్ని మొదలుపెట్టిందని ఆప్ నాయకులు ఆరోపించారు. బిజెపి తన చెత్తరాజకీయాలను ముమ్మరంచేస్తోందని దుయ్యబట్టారు. ఆప్ కౌన్సిలర్లు డా.రోనాక్షి శర్మ, అరుణ్ నవారియా,జ్యోతిరాణి, సీనియర్ ఆప్ నేత రాజ్యసభ సభ్యుడు సంజయ్‌సింగ్‌లు మీడియాతో మాట్లాడుతూ మెజార్టీ మార్కుకు 30 సీట్లు తక్కువ వచ్చిన బిజెపి ఇపుడు ఆసీట్లను ఆప్ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసి తమవైపునకు తిప్పుకోవాలని చూస్తోందని ఆరోపించారు. గత ఎన్నికలకంటే సుమారు 80 స్థానాలు నష్టపోయినా ఆ పార్టీకి ఇప్పటికీ బుద్ధిరాలేదని వారు దుయ్యబట్టారు. ఎమ్మెల్యేలను కొనుగోళ్లు చేసినట్లు ఇపుడు ఢిల్లీలో కూడా ప్రారంభించిందని ఆరోపించారు. మహారాష్ట్ర, అరుణాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, గోవా, గుజరాత్‌లలో అమలుచేసిన వ్యవహారాలను ఇక్కడ కూడా అమలుచేసేందుకు నిర్ణయించిందని అది ఎంతమాత్రం వీలుకాదని గుర్తుంచుకోవాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని భావించేవారిని, ప్రజల తీర్పును అవమానించేవారిని సొమ్ములతో కొను గోలు చేయాలనుకునే వారిని అరెస్టుచేయాలని ఢిల్లీపోలీస్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేసారు. 30సీట్లు తక్కువ వచ్చినా మేయర్‌పీఠం మాదేనని చెప్పడం బిజెపి సిగ్గులేని తనానికి నిదర్శనమన్నారు. యోగేంద్ర చందోలియా అనే వ్యక్తి శర్మకు ఫోన్‌చేసి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఆదేశ్‌కుమార్ గుప్తా మీతో మాట్లాడ తారని, బిజెపి లోకి వచ్చేవారికోసం వందకోట్లు కేటాయించామని చెప్పారని కేవలం పదిమంది కౌన్సిలర్లను కొనుగోలుచేసేందుకేనని ఈ భారతీయ ఖోఖా పార్టీ ఒక్కొక్క కౌన్సిలర్‌కు పదికోట్లు చొప్పున కేటాయించిందని అన్నారు. తనకు మద్దతిచ్చిన వారిని, తనతో కలిసి పనిచేసినవారిని ఇపుడు వేదిస్తున్నారని, వారు వారి ఇళ్లకు వెళ్లి అసభ్యంగా తిడుతున్నారని ఆరోపించారు. తీవ్రపరిణామాలుంటాయని హెచ్చరిస్తున్నారని, ప్రమాణస్వీకారంముందే నిన్నుచంపేస్తామని హెచ్చరిస్తున్నారని చెప్పారు.

జ్యోతిరాణి భర్త మాట్లాడుతూ రోడ్డుపైనే తనను ఒక వ్యక్తి పట్టుకుని మీకు ఆఫర్ ఇస్తున్నామని, క్రాస్‌ఓటిచేస్తే 50 లక్షలు ముడ తాయని చెప్పాడని అయితే తాను తిరస్కరించారని, ఎవ్వరికీ తెలియకుండా క్రాస్ చేయకపోతే తీవ్ర పరిణామాలుంటాయన్నారు. ఆమ్ ఆద్మీపార్టీ నేతలు మాట్లాడుతూ ఇపుడు ఢిల్లీలో బిజెపి ఆపరేషన్ లోటస్ చేపట్టిందని ధ్వజమెత్తుతుంటే బిజెపి కూడా ఇపుడు ఆప్ ఆపరేషన్ ఝాడూ నిర్వహిస్తోందని ప్రత్యారోపణలు చేసింది.

## జి-20 ప్రెసిడెన్సీ భారత్‌కు గర్వకారణం: రాజస్థాన్ సిఎం అశోక్‌గెహ్లాట్



**జైపూర్, డిసెంబరు 10:** జి-20 సదస్సుకు అధ్యక్షత వహించే అవకాశం భారత్ కు దక్కడం మన దేశానికి ఎంతో గర్వకారణమని రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్ అన్నారు. మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుంచి పాలించిన ప్రధానమంత్రులందరు దేశాభివృద్ధికి అందించిన సహకారం, అవిరళ కృషి వల్లనే ఈ అవకాశం దక్కిందని ఆయన అన్నారు. స్వాతంత్ర్యం సాధించినప్పటి నుంచి ప్రధానమంత్రులుగా విధులు నిర్వర్తించిన, ఇప్పటి వరకు దేశానికి చేసిన సేవలందించిన వారి సహకారం వల్లే భారత్‌కు జి-20 సదస్సుకు అధ్యక్షత వహించే సదవకాశం వచ్చిందని గెహ్లాట్ అన్నారు. దేశానికి స్వాతం త్ర్యం వచ్చిన తర్వాత.. దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రపంచ సంక్షేమం కాంక్షించి పంచశీల సూత్రాలు, అలీన ఉద్యమం వంటి ఆలోచనలు చేయడం ద్వారా స్ఫూర్తిచ్చారని ఆయన అన్నారు. న్యూఢిల్లీలో 1983లో జరిగిన అలీనోద్యమ (నామ్) సదస్సుకు భారత్ ఆతిథ్యమిచ్చిన సంగతి విదితమే. జి-20 సభ్య దేశాలన్నీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, జనాభాలో ప్రధాన వాటా కలిగి ఉన్నాయని రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత దేశం జి-20 సదస్సుకు ఆతిథ్యమిస్తూ అధ్యక్ష స్థానంలో ఉండడం ద్వారా మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ స్థాయిలో చాటిచెప్పే, ప్రదర్శించేందుకు జి-20 సదస్సు ఓ గొప్ప వేదికలా ఉపయోగించుకోవచ్చన్నారు. జి-20 సదస్సు ఈసారి ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన జరుగుతున్న నేపథ్యంలో రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్ తన నివాసం నుంచి విడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. మన దేశంలో నిర్వహిస్తున్న జి-20 సదస్సు సందర్భంగా భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు ప్రపంచంలో చెరగని ముద్ర వేస్తాయని, రాబోయే దశాబ్దం భారత్ దశాబ్దంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో నిర్వహించిన జి-20 సన్నాహక సమావేశంలో అనుసరించాల్సిన కార్యక్రమాలపై ప్రధానమంత్రి ఈ విడియో కాన్ఫరెన్స్‌లో మార్గనిర్దేశాలు జారీ చేశారు. ఉదయ్‌పూర్‌లో నిర్వహించిన జి-20 సన్నాహక సదస్సు సందర్భంగా రాజస్థాన్ ప్రభుత్వం కల్పించిన ఏర్పాట్లకు, ఆతిథ్యానికి, స్థానిక వంటకాలు సిద్ధం చేసినందుకు, ప్రతినిధులకు సంప్రదాయ రాజస్థానీ పద్ధతుల్లో స్వాగతాలు పలికినందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ విడియో కాన్ఫరెన్స్‌లో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు రాజస్థాన్‌లో ఉపయోగంలో ఉన్న డిజిటల్ లావాదేవీలు అద్భుతమని ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి రాజస్థాన్ గవర్నర్ కల్‌రాజ్‌మిశ్రా, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్, వివిధ రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లు హాజరయ్యారు.

# సీమాంతర ఉగ్రవాదాన్ని నిరోధించేవరకూ నో క్రికెట్

## పాకిస్థాన్ వర్సెస్ భారత్‌మ్యాచ్‌లపై కేంద్ర మంత్రి జైశంకర్



**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** వచ్చే ఏడాది పాకిస్థాన్‌లో జరగనున్న ఆసియా కప్‌పై వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. పాక్‌లో భారత్ పర్యటించేది లేదని ఇప్పటికే బిసిసిఐ కార్యదర్శి జైషా చెప్పిన నేపథ్యంలో ఇరుదేశాల బోర్డుల మధ్య తీవ్ర మాటల యుద్ధం నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఇదే అంశంపై భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్‌జైశంకర్ కూడా స్పందించారు. సీమాంతర ఉగ్రవాదాన్ని నిరోధించేవరకు భారత్,పాక్ మధ్య ఎలాంటి క్రికెట్ సంబంధాలు ఉండబోవని స్పష్టం చేశారు. ఓ మీడియా సంస్థ నిర్వహించిన చర్చా వేదికలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. టోర్నమెంట్లు వస్తూనే ఉంటాయి. అయితే ప్రభుత్వ విధానాలు, వైఖరి ఏంటో మీరు తెలుసుకోవాలి. భవిష్యత్‌లో ఏం జరుగుతుందో చూద్దాం. ఇదో క్లిష్టమైన సమస్య. మీతలపై గన్ పెడితే మీరు నాతో మాట్లాడుతారా? మీ పొరుగువారు బహిరంగంగా ఉగ్రవాదానికి సహాయం అందిస్తుంటే అక్కడ నాయకులు ఎవరు? క్యాంపులు ఎక్కడ ఉన్నాయనే దానిలో రహస్యమేముంటుంది. సీమాంతర ఉగ్రవాదమనేది సాధారణ విషయమని మనం ఎప్పుడూ అనుకోకూడదు. పొరుగు దేశాలపైనే ఉగ్రవాదుల్ని ప్రోత్సహించే ఘటనలు ప్రపంచంలో మరెక్కడైనా ఉన్నాయా? అలాంటిది ఎక్కడా లేదు. కాబట్టి ఇది అత్యంత సాధారణమైనది అని జైశంకర్ అన్నారు. ఇక క్రికెట్ గురించి మాట్లాడుతూ క్రికెట్ విషయంలో మా వైఖరేంటో మీకు తెలుసు. ఉగ్రవాదాన్ని ఓ దేశం ప్రోత్సహిస్తుంటే దాన్ని మనం అంగీకరించకూడదు. మేం దీనిపై చర్యలు తీసుకోకపోతే ఇది అలాగే కొనసాగుతుంది. కాబట్టి పాక్‌పై ప్రపంచ ఒత్తిడి ఉండాలి. ఉగ్రదాడుల బాధితులు తమ స్వరం వినిపించకపోతే పాక్‌పై ఆ ఒత్తిడి రాదు. ఆ దేశంపై ఒత్తిడి తీసుకువచ్చే విషయంలో మేం నాయకత్వం వహిస్తాం. ఎందుకంటే ఉగ్రవాదం వల్ల మనం ఎంతగానో నష్టపోయాం అని జైశంకర్ అన్నారు. జైశంకర్ తాజా వ్యాఖ్యలను పరిశీలిస్తే బిసిసిఐ, భారత ప్రభుత్వం ఈ విషయంలో ఒకే వైఖరితో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో వచ్చే ఏడాది పాక్‌లో భారత్ పర్యటించడం సాధ్యం కాకపోవచ్చు. ఇక వచ్చే ఆసియాకప్‌లో భారత్ పాక్‌లో పర్యటించకపోతే తాము కూడా భారత్‌లో జరిగే వన్డే ప్రపంచకప్ టూర్‌కు రాబోమని పిసిబి చీఫ్ రమీజ్ రాజా ఇప్పటికే హెచ్చరించిన విషయం తెలిసిందే.

# తైవాన్‌కు 10 బిలియన్ డాలర్ల అమెరికా సైనిక సాయం



**వాషింగ్టన్, డిసెంబరు 10:** చైనా, తైవాన్‌ల మధ్య వివాదం కొనసాగుతోన్న వేళ ఆ ద్వీప దేశానికి అమెరికా భారీ సైనిక సహాయ నిధిని ప్రకటించింది. అగ్రరాజ్య ప్రతినిధుల సభ తాజాగా ఆమోదించిన రక్షణ వ్యయ బిల్లులో దీన్ని పొందుపరిచింది. ఇందులో భాగంగా తైవాన్‌కు అమెరికా నుంచి 10 బిలియన్ డాలర్ల వరకు సైనిక సాయం అందనుంది. 2023 నుంచి 2027 వరకు ఏడాదికి రెండు బిలియన్ డాలర్ల చొప్పున ఈ మొత్తాన్ని మంజూరు చేయనుంది. సెనేట్ ఆమోదం, దేశ అధ్యక్షుడు జో బైడెన్ సంతకంతో ఈ బిల్లు జాతీయ రక్షణ అధికార చట్టంగా రూపొందుతుంది. తైవాన్‌కు అమెరికా తన ఆయుధ నిల్వల నుంచి ఏడాదికి ఒక బిలియన్ డాలర్ల విలువైన రక్షణ సామగ్రి అంతజేత లేదా సైనిక శిక్షణ వంటి సేవలను సమకూర్చేందుకు ఈ చట్టం అధికారం కల్పిస్తుంది. ఫారిన్ మిలిటరీ సేల్స్ ప్రోగ్రాం కింద ఈ తోడ్పాటు అందించనుంది. తైవాన్‌తో అమెరికా రక్షణ భాగస్వామ్యాన్ని ఈ నిర్ణయాలు గణనీయంగా మెరుగుపరుస్తాయని ఫారిన్ రిలేషన్స్ కమిటీ ఛైర్మన్ సెనేటర్ బాబ్ మెనెండెజ్ బిల్లు ఆమోదానికి ముందు ఒక ప్రకటలో తెలిపారు. మరోవైపు తైవాన్‌కు సైనిక సాయం అందించాలనే అమెరికా నిర్ణయంపై చైనా తీవ్రనిరసనవ్యక్తం చేసింది. చైనా విదేశాంగ అధికార ప్రతినిధి మావో నింగ్ విలేకరులతో మాట్లాడుతూ ఎన్డీఎఎ పేరిట చైనా వ్యతిరేక నిర్ణయాలను ఆమోదించడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఇదిలా ఉండగా తైవాన్ తమ భూభాగమే అని డ్రాగన్ పేర్కొంటోన్న విషయం తెలిసిందే. మరోవైపు తైవాన్ దీన్ని తోసిపుచ్చుతూ వస్తోంది. ఈ విషయంపై ఇరుదేశాలమధ్య వివాదం కొనసాగుతోంది. మరోవైపు ఏమైనా సమస్యలు తలెత్తితే తైవాన్‌కు అండగా నిలుస్తామంటూ అమెరికా పలు సందర్భాల్లో ప్రకటనలు చేసింది. ఈ క్రమంలోనే తాజాగా సైనిక గ్రాంట్‌ను ప్రకటించింది.

## ప్రధానిగా మోడీ వచ్చాక రెట్టింపైన విమానాశ్రయాలు: 8యేళ్లలో 140కి పెరిగిన ఎయిర్‌పోర్టులు



**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ప్రధాని నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చాక దేశంలో కార్యకలాపాలు సాగిస్తున్న విమానాశ్రయాల సంఖ్య దాదాపు రెట్టింపయిందని అధికార వర్గాలు తెలిపాయి. 2014లో 74గా ఉన్న విమానాశ్రయాల సంఖ్య 8 ఏళ్లలో 140 కి పెరిగిందని పేర్కొన్నాయి. రాబోయే అయిదేళ్లలో ఈ సంఖ్యను 220కి పెంచాలని ప్రభుత్వం భావిస్తోందని పేర్కొన్నాయి. గోవాలో మోపా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం ప్రారంభించనున్నారు. దీని ద్వారా గోవాలో రెండో విమానాశ్రయం అందుబాటులోకి రానుంది. దీనివల్ల గోవాకు కనెక్టివిటీ మరింత పెరుగుతుంది. దేశంలో ప్రాంతాల మధ్య కనెక్టివిటీని పెంచేందుకు ప్రధాని మోడీ కృతనిశ్చయంతో ఉన్నారని ఇందులో భాగంగానే ఈ మధ్య విమానాశ్రయాల శంకుస్థాపనలు చేయడంతోపాటు వరుస ప్రారంభోత్సవాలు చేస్తున్నారని అధికార వర్గాలు తెలిపాయి. ఈ ఏడాది నవంబర్‌లో అరుణాచల్ ప్రదేశ్‌లోని దొన్యి పోలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని జులైలో దేవ్‌గఢ్ విమానాశ్రయాన్ని మోడీ ప్రారంభించారు. అలాగే గతేడాది ఉత్తర్‌ప్రదేశ్‌లోని జవార్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయానికి శంకుస్థాపన్ చేశారు. ఆదివారం ప్రారంభించబోయే విమానాశ్రయానికి సైతం ప్రధాని మోడీ 2016 నవంబర్‌లో శంకుస్థాపన్ చేశారని అధికారులు తెలిపారు. గోవాలో ప్రస్తుతం డబోలిమ్‌లో ఒక ఎయిర్‌పోర్టు ఉంది. దానికి అదనంగా మోపాలో మరిన్ని అధునాతన సదుపాయాలతో విమానాశ్రయం అందుబాటులోకి రాబోతోంది. మోపా ఎయిర్‌పోర్టులో రాత్రివేళ పార్కింగ్ సదుపాయం, కార్గో టర్మినల్ సదుపాయం ఉన్నాయి.

## ధర అమూల్యం..పైనాపిల్‌కోసం బయ్యర్ల క్యూ: ఒక్కో పండు రూ.లక్ష పైమాటే!



**న్యూఢిల్లీ, డిసెంబరు10:** పైనాపిల్ విటమిన్ సి ఎక్కువగా లభించే పండు. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లతో పాటు మాంగనీస్, పొటాషియం లాంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. తక్కువ ధరకే దొరకడంతోపాటు పోషకాలు ఎక్కువగా ఉండటంతో వైద్యులు కూడా దీనిని సూచిస్తుంటారు. కానీ, ఇంగ్లాండ్‌లో లభ్యమయ్యే హెలిగాన్ పైనాపిల్ ధర వింటే మాత్రం నోరెళ్లబెట్టాల్సిందే. ఎందుకంటే ఒక్కో పండు అక్షరాల రూ.లక్ష. ప్రపంచంలో ఇదే అత్యంత ఖరీదైన పైనాపిల్ అట. ధర ఎక్కువగా ఉన్నా దీనిని కొనుగోలు చేసేందుకు పోటీపడుతన్నారట. ఈ పంట చేతికొచ్చేందుకు దాదాపు రెండు నుంచి మూడేళ్లు పడుతుందని హెలిగాన్ గార్డెన్ నిర్వాహకులు వెల్లడించారు. అందుకేఇంత ధరేమో. తొలిసారిగా దీనిని 1819లో బ్రిటన్‌కు తీసుకొచ్చారు. అయితే అక్కడి వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చెక్కతో చేసిన పెద్ద పెద్ద కుండీలు ఏర్పాటు చేసి అందులో సేంద్రీయ ఎరువులు నింపి, తగినంత ఉష్ణోగ్రత ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. దీంతో సాగుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ పైనాపిల్ సాగుకు చాలా మంది కూలీలు కావాలి. చిన్న పిల్లలను పెంచినంతలా వీటిపై శ్రద్ధ చూపాలి. దీనికి తోడు రవాణా ఖర్చులు, స్టోరేజి ఇలా అన్ని లెక్కవేస్తే కనీసం రూ.లక్ష రూపాయలు అమ్మనిదే గిట్టుబాటు కావడం లేదు అని హెలిగాన్ నిర్వాహకులు తెలిపారు.

ఈ హెలిగాన్ పైనాపిల్‌ను దివంగత ఎలి జబెత్ 2కి బహుమతిగా కూడా ఇచ్చారట. ప్రస్తుతం రూ.1లక్షకు విక్రయిస్తున్నామని ఒకవేళ వేలం పెడితే రూ.10 లక్షల వరకు ధర పలకవచ్చని గార్డెన్ నిర్వాహకులు అంటున్నారు.




## పంజాబ్,పాక్ సరిహద్దుల్లో పోలీస్‌స్టేషన్‌పై దాడి

**ఛండీఘర్,డిసెంబరు 10:** పంజాబ్‌లోని భారత్‌పాక్ సరిహద్దుల్లో ఉగ్ర కలకలం రేగింది. సరిహద్దు జిల్లా తరన్‌తరన్‌లోని ఒక పోలీస్ స్టేషన్‌పై అర్ధరాత్రి దాడిజరిగింది. గుర్తు తెలీని వ్యక్తులు రాకెట్ లాంచర్ సాయంతో గ్రనేడ్‌తో దాడిచేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సంఘటన వెనుక ఉగ్రవాదుల హస్తం ఉండి ఉంటుందన్న అనుమానాలున్నాయి. తరన్ తరన్‌లోని సర్హాలీపోలీస్‌స్టేషన్‌పై ఈ దాడిజరిగింది. ఘటన సమయంలో పోలీస్‌స్టేషన్‌లో కొంతమంది సిబ్బంది ఉన్నారు. హైవేనుంచి ఈ రాకెట్‌ప్రొపెల్లడ్ గ్రనేడ్ ఉపయోగించారు. ఈగ్రనేడ్‌పేలకపోవడంతో ఎవరికీ ఎలాంటి హాని జరగలేదు. లాంచర్‌కారణంగా పోలీస్ స్టేషన్ స్వల్పంగా ధ్వంసం అయింది. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ దాడికి తామే కారణమని ఖలిస్థానీ ఉగ్రముఠా ఒకటి ప్రకటించింది. అయితే సెక్యూరిటీ ఏజెన్సీలు మాత్రం ధృవీకరించడంలేదు. దీనివెనుక సీమాంతర ఉగ్రవాదుల హస్తం ఉండవచ్చని అనుమానం. స్థానిక గ్యాంగ్‌స్టర్లు, ఉగ్రముఠాలతోకలిసి ఈ దాడికి యత్నించి ఉండవచ్చని నిఘా వర్గాలు అనుమానం వ్యక్తంచేస్తున్నాయి. సర్హాలీప్రాంతంలో ఖలిస్థానీ ఉగ్రవాది హర్వీందర్‌సింగ్ రిండా స్వస్థలం. ఇటీవల పాకిస్థాన్‌లో మృతిచెందినట్లు వార్తలు వస్తున్నా ఖచ్చితమైన ఆధారాల్లేవు. రిండా భారత్‌లోని పలు ఉగ్రకేసుల్లో నిందితుడుగా ఉన్నాడు. ఈ ఏడాదిమేనెలలో ఇదే తరహాలో పంజాబ్‌పోలీస్ ఇంటెలిజెన్స్ విభాగంప్రధాన కార్యాలయంపై జరిగిన రాకెట్‌ప్రొఫెల్లర్‌గ్రనేడ్ దాడిలో ఈయనహస్తం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. తాజా ఘటనపై పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ దాడినేపథ్యంలో రాష్ట్రంలోని ఆప్ సర్కారుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



## నలుగురు ఉగ్రవాదులకోసం ఎన్ఐఎ కాశ్మీర్‌లో పోస్టర్లు

**శ్రీనగర్, డిసెంబరు 10:** జమ్ముకాశ్మీర్‌లో నలుగురు ఉగ్రవాదుల ఆచూకీని కనిపెట్టేందుకు ఎన్ఐఎ అధికారులు పోస్టర్లు వేసారు. దిరెసిస్టెంట్‌ఫ్రంట్ పేరిట ఉన్న సంస్థ లష్కరేతాయిబా పరిధిలోపనిచేస్తోందని అధికారులు శనివారం ప్రకటించారు. నలుగురిలో ఇద్దరు పాకిస్థానీయులు కూడా ఉన్నారని వీరంతా కూడా ఎన్ఐఎ వాంటెడ్ ఉగ్రవాదులుగా చెప్పారు. యువతను విప్లవభావాలవైపు నడిపించి ఈనలుగురు ఉగ్రవాదులు ఒక్కొక్కరిపైనా పదిలక్షలరూపాయలు చొప్పున రివార్డును కూడా ఎన్ఐఎ ప్రకటించింది. ఈ నలుగురి ఆధ్వర్యంలో పాక్ స్థావరంగాపనిచేస్తున్న లష్కరేతాయిబా యువతను విప్లవభావాలవైపు రెచ్చగొట్టి రాష్ట్రంలో విధ్వంసక కార్యకలాపాలుచేపట్టేవిధంగా వారిని ప్రోత్సహిస్తోందని ఎన్ఐఎ వెల్లడించింది. అంతేకాకుండా వారి ఆచూకీ తెలిసినవారికి నగదు రివార్డును కూడా ప్రకటించింది. అలాగే వారి వివరాలతోకూడిన పోస్టర్లు కూడా ఇపుడు జమ్ముకాశ్మీర్‌లో వెలిసాయి. పాకిస్థాన్ జాతీయుడు సలీమ్ రెహమాని అలియాస్ అబూ సాద్ నవాబ్‌షా, సింధ్ ప్రాంతానికి చెందినవాడుగా చెపుతున్నారు. సైఫుల్లా సాజ్జిద్‌జాట్ కసౌర్‌ప్రాంతంలోని షంగమంగా ప్రాంతానికి చెందినవాడు. వీరిద్దరితోపాటు శ్రీనగర్‌కు చెందిన సజ్జద్‌గుల్, రెద్వాని పాయీన్‌కు చెందిన బాసిత్ అహ్మద్‌లను ఉగ్రవాదులుగా ఎన్ఐఎ ప్రకటించింది. ఆచూకీ తెలిసినవారు తమసంస్థ ఇమెయిల్‌కు పంపించవచ్చని పోస్టర్లలో ఎన్ఐఎ ఇమెయిల్ చిరునామాను కూడా ఇచ్చింది. ఫోన్‌నంబర్లు, వాట్సాప్, టెలిగ్రామ్ నంబర్లను కూడా ప్రజలకు తెలిసేలా పోస్టర్లను వేసింది. ఆచూకీ తెలిపినవారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని ప్రకటించింది.

## రోజురోజుకూ పెరుగుతున్న మహమ్మారి 65.32కోట్లకు పెరిగిన కరోనా కేసులు, 66.57 లక్షలమంది మృతులు

**జెనీవా,డిసెంబరు 10:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి మొత్తం 65.32 కోట్లకుపైగా కరోనా కేసులునమోదయి 66.57 లక్షలమంది చనిపోయారు. మరో 37,468 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 62.88 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.77కోట్లకుపైగా ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు యూరోప్ దేశాల్లో మొత్తం 24.03కోట్లకుపైగా కేసులునమోదయి 19.68లక్షలమంది చనిపోయారు. మరో 7775 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.41కోట్లకుపైగా నమోదుకాగా మరో 41.84 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.99 కోట్లకుపైగా కరోనాబాధితులుంటేవారిలో 15.69 లక్షలమంది చనిపోయారు. మరో8923 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.50 కోట్లకుపైగా నమోదుకాగా మరో 32.83 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.14 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా మరో 15.02 లక్షలమందిచనిపోయారు. మరో 9583 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 84.90 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.56 కోట్లకుపైగా కరోనా బాధితులునమోదుకాగా వారిలో 13.37లక్షలమందిచనిపోయారు. మరో 10,193 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.34కోట్లకుపైగా నమోదుకాగా మరో 9.25 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కేసులునమోదుకాగా 2.58 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 1.20కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4.40లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే మొత్తం 1.32కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 22,617మందిచనిపోయారు.రికవరీలు 1.28కోట్లకుపైగా నమోదుకాగామరో 4.24లక్షలమందిఇప్పటికీ ఆసుపత్రుల్లోనే మగ్గుతున్నారు.

# ఉమ్మడి పౌరసత్వ బిల్లు దేశానికే ముప్పు!

## - గవర్నర్ వ్యవస్థకు వ్యతిరేకంగా 29న దేశవ్యాప్త ఆందోళన

### బిజెపి వ్యతిరేక కూటమిలోకి కెసిఆర్ రావాలి - సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ

**తిరుపతి ప్రెస్‌క్లబ్,డిసెంబర్ 10 ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకించినప్పటికీ ఉమ్మడి పౌరసత్వ బిల్లును ప్రైవేట్ బిల్లుగా బిజెపి సభ్యుడు రాజ్యసభలో ప్రవేశపెట్టడం మోడీ నియంతృత్వానికి నిదర్శనమని సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ అన్నారు.శనివారం స్థానిక బైరాగిపట్టెడలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పౌరసత్వ బిల్లు అమలు జరిగితే దేశానికే ప్రమాదం వాటిల్లుతుందన్నారు.దేశంలో మోడీ తీసుకుంటున్న నిర్ణయాలు లౌకికవాదం,ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం తప్పదన్నారు.ఈ బిల్లుపై ఏపి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన వైఖరేంటో,తన ఎంపిలకు ఏం సూచనలు చేశారో తక్షణం వెల్లడించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని కెసిఆర్ జాతీయ పార్టీగా ఏర్పాటు చేయడాన్ని తాము స్వాగతిస్తున్నామని, అయితే..బిజెపిని సాగనంపాలంటే బిజెపి వ్యతిరేక కూటమిలో కెసిఆర్ భాగస్వామ్యం కావాలన్నారు.కడప ఉక్కు ఫ్యాక్టరీ సాధన కోసం సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన మహా పాదయాత్రకు అనూహ్య స్పందన లభించిందన్నారు.ఉక్కు ఫ్యాక్టరీ సాధన కోసం త్వరలో చలో రాయలసీమ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.ఈ పాదయాత్ర చేయడానికి కూడా ప్రభుత్వం నిరాకరించడంతో న్యాస్థానం ద్వారా అనుమతి తెచ్చుకోవలసిన దౌర్భాగ్యం ఏర్పడిందన్నారు.గవర్నర్ల వ్యవస్థ కేంద్రానికి దళారీ వ్యవస్థగా మారిందన్నారు.రాష్ట్రపతి కంటే ముందు ప్రధాని,హోం మంత్రులకు సమాచారం చేరవేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు.ఈనెల 29న గవర్నర్ల వ్యవస్థకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు.హిమాచల్‌ప్రదేశ్‌లో ఓటమికి ధ్రాని మోడీ బాధ్యత వహించకుండా, పార్టీ అధ్యక్షుడు జెపి.నడ్డాను బలిపశువును చేయడం దుర్మార్గ మన్నారు. గుజరాత్‌లో ప్రతిపక్షాల ఓట్లు చీలికతోనే బిజెపి గెలిచిందని,దేశమంతా బిజెపి హవా కొనసాగుతోందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.2023 ఫిబ్రవరి 24 నుండి పాండిచ్చేరిలో సిపిఐ జాతీయ సమితి సమావేశాలు నిర్వహించబోతున్నట్లు డా॥నారాయణ తెలిపారు.సమావేశంలో సిపిఐ నేతలు రామానాయుడు,మురళి,రాధాకృష్ణ,నదియా,విశ్వనాథ్ పాల్గొన్నారు.

# శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న ప్రముఖులు



ఆలయంలో కుటుంబ సమేతంగా ఉపముఖ్యమంత్రి



ఆలయంలో మంత్రి హరిష్‌రావు

శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబర్10,ప్రభాతవార్త: శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను శనివారంనాడు ఏపి ఉప ముఖ్యమంత్రి,దేవదాయశాఖ మంత్రివర్యులు కోట్టు సత్యనారాయణ సతిస మేతంగా శ్రీశైలంకు మల్లన్న దర్శనార్థం చేరుకున్నారు. అదే విధంగా తెలంగాణా ఆర్థికశాఖ మంత్రివర్యులు టి.హరిష్‌రావు సతిసమే తంగా శ్రీశైలం మల్లన్న దర్శనార్థం చేరుకున్నారు. ప్రముఖుల ఇరువురికి ఆలయ రాజగోపురం వద్ద కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న, అర్చకస్వాములు సంప్రదాయ బద్దంగా సాదర స్వాగతం పలికారు. తదుపరి ఇరువురు ప్రముఖులు విడివిడిగా శ్రీస్వామి అమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి అలయ ప్రాకారమండపంలో అర్చకస్వాములు, వేదపండింతులు వేదమంత్రాలు వల్లించి తీర్థప్రసాదాలును అందించారు. తదుపరి దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న శేషవస్త్రలతో సత్కరించి,లడ్డూప్రసాదాలు అందజేసారు.

# పోటీ పరీక్షలను స్ఫూర్తితో ఎదుర్కోవాలి

## నగర పోలీసు కమీషనర్ శ్రీకాంతి రాణా టాటా

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** పోటీ పరీక్షలను స్ఫూర్తిదాయకంగా ఎదుర్కొవాలని, లక్ష్యాన్ని సాధించాలని విజయవాడ నగర పోలీసు కమీషనర్ శ్రీకాంతి రాణా టాటా వ్యాఖ్యానించారు.కమీషనరేట్ పరిధిలోని నందిగామ డివిజన్ పరిధిలో స్థానిక శాసనసభ్యుడు,శ్వాసకోశ వ్యాధి నిపుణుడు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు,ఉమ్మడి కృష్ణాజిల్లా శాసనమండలి సభ్యుడు,సివిల్ సర్వీసెస్ శిక్షణా నిపుణుడు ప్రొపెసర్ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్‌లు పోలీసు ఉదో్యగాభ్యర్థుల కోసం ఉచిత శిక్షణా శిబిరాన్ని ఏర్పాటుచేసారు.పూర్తి వసతులతో ఈ శిబిరంలో ఈవెంట్స్,రాత పరీక్షకు అవసరమైన శిక్షణను అందిస్తారు.ఈ శిబిరాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావుతో కలిసి విజయవాడ నగర పోలీసు కమీషనర్ శ్రీకాంతి రాణా టాటా సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో విజయవాడ నగర పోలీసు కమీషనర్ శ్రీకాంతి రాణా టాటా మాట్లాడుతూ ఈ ఉచిత కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం అనేది యువతకు మంచి అవకాశమన్నారు.మనం చేరుకోవాలన్న గమ్యం అంతా సాదాసీదా కాదని,అందుకు నమ్మకం,ఆత్మవిశ్వాసంతో కూడిన సాధన అవసరమన్నారు.300మంది ఈ శిక్షణ శిబిరంలో పోలీసు ఉద్యోగాల కోసం అవసరమై శిక్షణ తీసుకుంటున్నారన్నారు.ఎంఎల్‌సీ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామీణ యువతలోని పోటీ తత్వాన్ని,వారిలోని నిపుణతను గుర్తించి శిక్షణను అందించగలిగితే వారు అద్భుతాలు సాధిస్తారన్నారు.ఆ లక్ష్యంతోనే తన సోదరుడు ఎంఎల్‌ఏ డాక్టర్ జగన్మోహనరావు సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసామన్నారు,భవిష్యత్తు ఏ పోటీ పరీక్షకు హాజరయ్యే వారికైనా శిక్షణ అందించడానికి వీలుగా శాశ్వత ప్రతిపాదికన స్టడీ సెంటరు ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు.నిరుద్యోగలనే వారు లేకుండా అందరి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు అందుకోవాలన్నదే సీఎం జగన్ లక్ష్యమన్నారు.ఆయన అన్ని రంగాల్లో ఖాళీలను భర్తీ చేస్తున్నారన్నారు. సభలోవిజయవాడ నగర పోలీసు కమీషనర్ శ్రీకాంతి రాణా టాటా,జిల్లా కలెక్టర్ ఢిల్లీరావులతో కలసి ఎంఎల్ఏ డాక్టర్ జగన్మోహనరావు,ఎంఎల్‌సీ అరుణ్‌కుమార్ పోలీసు ఉద్యోగాభ్యర్థులకు స్టడీ మెటీరియల్ అందజేసారు.జీడీఎంఎం ఇంజినీరింగ్ కళాశాల అధినేత డాక్టర్ గురివిందపల్లి ప్రసాదరావు,కాకతీయ విద్యాసంస్థల అధినేత కాపా రవీంద్రనాధ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



పోలీసు ఉద్యోగాభ్యర్థులకు మెటిరియల్ అందిస్తున్న విజయవాడ నగర పోలీసు కమీషనర్ శ్రీకాంతి రాణా టాటా,జిల్లా కలెక్టర్

# దేశంలో రైతు,ఉద్యోగులపై పెరిగిన దాడులు!

## తిరుపతిలో ఫిబ్రవరిలో ఐఎఫ్‌టియు జాతీయ మహాసభలు

## ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు పి.ప్రసాద్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,డిసెంబర్ 10 ప్రభాతవార్త:** దేశంలో కార్మిక,రైతు,ఉద్యోగులపై తీవ్ర స్థాయిలో దాడులు జరుగుతున్నాయని,వాటిని కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు పి.ప్రసాద్ అన్నారు.స్థానిక నారాయణిపురంలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ 2023 ఫిబ్రవరి 16,17,18 తేదీలలో తిరుపతి నందు ఐఎఫ్‌టియు జాతీయ మహాసభలు నిర్వహించ నున్నట్లు చెప్పారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పాత కార్మిక చట్టాలను రద్దు చేసి,వాటి స్థానంలో లేబర్ కోడ్లను తీసుకొచ్చి వాటిని రైతులపై బలవంతంగా అమలు చేయడానికి ప్రయత్నించడం దారుణమన్నారు.ఈ నేపథ్యంలో శ్రామికవర్గం మరింత చైతన్యవంతంగా వ్యవహరించి భవిష్యత్తులో కార్మిక,కర్షక వ్యతిరేక చట్టాలను నివారించడానికి కృషి చేయాల్సిన కీలక బాధ్యత ఉందన్నారు.ఈ నేపథ్యంలో ఐఎఫ్‌టియు జాతీయ మహాసబలు జయప్రదం చేయడానికి సన్నాహక ఏర్పాట్లపై రాష్ట్ర కమిటీ సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు.తిరుపతి,చిత్తూరు ఉమ్మడి జిల్లాల్లో కార్మిక వర్గం శ్రమను దోచు కోవడానికి మల్టీ నేషనల్ కంపెనీలు ఇక్కడ తిష్ట వేశాయని దుయ్యబట్టారు. అలాగే అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులు,మహిళా కార్మికులు ఎంతో చైతన్యవంతంగా తమ సమస్యలపై పోరాటం చేయడం హర్షించదగ్గ విషయమన్నారు.అనంతరం తిరుపతి,చిత్తూరు ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి రాయపనేని హరికృష్ణ మాట్లాడుతూ కేంద్రంలోని మతోన్మాద బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి వ్యతిరేకించక పోవడం దుర్మార్గ మన్నారు. మోడీ చెప్పిన ప్రతి




మాటకీ చేతులు కట్టుకుని జీ హుజూర్ అంటూ తలూపుతున్న సిఎం జగన్‌కు కార్మిక లోకం త్వరలో సరైన గుణపాఠం చెబుతుందన్నారు.స్కీం వర్కర్లకు ఇచ్చిన హామీలను,పెన్షనర్లకు, ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేస్తామని ఇచ్చిన హామీలను సిఎం జగన్ అమలు చేసి తీరాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలారితో పాటు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట పట్టణం అంతటా కృష్ణాజలాలు అందిస్తాం

## ఎమ్మెల్యే ఉదయభాను

జగ్గయ్యపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త : జగ్గయ్యపేట పట్టణం అంతటా కృష్ణాజలాలు అందిస్తామని, పైపులైన్లను విస్తరించి, రిజర్వాయర్లను నిర్మించిన శివారు ప్రాంతాలకు కూడా కృష్ణాజలాలను అందించేందుకు కృషి జరుగుతుందని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలోని విష్ణుప్రియనగర్‌లో రూ.1 కోటి 25 లక్షలతో నిర్మించనున్న ఎలివేటెడ్ సర్వీస్ రిజర్వాయర్ నిర్మాణ పనులకు శనివారం ఉదయభాను శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మావతినగర్‌లోని హెడ్‌వాటర్ వర్క్స్ నుండి శుద్ధిచేసిన కృష్ణా జలాలను నూతనంగా విష్ణుప్రియనగర్‌లో నిర్మించే వాటర్ ట్యాంక్‌కు నీటిని సరఫరా చేయటం జరుగుతుందన్నారు. అలాగే పట్టణంలోని ధనంబోడు, చెరువుబజారు, గురుకల పాఠశాల వంటి అన్‌సర్వ్‌డ్ ఏరియాలకు మంచినీటి సరఫరా అవుతుందన్నారు. కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పనులు పూర్తిచెయ్యాలని సూచనలిచ్చారు. కార్యక్రమంలో కెడిసిసి ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు బత్తుల రామారావు, ఆకుల శ్రీకాంత్, గింజుపల్లి వెంకట్రామయ్య, కొలగాని రాము, పందుల రోశయ్య, తన్నీరు నాగేంద్ర, దువ్వాల రామకృష్ణ, నంబూరి రవి, గుంజ లక్ష్మణ్, గింజుపల్లి కృష్ణ, మన్నె అప్పారావు తదితరులు పాల్గొన్నారు. జగ్గయ్యపేట మండలం మల్కాపురంలో ఇటీవల ప్రమాదంలో మరణించిన వైసిపి కార్యకర్త ఇడుపులపాటి సంతోష్ కుమార్ కుటుంబాన్ని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను శనివారం పరా మర్శించారు. సంతోష్ కుమార్ చిత్ర పటానికి పూలమాల అలంకరించి నివా ళులర్పించారు. అలాగే వత్సవాయి మండలం మంగొల్లు సొసైటీలో రుణం తీసుకుని సహజ మరణం పొందిన దేచుపాలెం గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ సాహెబ్‌కు జీవిత బీమా ద్వారా మంజూరైన లక్ష రూపాయల చెక్కును ఉదయ భాను అందజేశారు. కాగా ఏపి రాష్ట్ర వైసిపి సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి సజ్జల భార్గవ్‌రామ్ శుక్రవారం సాయంత్రం పరామర్శించారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే సంతోష్‌కుమార్ మరణం బాధాకరమన్నారు. ఈకార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా సోషల్‌మీడియా కోకన్వీనర్ గద్దె రమేష్, పెనుగంచిప్రోలు మండల కోఆర్డినేటర్ నల్లబోతుల వెంకటేష్, కోకన్వీనర్ యర్రంశెట్టి నాగబాబు, జిఎంఎస్ దుర్గాప్రసాదు, నాయకులు సుంకిరెడ్డి ఉపేంద్రరెడ్డి, ఆనంగి శ్రీనివాస్, సయ్యద్‌బుజ్జి, సతీష్‌మూర్తి, దేవరగట్ల గోపీచంద్, ఎంఎల్‌ఓ ఇంటూరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలో ఎలివేటెడ్ సర్వీస్ రిజర్వాయర్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఉదయభాను

# ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా విద్యావ్యవస్థలో సంస్కరణలు :సిఎం జగన్

**విజయవాడ, డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** పేద వర్గాలకు చెందిన విద్యార్థులకు చదువులు పూర్తయిన వెంటనే అందుబాటులో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.ఏపీలో ఉపాధి అవకాశాల కల్పన దిశలో ఇంజినీరింగ్,మెడికల్ గ్రాడ్యుయేషన్లతో సహా డిగ్రీ కోర్సులను తీర్చిదిద్దుతుంది.డిగ్రీ స్థాయిలో ఉపాధి అవకాశాలు లభ్యతకు అనుగుణంగా కోర్సులను తీర్చిదిద్దారు.ఈ క్రమంలో ఆయా కోర్సుల నిర్వాహణ,ఉపాధి శిక్షణ తదితరంశాలపై సీఎం జగన్ అధికారులతో ఆయన తరచు ఇంట్రాక్ట్ అవుతున్నారు.ఈ సందర్భంలో ఆయన అధికారులకు విద్యావ్యవస్థ,ఆరోగ్య వ్యవస్థ బాగుపడాలనే తపనతో రూ.వేల కోట్లుతో ఖర్చు చేస్తున్నా విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. నైపుణ్యాభివృద్ధి రంగాల్లో విద్యార్థులకు కల్పిస్తున్న అవగాహన, సంబంధింత శిక్షణాలయాల ఏర్పాటుపై మార్గదర్శనం చేస్తున్నారు.పాఠశాల విద్యలో కేంద్ర సిలబస్‌ను ప్రవేశపెట్టాలనుకుంటున్నామనే విషయంలో అందరికి అవగాహన రావాలన్నారు. పాఠశాల,ఉన్నత పాఠశాలల విద్యా అనంతరం మన విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించడానికి మనం నిర్ణయం దోహదం చేస్తోందన్నారు.నాడు,నేడు కార్యక్రమం కింద మనం పాఠశాలల్లో తీసుకుని వచ్చిన మార్పుపైన అందరికి అవగాహన కలుగజేయాల్సి ఉందన్నారు.పాఠశాలలు గతంలో ఏలా ఉన్నాయనే విషయంలో ఫోటోలు చూపించాలన్నారు.మొదటి విడుత నాడు,నేడు కార్యక్రమం ద్వారా ఏర్పడిన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని రెండవ విడుత పనుల్లో నాణ్యత కన్పించాలన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ అన్ని విధాలుగా స్థిరంగా ఉందన్నారు.విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా ఉపాధ్యాయులు విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా ఉపాధ్యాయులు ఉండాలన్నారు.ప్రతి పాఠశాలల్లో రేపొజిషన్ చేయాలంటూ గతంలో ఇచ్చిన ఆదేశాల ప్రకారం ప్రతిపాదనలను అధికారులు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి వివరించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల నిష్పత్తిని కచ్చితంగా పాటించాలన్నారు.విద్యార్థులసంఖ్యకు తగినట్టుగా టీచర్లను నియమించాలని సీఎం జగన్ ఆదేశించారు.అలా ఉన్నప్పుడే ఉపాధ్యాయులకు బోధన సులభతరమవుతుందన్నారు.అంతే కాకుండా విద్యార్థులకు పాఠ్యంశాలపై పట్టు ఏర్పడుతుందన్నారు.అందువలనే మనం పాఠశాలల్లో బోధన మెరుగుపడాలంటే ఉపాధ్యాయుల,విద్యార్థుల సంఖ్యపైన దృష్టి పెట్టాలన్నారు.ఏయే పాఠశాలల్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారన్న దానిపై మ్యాపింగ్ చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలన్ని అందమైన ఆకృత్తుల్లో ,రంగులతో ఆకర్షణీయంగా ఉండాలని.ఇవి మా బడులంటూ విద్యార్థులు గర్వపడే విధంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు.సీఎంవో,ఉన్నత విద్య,సమాచార శాఖల ద్వారా లభించిన వివరాలను అనుసరించి ఈ విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పూర్తి స్థాయిలో దృష్టిపెట్టి స్వయం పర్యవేక్షణ చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలపై సీఎం జగన్ కీలక మార్గదర్శకాలు,ఆదేశాలు జారీ చేస్తున్నారు..దేశంలో మొదటి అత్యుత్తమ విశ్వవిద్యాలయాల్లో మన రాష్ట్ర యూనివర్శిటీలుండాలన్నారు.ఆయా విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు మేలు చేసే విధంగా ప్రమాణాలను పెరగడంతో పాటుగా,అన్ని మౌలిక సదుపాయాలు పెంపొందించేందుకు కార్యచరణను రూపొందించాలని ఉన్నత విద్యాశాఖాధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో ట్రిపుల్ ఐటీలు ఐఐటీల స్థాయిలో తీర్చిదిద్దాలనాన్నరు. నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్(ఎన్ఐఆర్ఎఫ్)లో విశ్వవిద్యాలయాలను ఉన్నత స్థాయికి తీసుకుని వెళ్ళే దిశలో అధికారులు ప్రణాళికాయుతంగా వ్యవహరించాలన్నారు.కాకినాడ,అనంతపురం రెండు జెఎన్టీయూ విశ్వవిద్యాలయాలు,ఆంధ్రా విశ్వవిద్యాలయలం, ఎస్వీ యూనివర్శిటీ. పద్మావతి మహిళా యూనివర్శిటీతో పాటు, ట్రిపుల్ ఐటీలను ఇప్పుడున్న పరిస్థితి నుంచి మెరుగైన పరిస్థితుల్లోకి తీసుకునివెళ్ళడంపై కార్యాచరణ రూపొందించాలన్నారు. ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్దం చేసి ఎన్ని నిధులు అవసరమో చెప్పాలన్నారు.కడపలో రానున్న ఆర్కిటెక్ విశ్వవిద్యాలయంపైన కుడా ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు.ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 19వ స్థానంలోను,ఎస్వీ విశ్వవిద్యాలయం 38వ స్థానంలో ఉన్నాయన్నారు.ఇంజినీరింగ్, వైద్యం,యాజమాన్య నిర్వాహణం,వాణిజ్యాభివృద్ధి వంటి ఉన్నత కోర్సులను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వస్తోంది.ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేరీతిలో అంతర్జాతీయ స్థాయి కోర్సులను అందుబాటులోకి తీసుకుని వస్తోంది. ఇందుకు అనుగుణంగా నూతన సంస్కరణలకు ఏపీ ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. త్రిపుల్‌ఐటీలు,పాలిటెక్నిక్,ఐటిఐ సాంకేతిక విద్యావ్యవస్థలో ప్రభుత్వం పాఠ్యంశాల దగ్గర నుంచి బోధనా విధానాల్లో మార్పులు తీసుకుని వస్తోంది. కళాశాల, విశ్వవిద్యాలయాల చదువులు పూర్తి కాగానే ఉపాధి,ఉద్యోగాలు లభించే దిశలో చర్యలను చేపట్టింది.జాతీయ స్థాయిలో అత్యున్నత విద్యను అందించే దిశలో ఏపీ తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకనుగుణంగా నిర్దేశిత వ్యవధిలో ఈ కార్యక్రమాలు చేపట్టింది.వచ్చే విద్యాసంవత్సరం నుంచి నూతన మార్పులు ఉన్నత విద్యావ్యవస్థలో అందుబాటులోకి రానున్నాయి.రాబోయే రెండేళ్ళలో వీటి ర్యాంకులను అనుహ్యాంగా వృద్ది చేయాలన్నారు.



# ఉపాధితో కూడిన విద్యకై ఐక్యంగా ఉద్యమం

- జాతీయ విద్యా విధానం-2020ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం
- 13 నుంచి 16 వరకు జాతీయ 17వ మహాసభలు
- ఎస్ఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మయూక్ బిస్వాస్

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** ఉపాధితో కూడిన విద్యకై ఐక్యంగా ఉద్యమించనున్నట్టు భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) జాతీయ ప్రధాన కార్యదర్శి మయూక్ బిస్వాస్ స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీ రూపొం దించిన జాతీయ విద్యా విధానం-2020ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. ప్రత్యామ్నాయ విద్యావిధానాన్ని రూపొందించనున్నట్టు చెప్పారు. ఈ నెల 13 నుంచి 16 వరకు హైదరాబాద్‌లో ఎస్ఎఫ్ఐ జాతీయ 17వ మహాసభలను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరా లను ఆయన ఎస్ఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షుడు దీనిత్ డెంటా, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు, మహాసభల నిర్వహణ కమిటీ నాయకులు ఎండి జావీద్, తాటికొండ రవి, అశోక్, అనూషతో కలిసి శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మీడియాకు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలను హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్టు మయూక్ బిస్వాస్ తెలిపారు. అయితే గతంలో ఉమ్మడి రాష్ట్రంలోనూ హైదరాబాద్‌లో ఒకసారి నిర్వహించామని గుర్తుచేశారు. ఈ నెల 13 నుంచి 16 వరకు హైదరా బాద్‌లోని పోరాటాల చరిత్ర ఉన్న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మహాసభలను అందరి విద్య, అందరికి ఉపాధి.. ఐక్యంగా అందరూ అనే నినాదంతో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం త్రీ సీలతో ముందుకు సాగు తోందని విమర్శించారు. సెంట్రలైజేషన్(సీ), కమర్షలై జేషన్(సీ), కమ్యూనలైజేషన్(సీ)తో ముందుకు సాగుతోందన్నారు. మైనారిటీ విద్యార్థులకు రీసెర్చ్ కోసం మౌలానా ఆజాద్ పేరుతో ఇస్తున్న స్కాలర్‌షిప్‌ను సైతం బీజేపీ ప్రభుత్వం రద్దు చేసిందని మయూక్ మండిపడ్డారు. మహాసభల సంద ర్భంగా ప్రారంభరోజున (డిసెంబర్ 13న) బహిరంగసభను నిర్వహి స్తున్నట్టు చెప్పారు. ఈ బహిరంగ సభకు త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు.
750 మంది ప్రతినిధులతో మహాసభలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతినిధుల సెషన్‌ను తమిళనాడు హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రు ప్రారంభిస్తారని చెప్పారు. మహాసభల్లో జాతీయ విద్యావిధానం-2020 వ్యతిరేకించడమే కాకుండా ప్రత్యామ్నాయ విద్యా విధానాన్ని రూపొందించనున్నట్టు మయూక్ బిస్వాస్ స్పష్టం చేశారు. మహాసభల్లో రూపొందించిన ప్రత్యామ్నా విద్యా విధానాన్ని విద్యార్థుల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం విద్యార్థి సంఘం ఎన్నికలు లేవని.. వాటిని నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. దేశంలో నాణ్యమైన విద్య అందిరికీ అందాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి నాగరాజు మాట్లా డుతూ విద్యారంగాన్ని కేంద్రం నిర్లక్ష్యానికి గురి చేస్తోందని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే జాతీయ విద్యా విధానం-2020ని రూపొం దించిందని మండి పడ్డారు. విద్యను కేంద్రీకరణ చేయ డానికి కేంద్రం కుట్ర చేస్తోందన్నారు. 750 మంది దేశీయ ప్రతినిధులతోపాటు 7 దేశాల నుంచి విదేశీ విద్యార్థి ప్రతినిధులు మహాసభల్లో పాల్గొంటారని తెలిపారు. ప్రభుత్వాలు విద్యకు బడ్జెట్‌లో 30 శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు యూనివర్సిటీలను రద్దు చేయాలని.. ఇకపై ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతులు ఇవ్వొద్దని వారు డిమాండ్ చేశారు.



## కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటున్నాం: పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

100 కుటుంబాలకు ఇన్సూరెన్స్ చెక్కులు అందజేత

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటున్నామని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రమాద బీమా పథకం కింద రూ.2 లక్షల రూపాయల చెక్కులను అందిస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఈ పథకం కింద ఇప్పటివరకు 100 కుటుంబాలకు 100 చెక్కులను మొత్తం రూ.2 కోట్లను అందించినట్లు పిసిసి ఇన్సూరెన్సు విభాగం, క్లెయిమ్స్ విభాగం చైర్మన్ పవన్ మల్లాది తెలిపారు. కాగా సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా డిసెంబరు 9, శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో 90 చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎల్‌పి నేత భట్టి, సీనియర్ నేతలు జానారెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, మల్లు రవి, చిన్నారెడ్డి, గీతారెడ్డి, షబ్బీర్‌అలీతోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్టుకు మెట్రోరైలు పెట్టుబడిదారుల కోసమేనా?

కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఎయిర్ పోర్టుకి మెట్రోరైల్ అనేది పెట్టుబడిదారుల కోసం పెట్టినట్లు ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. శనివారం సిఎల్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిల్డప్ 90 శాతం, 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఎయిర్‌పోర్టు వరకు మెట్రో 31 కిలోమీటర్ల భారం రాష్ట్ర ప్రభుత్వమే భారం మోస్తుందని అన్నారు. పెట్టుబడిదారుల కోసమే ఏర్పాటు చేస్తున్నట్లు ఉందన్నారు. ఎంజిబిఎస్ నుంచి ఫలకునుమా నుంచి మెట్రో రైల్‌వేసే కిలోమీటర్లు తగ్గుతుందన్నారు. ప్రయాణికులకు వెసులుబాటు ఉంటుందన్నారు. మెట్రోను కెసిఆర్ తెచ్చినట్లు చెప్పుకుంటున్నారని, కానీ మెట్రోను తీసుకుని వచ్చింది జైపాల్‌రెడ్డి అన్నారు. పెట్టుబడిదారులు, రియల్ ఎస్టేట్ వాళ్లకు లాభం చేకూర్చేపనిలో ప్రభుత్వం ఉందన్నారు. రెండోదశలో బిహెచ్ఇఎల్ నుంచి పటాన్‌చెరుకు పొడిగించాలన్నారు. టిఆర్ఎస్ పేరు మార్పు అంటే టిఆర్ఎస్‌ను రద్దు చేసుకోవడమే అన్నారు. టిఆర్ఎస్ పెట్టి రాష్ట్రాన్ని దోచుకున్నారు. ఇప్పుడు దేశాన్ని దోచుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన రాయితీలను కెసిఆర్ నిలిపివేశారన్నారు. కెసిఆర్ ఇస్తానన్న రుణమాఫీ చేయలేదన్నారు. రైతుపై నాలుగు లక్షలకుపైగా భారం పడుతుందన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ లేదన్నారు. రైతుబంధు, జిందా తిలిస్మాత్ లెక్కన చేశాడని, 24 గంటల కరెంటు ఎక్కడ ఉందో చూపించాలన్నారు.

బిఆర్ఎస్ తెలంగాణకి కెసిఆర్ నుంచి విముక్తి కలిగిందన్నారు. కవిత విషయంలో సిబిఐ ఉదాసీనత వ్యవహారం చేస్తుందన్నారు. అమిత్ ఆరోరా స్టేట్‌మెంట్‌కి అనుగుణంగా కవితకి నోటీసులు ఇచ్చారన్నారు. 41ఎ కింద నోటీసులు ఇవ్వాలని, కానీ 160 కింద నోటీసులు కాదన్నారు. బి1 సంతోష్‌కి 41ఎ కింద ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. కవితను సాక్షిగా విచారణ కోసమే తెర మీదకు తెచ్చారన్నారు. కవిత సాక్ష్యాలను తారుమారు చేశారని సిబిఐ అంటుందన్నారు. అది కూడా నేరమే కదా అన్నారు. సిట్ దూకుడుగా ఉందని, సిబిఐ ఉదాసీనతగా ఉందన్నారు. ఫోన్‌లు ధ్వంసం చేశారని చెప్పింది సిబిఐ, అలాంటప్పుడు 160 సిఆర్‌పి కిందా ఎలా నోటీసులు ఇస్తారని ప్రశ్నించారు.

## ప్రజల దృష్టి మళ్లించేందుకే బిఆర్ఎస్

మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉన్న సమస్యలు, ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు బిఆర్ఎస్ ఏర్పాటు చేసారని బిజెపి మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు అన్నారు. సిఎం కెసిఆర్ రైతు రుణమాఫీ చేసి ఇచ్చిన హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అబ్ కీ బార్ బి మేరా పరివార్ కా సర్కార్ కావాలని కెసిఆర్ కోరుకుంటున్నాని అన్నారు. రైతుల కోసం కాదు, తన పరివారం కోసమే బిఆర్ఎస్ పెట్టారని వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ తన కుటుంబానికి ఉన్న ఆకాంక్షల కోసం బిఆర్ఎస్ పెట్టారన్నారు. తెలంగాణలో శాంతి భద్రతలు లేవని, అత్యాచారాలు, కిడ్నాప్‌లు జరుగుతున్నాయన్నారు. తెలంగాణలో ఏ గుణాత్మక మార్పు వచ్చిందో చెప్పాలన్నారు. కేంద్ర పథకాలు కెసిఆర్ ప్రజలకు చేరువకానీయడం లేదన్నారు. టిఆర్ఎస్‌కు విఆర్ఎస్ ఇస్తారనే భయంతో బిఆర్ఎస్ తీసుకుని వచ్చారన్నారు.

## మైనారిటీ విద్యార్థులకు మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్‌కు బ్రేక్

2022-23 నుంచే నిలిపేస్తున్నట్టు


లోక్‌సభలో తెలిపిన మంత్రి స్మృతిఇరానీ

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** దేశంలోని మైనారిటీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్ (ఎంఎఎన్ఎఫ్) కింద ఇచ్చే ఫెలోషిప్‌ను నిలిపివేస్తున్నట్టు కేంద్ర మైనారిటీ శాఖ మంత్రి స్మృతి ఇరానీ లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. దేశవ్యాప్తంగా ఎంఫిల్, పిహెచ్‌డి చేసే ముస్లిమ్, బుద్దిస్ట్, క్రిస్టియన్స్, జెయిన్స్, పార్సీ విద్యార్థులకు ఎంఎఎన్ఎఫ్ పెలోషిప్‌ను ఇస్తున్నారు. ఈ ఫెలోషిప్‌ను 2009 నుంచి కొనసాగిస్తున్నారు. అయితే ఈ యేడాది నుంచి 2022-23 విద్యా సంవత్సరం నుంచి మైనారిటీ విద్యార్థులకు కేంద్రం నుంచే ఇచ్చే ఎంఎఎన్ఎఫ్ ఫెలోషిప్‌ను నిలిపివేస్తున్నట్టు కేంద్ర మంత్రి లోక్‌సభలో ప్రకటించారు.

కేంద్రం ఇచ్చే ఎంఎఎన్ఎఫ్ ఫెలోషిప్‌ను నిలిపివేస్తే వందలాది మంది మైనారిటీ విద్యార్థులు ఎంఫిల్, పీహెచ్‌డీకి దూరమయ్యే ప్రమాదం ఉంటుందని విద్యార్థి సంఘాలు విమర్శిస్తున్నాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కావాలనే మైనారిటీ విద్యార్థులకు ఎంఎఎన్ఎఫ్ ఫెలోషిప్‌ను రద్దు చేసిందని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి.

దేశవ్యాప్తంగా ఇప్పటికే కొన్ని సెంట్రల్ యూనివర్సిటీల్లో విద్యార్థి సంఘాలు, విద్యార్థులు ఆందోళనలు ప్రారంభించారు. మైనారిటీ విద్యార్థులంటే కేవలం ముస్లిమ్‌లే కాదని.. కావాలనే బీజేపీ ప్రభుత్వం కుట్రతోనే మైనారిటీ విద్యార్థులకు ఇచ్చే మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్‌ను నిలిపివేసిందని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని.. మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్‌ను కొనసాగించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఫెలోషిప్‌ను కొనసాగించకపోతే దేశవ్యాప్తంగా ఉద్యమించక తప్పదని విద్యార్థి సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

# వివేకానందుడి ఆలోచనలు దేశాభివృద్ధికి నాంది




మహారాష్ట్రష మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు నుంచి గౌరీజీ యువ పురస్కారాన్ని అందుకున్న శ్రావ్యరెడ్డి

- ఆ మహనీయుడి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలి
- మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** స్వామి వివేకానంద ఆలోచన విధానమే దేశానికి మార్గ దర్శకం అని మాజీ కేంద్రమంత్రి, మహారాష్ట్ర మాజీగవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు అన్నారు. ఎబివిపి 41వ రాష్ట్ర మహాసభల్లో భాగంగా శనివారం గౌరీజీ యువ పురస్కార్ అవార్డు ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎబివిపిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి నుండి జాతీయ కార్యదర్శి వరకు బాధ్యతలు నిర్వర్తించిన స్వర్గీయ జనమంచి గౌరీశంకర్ స్మారకంగా ఎబివిపి తెలంగాణ శాఖ 2004 నుండి సామాజిక సేవా రంగంలో కృషిచేసిన 45 సంవత్సరాలలోపు యువతకు ఈ అవార్డును ప్రదానం చేస్తుంది. అవార్డు కింద రూ. 25 వేల నగదుతోపాటు ప్రశంసాపత్రాన్ని అందజేస్తారు. గౌరీజీ యువ పురస్కారం ఈ సంవత్సరానికి హైదరాబాద్‌కు చెందిన శ్రావ్యరెడ్డికి అందజేశారు. శ్రావ్యరెడ్డి వి అండ్ షి అనే స్వచ్ఛంధ సంస్థ ద్వారా ఒంటరి మహిళల్లో ఆత్మవిశ్వాసం కల్పించి వారికి ఉపాధి కల్పించే ప్రాజెక్టులో కొన్నేళ్లుగా కృషి చేస్తున్నారు. కరోనా సమయంలో నిరుపేదలకు, మురికివాడల్లో ఉండే ప్రజలకు ఆహారాన్ని అంద జేయడమే కాకుండా ఉచితంగా శానిటైజర్లు, మాస్కులు శ్రావ్యరెడ్డి అందజేశారు. ఆమె సేవలకు పలు సంస్థలు అవార్డులు అందజేశాయి. గౌరీజీ యువ పురస్కారాన్ని శ్రావ్యరెడ్డి మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు చేతుల మీదుగా అందుకున్నారు.

ఈ సందర్బంగా మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ 50 యేళ్ల క్రితం ఉస్మా నియా యూనివర్సిటీలో కళాశాల అధ్యక్షుడిగా పనిచేశానన్నారు. తాను ఏ స్థాయిలో ఉన్నప్పటికీ 'ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకు' అన్న విధంగా ఎబివిపి నాకు తల్లి లాంటిదని అన్నారు. మార్పు అనేది సహజమని మార్పు సమాజంలో జరగకపోతే మృత్యువుతో సమానం అన్నారు. వ్యక్తులు కూడా సమాజానికి అనుగుణంగా మార్పు చెందాలన్నారు. నేటి యువత భవిష్యత్, భవిత అని, దేశ పునర్నిర్మాణంలో యువత పాత్ర కీలకమని అన్నారు. మోడీ ప్రస్థానం ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా ప్రారంభమై, ప్రధాని వరకు వెళ్లారన్నారు. సాధించాలనే తపన ఉంటే సాధించలేనిది అంటూ ఏది లేదని, యువత ఆ దిశగా ముందుకు సాగాలన్నారు. ఈ దేశానికి సనాతన ధర్మమే శరణ్యమన్నారు. భారత దేశాన్ని కించపరచేలా మాట్లాడే ఆలోచన విధానాన్ని మానుకోవాలన్నారు. మోడీ నాయకత్వంలో భారతదేశం జి-20 సమావేశాలకు ఆతిథ్యం ఇస్తున్నదని, ఇది మనందరికీ గర్వకారణం అన్నారు. జి-20 సదస్సులో వసుధైక కుటుంబం, సర్వమత సమభావన అనే భారతీయ విధానాన్ని ప్రపంచానికి చాటిచెప్పే అవకాశం మనకు కలుగుతుందన్నారు. అంబేద్కర్ విగ్రహాలను స్టేట్యూ అఫ్ ఫ్రాటర్నిటీగా పిలవాలని విద్యాసాగర్‌రావు అభిప్రాయ పడ్డారు. కెసిఆర్ స్థాపించే 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి కూడా స్టాట్యూ ఆఫ్ ఫ్రాటర్నిటీగా పిలవాలని తాను ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసి కోరతానన్నారు. ఈ కార్యక్రమంలో గౌరీజీ యువ పురస్కార్ అవార్డు గ్రహీత శ్రావ్యరెడ్డి, ఎబివిపి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డా.జానారెడ్డి, ఝాన్సీ, రాష్ట్రీయ కళా మంచ్ జాతీయ సభ్యులు చక్రవర్తుల వేణు, రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టెలీకన్సల్టేషన్ సేవల్లో తెలంగాణకు మూడో స్థానం

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** టెలీ కన్సల్టేషన్ సేవల్లో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. పెద్ద రాష్ట్రాల కేటగిరీలో 3వ స్థానం సాధించింది. యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే సందర్భంగా శనివారం ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్సుక్ మాండవీయ చేతుల మీదుగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆరోగ్య, కుటుంబ సంక్షేమ విభాగం కమిషనర్ శ్వేతామహంతి ఈ అవార్డును అందుకున్నారు. ఈ యేడాది అక్టోబర్ 12 నుంచి డిసెంబర్ 8 వరకు నిర్వ హించిన టెలీ కన్సల్టేషన్ క్యాంపెయిన్‌లో తెలంగాణ సత్తా చాటింది. దాదాపు 2 నెలల కాలానికి 17,47,269 కన్సల్టేషన్స్ పూర్తి చేసింది. ఇందుకుగానూ కేంద్రం నుంచి రాష్ట్రానికి గుర్తింపు లభించింది.

యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే సందర్భంగా ప్రభుత్వం తరపున అవార్డు అందుకున్న శ్వేతామహంతి

హర్షం వ్యక్తం చేసిన మంత్రి హరీశ్‌రావు

మొదటిస్థానంలో తమిళనాడు, రెండో స్థానంలో ఎపి నిలిచాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5,876 పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలు, బస్తీ దవఖానాలు, సబ్‌సెంటర్ల నుంచి టెలీ కన్సల్టేషన్ ద్వారా 12 రకాలకుపైగా స్పెషాలిటీ వైద్యాన్ని ప్రజలకు అందించడం జరుగుతుంది. కార్యక్రమం ప్రారంభమైన ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు మొత్తం 27,24,247 మంది టెలీకన్సల్టేషన్ సేవలు పొందారు. టెలీ కన్సల్టేషన్ సేవలో రాష్ట్రానికి మూడో స్థానం లభించడం పట్ల వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు కృషి చేసిన వైద్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు వైద్య, ఆరోగ్య సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నదని అభినందించారు. ఆరోగ్య రంగంలో 3వ స్థానంలో ఉన్న తెలంగాణను మొదటిస్థానంలో నిలిపే లక్ష్యంతో పని చేయాలని పిలుపునిచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంజులనాథ్, చొక్కారావు తదితరులు

## అంధుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

అఖిల భారత అంధుల సమాఖ్య కార్యదర్శి మంజులనాథ్

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** అంధుల ఉద్యోగనియామకాల్లో మహిళలకోసం ఏర్పాటు చేసిన 6వ రోస్టర్ విధానాన్ని స్త్రీ పురుష వివక్ష లేకుండా సాధరణ అంధులందరికీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని అఃలభారత అంధుల సమాఖ్య కార్యదర్శి మంజులరాథ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కాచిగూడ అభినందన్‌లో అఃలభారత అంధుల సమాఖ్య జాతీయ కార్యవర్గ సమావేశాలు నిర్వహించారు. ఈసందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంధుల పట్ల చూపిస్తున్న చిన్నచూపు పట్ల మంజుల రాథ్ తీవ్రంగా దుయ్యబట్టారు. 2016లో అందుబాటులోకి వచ్చిన వికలాంగుల చట్టాన్ని యథాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంధుల సమస్యలను పరిష్కరించడంలో కేంనరద రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పదవ తరగతిలో అమలవుతున్న రెండు భాషల మినహాయింపులో ఏదోఒక భాష ఎంపిక చేసుకునే విధానం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, ఇది అందులవిషయంలో కుదరదని గతంలో మాదిరిగా మూడు బాషలు ఉంచాల్సిందేనని ,గణితం మినహాయింపు ఆప్షన్ కూడా అంధులకే వదిలేయాలని, ఈ దిశగా ప్రభుత్వం తిరిగి చర్యలు తీసుకోవాలని కోరారు.

డ్యాబ్ కార్యదర్శి పొనుగోటి చొక్కారావు మాట్లాడుతూ అంధుల కోసం కొత్తపాఠశాలలు ఏర్పాటు చేయకున్నా కనీసం కొనసాగుతున్న పాఠశాలల్లో అంధ విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక శ్రద్ద చూపించాలని విజ్ఞప్తి చేశారు. వికలాంగుల చట్టాల అమలుకు ఇంచార్జ్‌లను నియమించడం అన్యాయమని, ప్రత్యేకంగా స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన కమిషనర్ స్థాయి అధికారిని నియమించాలని ఆయన కోరారు.

సంస్థ జాతీయ సమావేశాలకు హైదరాబాద్‌లో జరిగేందుకు సహకరించిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, వాషింగ్టన్ తెలంగాణ సంఘం, సుజాత ఎడ్యూకేషనల్ సొసైటీకి ధన్యవాదాలు తెలిపారు. ఈసమావేశంలో సంస్థ ఉపాధ్యక్షులు ముత్తు సెల్వి, రమేష్ ప్రసాద్‌సింగ్, మహిళా విభాగం అధ్యక్షులు గౌరీసేన్, ఎ.రంగారావు, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్ల అరెస్టు



నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌కు పట్టుబడిన అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్లు.

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులు అంతరాష్ట్ర గంజాయి స్మగ్లర్ల ముఠాను పట్టుకున్నారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 25 లక్షల రూపాయల విలువచేసే గంజాయితో పాటు గంజాయి విత్తనాలు ఒక కారు, ఇంకో ద్విచక్ర వాహనం, నాలుగు సెల్‌ఫోన్‌లను జప్తు చే శారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్, నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ డిసిపి గుమ్మి చక్రవర్తి శనివారం మీడియాకు వెల్లడించారు. పశ్చిమ మండల పరి ధిలోని ధూల్‌పేట్ కు చెందిన ఆకాష్ సింగ్ (32) గంజాయి స్మగ్లర్. చాలా కాలంగా ఇతను గంజాయి క్రయ విక్రయాలు చేస్తున్నాడు. 2021లో ఇతనిపై పిడి అమలు చేసి ఏడాది పాటు జైలుకు తరలించగా ఈ ఏడాది జూన్ నెలలో విడుదలై మళ్లీ ఇదే వృత్తిలో కొనసాగించాడు. ఖమ్మం ప్రాంతానికి చెందిన షేక్ సుభాని (40) అనే మరో గంజాయి స్మగ్లర్ నుంచి ఆకాష్ సింగ్ గంజాయి కొనేవాడు. ఇదే సమయంలో ఒడిషా, ఎపిలోని ఏజెన్సీ ప్రాంతాల నుంచి తనకు తెలిసిన వేరే వ్యక్తుల నుంచి కూడా ఇతను గంజాయి కొంటూ కాటేదాన్‌లో తనకున్న ఇంట్లో దాచి వుంచేవాడు. అక్కడ గంజాయిని చిన్నపాటి ప్యాకెట్లుగా మార్చి తన అనుచరుల ద్వారా జంట నగరాలు, శివారు ప్రాంతాలలో అమ్మేవాడు. కాగా ఆకాష్ సింగ్ గోల్‌మాల్ కా ర్యకలాపాలపై నిఘా వుంచిన నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ శుక్రవారం రాత్రి ఇతని ఇంటిపై దాడి చేసింది. ఈ సందర్భంగా ఆకాష్ సింగ్ పట్టుబడగా అతన్ని విచారించగా అందిన సమాచారం ఆధారంగా మరో రెండు చోట్ల దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ధూల్‌పేట్‌కు చెందిన నీరజ్ ప్రసాద్ తివారి (42)తో పాటు షేక్ సుభాని, సికింద్రాబాద్ వద్ద గల సుచిత్ర ప్రాంతానికి చెందిన రాంజాల్ నరసింహ (43)లు దొరికిపోయారు. వీరి వద్ద నుంచి 72 కిలోల నాణ్యమైన గంజాయితో పాటు 1.8 కిలోల గంజాయి విత్తనాలు,ఒక కారు, ఒక ద్విచక్ర వాహనం, నాలుగు సెల్‌ఫోన్లు జప్తు చేశారు. కాగా ఈ కేసులో అరెస్టయిన ఆకాష్‌సింగ్‌పై ఇప్పటి వరకు గంజాయి స్మగ్లింగ్‌కు సంబంధించి హైదరాబాద్ పరిధిలో ఐదు కేసులున్నాయి. సుభానిపై ఖమ్మం, రాజమండ్రిలలో గంజాయి స్మగ్లింగ్ కేసులున్నాయి. కాగా ఈ ముఠా నుంచి ఇప్పటి వరకు 23 మంది గంజాయి కొన్నట్లు ఆధారాలు లభించాయి. వీరిని విచారించేందు కు నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ రెడీ అవుతోంది.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, సత్యం తదితరులు

## గ్రూప్-4 సర్వీస్ పోస్టులను 25 వేలకు పెంచాలి

బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** గ్రూప్-4 సర్వీస్ పోస్టులను 9,160 నుంచి 25వేలకు, గ్రూప్-2 సర్వీస్ పోస్టులను 760 నుంచి 4వేలకు పెంచాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు.

ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ సిఎం కెసిఆర్ మొత్తం పోస్టులు భర్తీ చేయాలని ఆదేశించినా సంబంధిత అధికారులు డైరెక్ట్ రిక్రూట్ మెంట్ కోటా మొత్తం భర్తీ చేయకుండా దొడ్డి దారిన ప్రమోషన్లు ఇస్తూ నిరుద్యో గులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. గ్రూప్ 4 కింద జిల్లా స్థాయి పోస్టులు ఎన్నివస్తాయో కరెక్టుగా లెక్కలు తేల్చాలన్నారు. జూనియర్ అసిస్టెంట్ పోస్టులు కేవలం సచివాలయం-డైరెక్టరేట్‌లలో మాత్రమే గత 25సంవత్సరాలుగా భర్తీ చేస్తున్నారన్నారు. కానీ జిల్లా మండల స్థాయి ఆఫీసుల్లో భర్తీ చేయడం లేదన్నారు. అందుకే జిల్లా మండల స్థాయిల్లో ఖాళీగా ఉన్న జూనియర్ అసి స్టెంట్ పోస్టులు లెక్కిస్తే 25వేలకు పైగా వస్తాయన్నారు. రాష్ట్ర విభజన తర్వాత అన్ని ప్రభుత్వ ఆఫీసుల్లో ఖాళీ కుర్చీలు కనిపిస్తున్నాయని మెజార్టీ ఉద్యోగులు ఏపీకి వెళ్లిపోయారన్నారు.

సచివాలయం, డైరెక్టరేట్, జిల్లా కార్యాలయాలు, తాలూకా, మండల కార్యాలయాల్లో వేళ సంఖ్యలో ఖాళీలు ఉన్నాయ న్నారు. అలాగే గ్రూప్2 సర్వీసుల్లో 24 ప్రభుత్వ శాఖల పోస్టులు భర్తీ చేయాల్సి ఉండగా కేవలం 14 ప్రభుత్వశాఖల పోస్టులను మాత్రమే నోటిఫై చేశారని మిగతా వాటిని సైతం నోటిఫై చేసి పోస్టుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి నాయకులు ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, నాయకులు నీలం వెంకటేష్, రాజేందర్, రాజ్‌కుమార్, అంజి, చంటి, భూపేష్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## 2003 డిఎస్సీ వృత్తివిద్యా ఉపాధ్యాయులకు ఒపిఎస్ అమలుచేయాలి

- పిఆర్‌టియు టిఎస్ డిమాండ్

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** 2003 డిఎస్సీలో ఎంపికైన వృత్తి విద్యా ఉపాధ్యాయులకు పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని పీఆర్‌టీయూ టీఎస్ డిమాండ్ చేసింది. తమకు పాత పెన్షన్ స్కీమ్ అమలు చేస్తూ.. 1985 నుంచి ప్రీ రెగ్యులైజేషన్ పీరియడ్‌ను రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇప్పించేలా చూడాలని కోరుతూ స్కూల్ ఎడ్యుకేషన్ ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి వెంకటరెడ్డి శనివారం పీఆర్‌టీయూ టీఎస్ నేతలను కోరారు. ఇందుకు పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు అసోసియేషన్ నేతలతో శనివారం సమావేశమయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ 2003 డీఎస్సీలతో వృత్తివిద్యా ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం మరియు 1985 నుంచి ప్రీ రెగ్యులరైజేషన్ పీరియడ్‌ను రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌కై హైకోర్టుకు వెళ్లవలసిన అంశాలను చర్చించినట్టు తెలిపారు. 2003 డీఎస్సీ ఫైల్ ద్వారా వృత్తి విద్యా ఉపాధ్యాయులకు ఓపీఎస్ ఇప్పించడానికి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించడం జరిగిందని చెప్పారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నంబర్ 179 ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వృత్తి విద్యా ఉపాధ్యాయులకు కూడా మొదటి నియామకపు తేది నుంచి ప్రీ రెగ్యులైజేషన్ పీరియడ్‌ను ఖచ్చితంగా ఇప్పించడానికి కృషి చేస్తామని శ్రీపాల్, కమలాకర్ రావు తెలిపారు. జిల్లాల నుంచి వచ్చిన వృత్తి విద్యా ఉపాధ్యాయులు ఉమ్మడి రంగారెడ్డి- మహబూబ్‌నగర్- హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న పీఆర్‌టీయూ టీఎస్ అధికార అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటుతో ఆయన గెలుపునకు కృషి చేయటానికి వృత్తివిద్యా ఉపాధ్యాయులు నిర్ణయించడం జరిగింది.

## రౌడీ గ్రూపులపై అదనపు మెజిస్ట్రేట్ హోదాలో కొత్వాల్ కొరడా




రౌడీ గ్రూపులకు బైండోవర్ విధించేందుకు అదనపు మెజిస్ట్రేట్ హోదాలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న కొత్వాల్ ఆనంద్

- భూవివాదంపై ఎనిమిది మందికి బైండోవర్

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** హైదరాబాద్ పోలీసు కమిషనరేట్‌లో తొలిసారిగా కొత్వాల్ సి.వి.ఆనంద్ అదనపు జిల్లా మెజిస్ట్రేట్ (ఎగ్జిక్యూటివ్) హోదాలో రౌడీ గ్రూపులపై కొరడా ఝుళిపించారు. పాతబస్తీలోని రైన్‌బజార్‌లో ఓ భూవివాదంలో రెండు రౌడీ గ్రూపులు తరచూ గొడవ పడుతుండడంతో స్థాని కంగా శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో ఎనిమిది మందిని కొత్వాల్ ఆనంద్ బైం డోవర్ చేశారు. వివరాలు ఇలావున్నాయి.

రైన్‌బజార్‌లోని మౌలాకా చిల్లా ప్రాంతంలో 500 గజాల ప్రైవేటు భూమి ఉంది. వాస్తవానికి ఈ భూమి సంధ్యారాణి అనే మహిళది. ఆమె నుంచి అదే ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి అగ్రిమెంట్ చేసుకోగా అతని కుటుంబంలోని రౌడీషీటర్ అబ్దుల్ బాసిత్‌తోపాటు నలుగురు ఒక గ్రూపుగా ఏర్పడి ఆ భూమిని కాజేసేందుకు యత్నిస్తున్నారు.


ఇదే సమయంలో ఇదే కుటుంబానికి చెందిన మరో రౌడీషీటర్ మహమ్మద్ అబ్దుల్ రవూఫ్ మరో ముగ్గురితో కలిసి ఇదే భూమిపై కన్నేసి తరచూ గొడవకు దిగుతున్నాడు. ఒక భూమిపై ఒకే కుటుంబానికి చెందిన రెండు గ్రూపులు తరచూ గొడవకు దిగుతుండడంతో ఆ ప్రాంతంలో తరచూ శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. దీనిపై రైన్‌బజార్ పోలీసులు కొత్వాల్ ఆనంద్‌కు ఒక నివేదిక ఇస్తూ రౌడీ గ్రూపులపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో రౌడీ గ్రూపులపై చర్యలకు కొత్వాల్ ఆనంద్ బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోని తన కార్యాలయంలో అదనపు మెజిస్ట్రేట్ హోదాలో కోర్టు తరహాలో ఓ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రైన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ రంజిత్‌గౌడ్‌తోపాటు ఇతర అధికారులు హాజరవగా ఇదే సమయంలో రెండు రౌడీ గ్రూపులకు చెందిన ఎనిమిది మంది హాజరయ్యారు. ఈ సందర్బంగా భూ వివాదంపై సమీక్షించిన కొత్వాల్ ఆనంద్ ఇదే సమయంలో అదనపు మెజిస్ట్రేట్ హోదాలో రౌడీ గ్రూపులకు చెందిన ఎనిమిది మందిని తీవ్రంగా మందలించారు. అనంతరం ఒక్కొక్కరికి 25 వేల రూపాయల చొప్పున బాండ్ విధిస్తూ బైండోవర్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. యేడాదిపాటు ఆ ప్రాంతంలో ఎలాంటి గొడవలకు పాల్పడవద్దని, శాంతిభద్రతల సమస్యలు సృష్టించవద్దని ఆదేశించారు. ఎప్పుడైనా ఎవరైనా గొడవలకు దిగితే వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపుతానని కమిషనర్ రౌడీ గ్రూపుల సభ్యులను ఘాటుగా హెచ్చరించారు.

# 'నారప్ప' రెవెన్యూ మొత్తం ఛారిటీకి ఇస్తాం: నిర్మాత సురేష్‌బాబు



విక్టరీ వెంకటేష్ బర్త్‌డే కానుకగా డిసెంబర్ 13న 'నారప్ప' చిత్రం రెండు తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లలో విడుదల చేస్తున్నామని మేకర్స్ తెలిపారు. వెంకటేష్ హీరోగా సతీష్ ప్రొడక్షన్స్, విక్రియేషన్స్ నిర్మాణంలో శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో రూపొందింది ఈ చిత్రం.. కరోనా పరిస్థితుల కారణంగా అప్పట్లో ఈచిత్రం ఓటిటిలో విడుదలైంది.. ఇపుడు ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది.. ఈనేపథ్యంలో నిర్మాత సురేష్ బాబు మాట్లాడారు. డిసెంబర్ 13న వెంకటేష్ పుట్టినరోజు అని తెలిపారు ప్రస్తుతం బర్త్‌డే రోజుల్లో అభిమానులు, ప్రేక్షకుల కోసం సినిమా రిలీజ్‌ను ఒక ఈవెంట్‌లా చేసి విడుదల చేయటం మంచి పరిణామం అన్నారు. ఈ నేపథ్యంలో ఏసినిమా చేద్దామని అలోచిస్తుంటే అభిమానులు నారప్పను థియేటర్‌లో చూడాలని ఉందని కోరారని, దీంతో బర్త్‌డే సందర్భంగా ఒక రోజు థియేటర్లలో విడుదల చేస్తామని, అమెజాన్‌కు రిక్వెస్ట్‌చేశామని వారు ఓకే చెప్పారన్నారు.. రెవెన్యూ గురించి ప్రస్తావన వచ్చినపుడు ఇందులో వచ్చే రెవెన్యూ మేం తీసుకోమని చెప్పాము, ఇందులో ఎంత రెవెన్యూ వచ్చినా ఆ మొత్తాన్ని చారిటీకి ఇచ్చేస్తామన్నారు. ప్రత్యక్షంగా , పరోక్షంగా చారిటీల కోసం పనిచేస్తున్నానని, విజ్ఞాన జ్యోతి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ కోసం ఎక్కువ సమయం పనిచేస్తున్నట్టు తెలిపారు. పిల్లల్ని చదివిస్తే దానికి కంటే మెరుగైన అభివృద్ధి ఈదేశానికి మరొకటి ఉండదని భావిస్తానని అన్నారు. అలాగే పర్యావరణం కోసం కొంత పనిచేస్తున్నానని అన్నారు.

# కెప్టెన్ మిల్లర్‌లో శివరాజ్‌కుమార్




నేషనల్ అవార్డు విన్నర్, సూపర్‌స్టార్ ధనుష్ భారీ పీరియాడికల్ మూవీ కెప్టెన్ మిల్లర్.. 1930-40ల నేపథ్యంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈచిత్రం ధనుష్ కెరీర్‌లోనే హయ్యస్ట్ బడ్జెట్ మూవీగా రూపొందుతోంది. అరుణ్ మధేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని సత్యజ్యోతి ఫిలింస్ పతాకంపై టిజి త్యాగ రాజన్ సమర్పణలో సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. జి.శరవణన్, సాయి సిద్ధార్థ సహనిర్మాతలు.. భారీ తారాగణం ఉన్న ఈచిత్రం కోసం చాలా మంది పనిచేస్తున్నారు. ప్రామిసింగ్ హీరో సందీప్ కిషన్ కీలకపాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రంలో తాజాగా కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్ కుమార్ చేశారు.. కెప్టెన్ మిల్లర్‌లో ఆయన కీలకపాత్రలో నటిస్తున్నారు. ఈమేరకు సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.. ఈచిత్రంలో ధనుష్‌కి జోడీగా హీరోయిన్లు ప్రియాంకమోహన్, నివేదిత సతీష్ నటిస్తున్నారు.. తెలుగు, తమిళ, కన్నడ , హిందీ భాషల్లో విడుదల చేస్తున్నారు.

# సందేశాత్మక చిత్రంగా 'నమస్తే సేట్‌జీ'



వాస్తవిక స్థితిగతులే కథాంశంగా సినిమా రూపొందించటం దర్శకుడికి సాహసమే అయినప్పటికీ ప్రయత్నంలో లభించే సంతృప్తి మరెక్కడా దొరకదని సినీహీరో యువ దర్శకుడు తల్లాడ సాయికృష్ణతెలిపారు.. ఒక కిరాణాషాపు వ్యక్తి నేపథ్యంలో నమస్తే సేట్‌జీ.. అనే సినిమాను నిర్మించామని ఆ సినిమా హీరో, దర్శకుడు తల్లాడ సాయికృష్ణ తెలిపారు. శ్రీఅన్నపూర్ణ క్రియేషన్స్ బ్యానర్‌పైన నిర్మించిన ఈచిత్రం జీ సినిమాలో విడుదల కానుంది.. ఇందులో తల్లాడ సాయి కృష్ణ, స్వప్నాచౌదరి అమ్మినేని ముఖ్య తారాగణంగా నటించారు. హైదరాబాద్‌లో ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. కార్యక్రమంలో సినిమా ప్రొడ్యూసర్ తల్లాడ శ్రీనివాస్, ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, మాట్లాడారు.

# 17న రాబోతున్న 'మెరీనా'



తమిళ ప్రేక్షకులకే కాదు తెలుగు వాళ్లకు కూడ దగ్గరైన హీరో శివ కార్తికేయన్. నటుడిగా మంచి గుర్తిం పు తెచ్చుకున్నారాయన.. ఆయన నటించిన మెరీనా చిత్రం తెలుగులో విడుదల కానుంది.. ఇందులో ఆయన సరసన ఒవియా హీరోయిన్‌గా నటించింది. పలు హిట్ చిత్రాలను రూపొందించిన పాండి రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్‌విఆర్ మీడియా. ప్రై. లి. పతాకంపై ప్రముఖ నిర్మాత శ్రీమతి సిజె శోభ ఈసినిమాను తెలుగులోకి అనువదిస్తున్నారు.. ఈ నేపథ్యంలో నిర్మాత శోభ మాట్లా డారు. ఈనెల 17న ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నామని తెలిపారు. చక్కటి కామెడీ డ్రామాతో ఆద్యంతం ఆకుట్టుకునేలా ఉంటుందన్నారు. హీరోహీరోయిన్లు తమ పాత్రకు ప్రాణం పోశారన్నారు. తమిళంలో రెండు స్టేట్ ఫిల్మ్ అవార్డులతోపాటు ప్రేక్షకుల రివార్డులను అందుకుందన్నారు. తెలుగు ప్రేక్షకులకు కూడా ఈచిత్రం బాగా ఆకట్టుకుంటుందనే నమ్మకంతో ఉన్నామన్నారు. కాగా తెలుగులో ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రాన్ని ప్రముఖ నిర్మాత నట్టి కుమార్ పంపిణీ చేస్తున్నారు.

# 'లవ్ యూ రామ్' టీజర్

దర్శకుడు కె.దశరథ్ అందిస్తున్న కథతో తెరకెక్కుతున్న చిత్రం లవ్ యూ రామ్... ఈచిత్రానికి డివై చౌదరి దర్శకత్వంలో వహిస్తున్నారు. డివై చౌదరి, కె.దశరథ్ కలిసి మన ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీ చక్ర ఫిలింస్ బ్యానర్లపై ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇటీవలే విడుదలైన ఈచిత్రం ఫస్ట్‌లుక్, థీమ్ వీడియోకు మంచి స్పందన వచ్చింది.. రోహిత్ బెహల్, అపర్ణ జనార్ధనన్ జంటగా నటిస్తున్నారు. ఈసినిమా టీజర్‌ను ప్రముఖ దర్శకుడు హరీశ్ శంకర్ విడుదల చేశారు.. లవ్‌స్టోరీతపాటు సినిమాలోని ఎమోషనల్ పార్ట్‌ను కూడ టీజర్‌లోచూపించారు. లవ్ యూ రామ్ దశరథ్‌మార్క్ లవ్‌స్టోరీగా రూపొందుతోంది..ఫ్యామిటీ ఎంటర్‌టైనర్ అని టీజర్ స్పష్టం చేస్తోంది.. రోహిత్ బెహల్ ట్రెండీగా కన్పించారు.. అపర్ణ జనార్ధనన్ యాప్ట్ చాయిస్‌గా ఉంది.. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో తెలంగాణ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడారు. ఈసినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ అని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు హరీశ్‌శంకర్, కె.దశరథ్, డివై చౌదరి, రోహిత్ బెహల్, అపర్ణ తదితరులు మాట్లాడారు.ప్రస్తుతం ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది..






# పఠాన్ రూపంలో మరో ట్రీట్

ఇయర్ ఎండింగ్ డే డిసెంబర్ 31 నైట్ సెలబ్రేషన్ మూడ్‌లో ప్రపంచ యువత ఉందిపుడు.. అయితే అలాంటి యువత కోసం మిడ్‌నైడ్ ఫుల్ ట్రీట్ ఇచ్చేందుకు పలు నిర్మాణ సంస్థలు సన్నాహాలు మొదలెట్టాయి.. డిసెంబర్ 31న మిడ్‌నైట్ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపిక నుంచి బ్యాక్‌టు బ్యాక్ స్పెషల్ ట్రీట్ అందనుందనే టాక్ విన్పిసోతనంది. ఇది ప్రభాసన ఫ్యాన్స్‌కు శుభ వార్త అని కూడ అంటున్నారు. ఆరోజు రాత్రి కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ 'ప్రాజెక్టు కే' యూనిట్ అద్భుతమైన టీజర్‌ను అందిస్తుందని ప్రభాస్,దీపిక అభిమానులు ఆసక్తిగా ఎదురుచూ స్తున్నారు. అయితే దీనిపై అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది. ఏడాది ముగింపునకు చాలా ముందే దీపిక పఠాన్ రూపంలో మరో ట్రీట్‌కు రెడీఅవుతోందనే మాట తెలిసింది.. కింగ్ ఖాన్ షారూక్‌తో కలిసి దీపిక పఠాన్ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే.. ఈసినిమా నుంచి తొలిపాటను డిసెంబర్ 12న విడుదల చేయనున్నట్టు యూనిట్ ప్రకటించింది.. పఠాన్ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో ఆద్యంతం కట్టిపడేసే డాన్స్ నెంబర్'బేషరం రంగ్' పాటతో హీట్ పెంచేందుకు టీం సిద్ధమవుతోందని మేకర్స్ ప్రకటించారు. ఈ పార్టీసార్‌లో దీపిక కిల్ చేసే చిల్లింగ్ లుక్‌లో కన్పించనుందని, దీపికా పండుకొనే కెరీర్‌లోనే హాటెస్ట్ సాంగ్స్‌లో ఒకటిగా నిలుస్తుందని అంటున్నారు.

# అరిటాకులో అచ్చ తెలుగు భోజనం లాంటిది

స్టార్ డైరెక్టర్ ఎస్వీకృష్ణారెడ్డి తెరకెక్కిస్తున్న చిత్రం ఆర్గానిక్ మామ హైబ్రిల్ అల్లుడు.రాజేంద్ర ప్రసాద్, మీనా ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. కె,అచ్చిరెడ్డి సమర్పణలో అమ్ము క్రియేషన్స్, కల్పన చిత్ర పతాకంపై శ్రీమతి కోనేరు కల్పన నిర్మిస్తున్నారు. ఈచిత్రలంఓ సోహెల్, మృణాళిని జంటగా నటిస్తున్నారు. తదిదశ పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది.. ఈచిత్రం నుంచి తొలి లిరకల్



అల్లసాని వారి అల్లిక.. సాంగ్ విడుదల కార్యక్రమం నిర్మాత సి.కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా తాజాగా విడుదల చేశారు. ప్రముఖ దర్శకుడు వివి వినాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఫస్ట్ లిరికల్‌ను విడుదల చేశారు. అనంతరం ప్రముఖ దర్శకుడు వివి వినాయక్, చిత్ర సమర్పకుడు ప్రముఖ నిర్మాత కె.అచ్చిరెడ్డి, తెలుగు ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు బసిరెడ్డి, కెమెరామెన్ రామ్ ప్రసాద్, నిర్మాత సి.కల్యాణ్, హీరో సోహెల్, సుమన్ టివి క్రియేటివ్ హెడ్ ప్రభు, దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి, సంతోషం సురేష్ కొండేటి,నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్నకుమార్, ప్రముఖ నిర్మాతలు దామోదర్, రామసత్యనారాయణ, ఆచంట గోపీ,మలినీడి సత్యనారాయణ ప్రసంగించారు.

# 'అన్‌స్టాపబుల్' మోషన్ పోస్టర్

రచయితగా తనదైనశైలి ముద్రవేసుకున్న డైమండ్ రత్నబాబు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం అన్‌స్టాపబుల్.. బిగ్‌బాస్ విన్నర్ విజె సన్నీ, సప్తగిరి హీరోలుగా నటిస్తున్నారు.. నక్షత్ర, అక్సా ఖాన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఎ2బి ఇండియా ప్రొడక్షన్ హౌస్‌లో రజిత్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. హైదరాబాద్, నిజామాబాద్, గోవా లో చిత్రీకరణ జరుపుకున్న ఈచిత్రం షూటింగ్




పూర్తి చేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. తాజాగా ఈచిత్రం మోషన్ పోస్టర్‌ను ప్రముఖ నిర్మాత దిల్ రాజు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. డైమండ్ రత్నబాబు, చిత్ర నిర్మాత రజిత్‌రావు మాట్లాడారు. బిత్తిరి సత్తి, షకలక శంకర్, పృధ్వీ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రానికి కోప్రొడ్యూసర్లుగా షేక్ రఫీ,. బిట్టు, రాము పురగొండ వ్యవహారి స్తున్నారు.. త్వరలో ఈచిత్రం రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని ఎ2బి సంస్థ నిర్మాత రజిత్‌రావు తెలిపారు.

# 'డెవిల్' కోసం కొత్తలుక్..




'నందమూరి' వారసుడు నందమూరి కళ్యాణ్‌రామ్ ఇపుడు మంచి ఫాంలో ఉన్నారనే సంగతి తెలిసిందే. బింబిసార వంటి బ్లాక్‌బస్టర్ అందుకున్నారు. ప్రస్తుతం కథల ఎంపికలో చాలా ఆచితూచి వ్యవహరిస్తున్నారు. కొత్త సినిమాలకు ఆయన ఓకే చెబుతున్నారు.. డిఫరెంట్ జానర్ కథలను ఎంపిక చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే అమిగోస్-డెవిల్ వంటి వైవిధ్యమైన చిత్రాలను సెట్స్‌పైకి తీసుకెళ్లారు. రెండు వేటికవి ప్రత్యేకతలను కలిగి ఉన్నాయి.. ఇక డెవిల్ విషయా నికొస్తే కళ్యాణ్‌రామ్ చాలా కఠోర శ్రమ చేస్తున్నారు. శారీరకంగా ప్రత్యేకంగా సిద్ధమవుతున్నట్టు తెలిసింది.. లుక్ పరంగా ఛేంజోవర్ తీసుకురావాలనే ఆయన కొత్త లుక్ కోసం ట్రై చేస్తున్నారు. ప్రస్తుతం ఈచిత్రానికి సంబంధించి షూటింగ్ తమిళనాడులోన కారైకుడిలో జరుగుతోంది.. 20 రోజులపాటు అక్కడ ఏకధాటిగా షూటింగ్ జరగనుంది.. తాజాగా ఈచిత్రం కథాంశం తెలిసింది. ఇది ఓ పీరియాడిక్ స్టోరీ అని సమాచారం.. ఇందులో ఆయన బ్రిటీష్ సీక్రెట్ ఏజంట్ పాత్రలో కన్పించనున్నారని తెలిసింది.

# 'రౌడీ అల్లుడు'కు మరో వెర్షన్‌లా ఉంటుంది

**మాస్‌మహారాజా రవితేజ , కమర్షియల్ మేకర్ త్రినాధరావు నక్కిన మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ధమాకా.. రవితేజ సరసన టాలీవుడ్ భామ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. టివి విశ్వప్రసాద్ భారీగా నిర్మిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై రూపొందుతోంది. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత. ఈనెల 23న ఈచిత్రం విడుదల కానుంది. ఈసందర్భంగా కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు అందించిన ప్రసన్న కుమార్ బెజవాడ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.**



రవితేజగారిని దృష్టిలో పెట్టుకుని ఆయన కోసమే రాసుకున్న కథ ఇది.. ఆయన నుంచి వరుసగా సీరియస్ సినిమాలు వస్తున్నాయి. రవితేజగారి బలం ఎంటర్‌టైన్‌మెంట్, మా బలం కూడ అదే. ఇద్దరం కలిసి మంచి ఎంటర్‌టైనర్ చేయాలని ధమాకా చేశాం.. ఇందులో డ్యూయల్ రోల్ ఉంటుంది.. ఒక రిచ్ క్యారెక్టర్, ఒక పూర్ క్యారెక్టర్ ఉంటుంది. ఒక

**-'ధమాకా' రచయిత ప్రసన్నకుమార్ బెజవాడ**

ఇన్సిడెంట్ రెండు డిఫరెంట్ క్యారెక్టర్లు ఎలా చూస్తారనే దానిపై బేస్ అయిన సినిమా ఇది. రౌడీ అల్లుడుకు మరో వెర్షన్ అనుకుంటు న్నాను. రవితేజగారికి నేను స్క్రిప్టు చెప్పాలంటే నేను పెద్దగా కష్టపడలేదు. నాలోపలే ఒక చిన్న రవితేజ ఉన్నాడని నా ఫీలింగ్.. నా గత సినిమాలు చూసినా, అందులో హీరో పాత్రల్లో రవితేజగారి ప్రభావం ఉం టుంది.. తెలియకుండానే ఆయన ఇంపాక్ట్ నాలో ఉంది.. అందకే పెద్దగా కష్టపడ్డా నని అనుకోను.. నేను ఏదీ దాచను.. నేను పేపర్లు ఇచ్చి వెళ్లిపోయే రైటర్‌ను కాను.. సినిమా ప్రాసెస్‌ని ఎంజాయ్ చేస్తాను.. సినిమా సెట్‌లో ఉంటాను. ప్రతి దశలో అందుబాటులో ఉంటాను.. నేనుపెట్టిన ఎఫర్ట్‌కి తగ్గట్టే, ఇవ్వాల్సిందే ఇస్తాను. ఈచిత్రంలో రావు రమేష్‌గారు, హైపర్ ఆది కాంబినేషన్ అవుట్ స్టాండింగ్‌గా ఉంటుంది. వాళ్లు కన్పిస్తే చాలు నవ్వులు పుట్టుకొస్తాయి.. కొంతమందికి సినిమా చూపించాం. చూసిన వారంతా అవుట్ స్టాండింగ్ అంటున్నారు. ఆలీగారి పాత్రకూడ బాగుంటుంది. రైటర్‌గా చాలా ఆనందంగా ఉంది. బెటర్ లైఫ్ స్టయిల్ వచ్చింది. అమ్మానాన్నలకు బెటర్ లైఫ్ స్టైయిల్ ఇవ్వగలుగుతున్నాం.. ఇంట్లో వాళ్లకి కావాల్సింది ఇవ్వగలుగుతున్నాను.. వాళ్ల అవసరాలను తీరుస్తున్నపుడు మనం సక్సెస్ అయ్యామనే ఫీలింగ్ కలుగుతుంటుంది.. హిందీతో బిగ్ ధమాకా పేరుతోవిడుదల చేస్తున్నాం.. ధమాకా హిందీలో కూడ బావుంటుంది.. రవితేజగారికి హిందీలో మార్కెట్ బావుంటుంది. అక్కడ కూడ ధమాకా హిట్ కొడితే హ్యాపీ.. నాగార్జునగారి కోసం ఒక స్క్రిప్టు చేస్తున్నాను.. ఇది రీమేక్ అని టాక్ వస్తుంది. అది వాస్తవం కాదు.. నాసొంత కథే. విశ్వక్‌సేన్ చేస్తున్న దాస్‌కా ధమక్కీ షూటింగ్ పర్తిచేసుకుంది. మరోచిన్న సినిమా చేస్తున్నా.

# నటుడిగా నాకు గుర్తింపు తెస్తుంది...



రక్తకన్నీరు నాగభూషణం మనుమడు, దర్శకుడు మీర్ తనయుడు అబీద్ భూషణ్ నటిస్తున్న తాజా చిత్రం శాసన సభ.. ఈనెల 16న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ పాన్‌ఇండియా చిత్రంలో ఇంద్రసేన హీరో... భూషణ్ ఈచిత్రంలో కీలకపాత్రలో నటిస్తున్నారు. ఈనెల 16న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.. ఈసందర్భంగా భూషణ్ మాట్లాడారు.. పొలిటికల్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈచిత్రంలో ఓప్రముఖ రాజకీయ నాయకుడు వైఎస్సార్‌కు దగ్గరగా ఉన్న పాత్రలో కన్పించబోతున్నానని అన్నారు. ఆయన ఇన్‌స్పిరేషన్‌తో శాసనసభలో నేను ఈ గొప్ప పాత్ర పోషఫించానని అన్నారు. ఎన్నికల సమయంలో ఆయన ప్రజలతో కలిసిపోయిన విధానం, ఆయనలోని లీడర్‌షిప్ క్వాలిటీస్ నాపాత్రకు ప్రేరణ ఇచ్చాయన్నారు. తప్పకుండా ఈ చిత్రం నాకు నటుడిగా మంచి పేరును తెస్తుందనే నమ్మకం ఉందన్నారు.

# ఎంటర్‌టైన్ చేయటానికి వస్తున్న 'ధర్మహ'



పిఎస్ఆర్ ప్రొడక్షన్స్, ఎంఆర్ఆరన క్రియేషన్స్ వైపిబిఆరన ఆర్ట్స్ పతాకంపై ఆకాశవాణి ప్రభు, ప్రమీలారాణి, ఈషాన్, తుల్యజ్యోతి, యువరాజ్ తదితరులు నటిస్తున్న చిత్రం ధర్మహ.. విజయ్‌కుమార్ యల్కోటి దర్శకత్వం వహిస్తున్నారు.. ప్రశాంత్ కుమార్ పరిగెల, సతీష్‌కుమార్ చిప్పగిరి సంయుక్తంగా నిర్మిస్తు న్నారు. ఈచిత్రానికి రంగురాజేందర్, శ్రీధర్ సహ నిర్మాతలుగా వ్యహరిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ పూర్తిచేసుకుంది. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. చిత్ర నిర్మాతలు మాట్లా డుతూ, దర్శకుడు చెప్పిన కథ మాకు నచ్చటంతో ఈసినిమాను మొదలుపెట్టామన్నారు. మంచి కథతో వస్తున్న చిత్రమన్నారు. రెగ్యులర్ ఫిల్మ్‌గా ఉండదని అన్నారు. తప్పుచేసిన వాడిని శిక్షించటమే ధర్మహ చిత్ర కథాంశమన్నారు. ప్రేక్షకులకు కచ్చితంగానచ్చుతుందని అన్నారు. టైటిల్‌కు తగ్గట్టే సినిమా ఉంటుందన్నారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు ఈచిత్రం రాబోతోందని అన్నారు. చిత్ర దర్శకుడు విజయ్‌కుమార్ మాట్లాడుతూ, ఇండస్ట్రీకి వచ్చిన మా నిర్మాతలు ప్రశాంత్‌కుమార్, సతీష్‌కుమార్‌లు ఇలాంటి మంచి చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే అవకాశం ఇచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు.. కథకు తగ్గట్టు ఆకాశవాణి ప్రభు, ప్రమీలారాణి నటించారని అన్నారు. హీరో ఆకాశవాణి ప్రభు మాట్లాడారు.

# చలిలో వేడివేడిగా తినాలని..

చలి గజగజలాడిస్తోంది. వణికించే చలిలో వేడివేడిగా తినాలని అంతా అనుకుంటారు. అందుకు వేడిగా కాదు.. స్పైసీగా కూడా కాస్త నోట్లో పడితే ఆ మజాయే వేరు. అందుకోసమే ఈ ప్రయత్నం. అన్నం, చపాతీ, రోటీ, పరాటా.. వంటకం ఏదైతేనేం.. ఈ రుచులను జోడిస్తే పసందుగా ఉంటాయి. తియ్యగా, కారంగా, పుల్లగా.. కావలసిన రుచులను ఆస్వాదించొచ్చు.



## సర్సోదా సాగ్ (పంజాబీ వంటకం)

**కావలసినవి :** ఆవ ఆకు - రెండు కప్పులు, తోటకూర-అర కప్పు, పాలకూర - అరకప్పు, ఉల్లి తరుగు - పావు కప్పు, అల్లం తురుము - ఒక టీ స్పూను, పచ్చి మిర్చి - 4 (చిన్న ముక్కలు చేయాలి), వెల్లుల్లి తరుగు - 1టీ స్పూను, నెయ్యి - 4 టీ స్పూన్లు, వెన్న - 1 టీస్పూన్, మొక్కజొన్న పిండి - ఒక టేబుల్ స్పూన్, రాల్ల ఉప్పు-కొద్దిగా, నీళ్ల - తగినన్ని.

**తయారీ :** • ముందుగా ఆకు కూరలను శుభ్రంగా కడిగి సన్నగా తరిగి పక్కన పెట్టుకోవాలి. ఒక ప్యాన్‌లో ఆకు కూరలకు తగినన్ని నీళ్ల జతచేసి, స్టౌమీద ఉంచి బాగా మెత్తగా అయ్యే వరకు ఉడికించి దింపేయాలి • బాగా చల్లారాక పప్పుగుత్తితో బాగా మెదిపి, మిక్సీలో వేసి మెత్తగా చేసి, పక్కన ఉంచుకోవా.• స్టౌమీద పాన్‌లో నెయ్యి వేడయ్యాక అల్లం, వెల్లుల్లి వేసి, వేయించాలి. • పచ్చి మిర్చి తరుగు, ఉల్లి తరుగు జత చేసి, బంగారు రంగులోకి వచ్చేవరకూ వేయించాలి. • ఆకు కూరల ముద్దను జతచేసి, ఐదు నిముషాల పాటు కలపాలి • ఉడుకుతుండగానే రాళ్ల ఉప్పు, మొక్కజొన్న పిండి జతచేసి, బాగా కలిపి, నాలుగైదు నిమిషాలు ఉడికించాలి. • నెయ్యి జతచేసి, బాగా కలిపి ప్లేటులోకి తీసుకోవాలి. • వెన్నతో అలంకరించాలి.
• రోటీలు, పూరీలు, పరాటాలు, చపాతీలలోకి రుచిగా ఉంటుంది.



## బీట్‌రూట్ కబాబ్



**కావలసినవి :** బీట్‌రూట్ తురుము- ఒక కప్పు,టోఫు-అరకప్పు (తురమాలి), వెల్లుల్లి ముద్ద - అర టేబుల్ స్పూను, ఆమ్ చూర్ పొడి - ఒక టేబుల్ స్పూను, వేయించిన దానిమ్మ గింజల పొడి-ఒక టేబుల్ స్పూను, చాట్ మసాలా - చిటికెడు, రాళ్ల ఉప్పు-తగినంత, జీడిపప్పు పలుకులు-పావు కప్పు, ఓట్స్ పొడి-అరకప్పు, నూనె-డీప్ ఫ్రైకి తగినంత. **తయారీ :** ఒక పాత్రలో బీట్ రూట్ తురుము, టోఫు తురుము, వెల్లుల్లి ముద్ద ఆమ్‌చూర్‌పొడి, చాట్ మసాలా, ఉప్పు, దానిమ్మ గింజల పొడి వేసి, బాగా కలిపి, చేతితో కట్‌లెట్ బాదిరిగా ఒత్తాలి. • ఒక్కొక్క దానిలో జీడిపప్పు పలుకులు వేసి, కబాబ్ మాదిగా గుండ్రంగా చేయాలి. • ఓట్స్ పొడిని అద్దాలి. స్టౌపై బాణలిలో నూనె కాగాక కబాబ్స్‌ని అందులో వేయించి, కిచెన్ న్యాప్‌కిన్ మీదకు తీసుకోవాలి. • గ్రీన్ చట్నీతో వేడిగా అందాంచాలి.

## ముల్లంగి కోఫ్తా ..



**కావలసినవి :** ముల్లంగి-అర కెజి, కొబ్బరి తురుము - ఒక టేబుల్ స్పూను, పల్లీలు - అర టేబుల్ స్పూను, వేయించిన సెనగపిండి - 2 టేబుల్ స్పూన్లు, గరం మసాలా-ఒక టేబుల్ స్పూను, ఎండుమిర్చి - 2, పచ్చిమిర్చి - 1, ఉల్లిపాయ-1, కొత్తిమీర-ఒక టేబుల్ స్పూను, ఉప్పు-తగినంత, నూనె-డీప్ ఫ్రైకి తగినంత.

**గ్రేవి కోసం :** ఎండుమిర్చి-4, వెల్లుల్లి ముద్ద - ఒక టీ స్పూను, ధనియాల పొడి - ఒక టీ స్పూను, పసుపు - అర టీ స్పూన్లు, ఉల్లి తరుగు - ఒక కప్పు, ఉల్లి ముద్ద-ఒక టేబుల్ స్పూను, నూనె - 100 మి.లీ. పెరుగు- అరకప్పు, గరం మసాలా - ఒక టీస్పూను, ఏలకులు - 4.

**తయారీ :** • ముల్లంగిని చిన్న చిన్న ముక్కలుగా తరిగి ఒక పాత్రలో వేసి, తగినన్ని నీళ్లజతచేసి స్టౌ మీద ఉంచి, ఉడికించి, దింపేయాలి. • నీరంతా ఒంపేసి, ముల్లంగి ముక్కలు మిక్సీలో వేసి మెత్తగా చేయాలి. • ఒక పాత్రలో కొబ్బరి తురుము, పల్లీలు, సెనగ పిండి, గరం మసాలా, ఎండు మిర్చి వేసి బాగా కలపాలి. • పచ్చి మిర్చి తరుగు, ఉల్లి తరుగు, కొత్తిమీర జతచేసి మరోమారు కలపాలి. • ఉప్పు, ముల్లంగి ముద్ద జత చేసి బాగా కలియబెట్టాలి. - స్టౌ మీద బాణలిలో నూనెకాగాక, ఈ పిండిని చిన్న చిన్న ఉండలుగా చేసి నూనెలో వేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి.
గ్రేవీ తయారీ : - మిక్సీలో ఎండు మిర్చి, ఉప్పు, వెల్లుల్లి, కొత్తిమీర, పసుపు వేసి మెత్తగా చేసి, స్టౌ మీద బాణలిలో కొద్దిగా నూనె కాగాక ఈ ముద్దను వేసి వేయించాలి. • ఉల్లి తరుగు, ఉల్లి ముద్ద జతచేసి మరోమారు వేయించాలి. • పెరుగు, గరం మసాలా, ఏలకులు, అల్లం తురుము ఒకదాని తరవాత ఒకటి వేస్తూ వేయించాలి. • అర కప్పు నీళ్ల పోసి, మంట బాగా తగ్గించి, రెండు మూడు నిమిషాలు ఉంచాలి. • వేయించి ఉంచుకున్న కోఫ్తాలను ఇందులో వేసి, బాగా మెత్తగా అయ్యేవరకు ఉడికించాలి. • చపాతీలు, ఫ్రైడ్ రైస్, బిర్యానీ, పూరీలలో రుచిగా ఉంటుంది.

## కోవా టిక్కీ

**కావలసినవి :** నెయ్యి-ఒకటిన్నర టేబుల్ స్పూన్లు, జీలకర్ర - ఒకటిన్నర టీ స్పూన్లు, ఇంగువ-చిటికెడు, అల్లం తురుము - 2, టేబుల్ స్పూన్లు, ఉడికించిన బఠానీ-ఒక కప్పు, పసుపు-పావు టీ స్పూను, ధనియాల పొడి-ఒక టీ స్పూను, ఉప్పు- తగినంత, సెనగపిండి - 3 టేబుల్ స్పూన్లు.

**ఫిల్లింగ్ కోసం :** కోవా - ఒక కప్పు, పచ్చి మిర్చి తరుగు - 2 టీ స్పూన్లు, పిస్తా తరుగు-3 టీ స్పూన్లు, కొత్తిమీర - ఒక టీస్పూను, ఖర్జూరం తరుగు - 2 టేబుల్ స్పూన్లు, నూనె - డీప్ ఫ్రైకి తగినంత.



**తయారీ :** • స్టౌ మీద బాణలలో నెయ్యి కరిగాక జీలకర్ర, ఇంగువ, పచ్చిమిర్చి అల్లం వేసి దోరగా వేయించాలి.
• బఠానీ, పసుపు, ధనియాలపొడి, ఉప్పు జతచేసి, కొద్దిగా వేగిన తరవాత పప్పు గుత్తితో మెత్తగా అయ్యేవరకూ మెదపాలి. • ఒక పాత్రలో కోవాను చేతితో మెదుపుతూ పొడి చేయాలి. • పచ్చి మిర్చి, పిస్తా, కొత్తిమీర, ఖర్జూరం తరుగు, జతచేసి బాగా కలపాలి
• బఠానీ మిశ్రమాన్ని కొద్దిగా చేతిలోకి తీసుకుని, వెడల్పుగా ఒత్తి, కొద్దిగా కోవా మిశ్రమాన్ని మధ్యలో ఉంచి టిక్కీ మాదిరిగా ఒత్తాలి. స్టౌ మీద బాణలిలో నూనె వేడెక్కాక, టిక్కీలను అందులో వేసి దోరగా వేయించి, పేపర్ టవల్ మీదకి తీసుకోవాలి. వేడివేడిగా అందించాలి. ❑

# వేల మందిని సేంద్రియ సాగుబాటలో..



అక్షరం ముక్క రాదు.. ఆస్తులు అంతకన్నా లేవు అయితేనేం. ఆమె నింపిన స్ఫూర్తి.. వేల మందిని సేంద్రియ సాగుబాటలో నడిపిస్తోంది. దేశవాళీ విత్తనాల భవిష్యత్తుకి భరోసా కల్పిస్తోంది. అందుకే రాహీబాయి సోమ్ పోరెకు పద్మశ్రీ ఇచ్చి సత్కరించింది. భారత ప్రభుత్వం. ఆ ప్రస్థానాన్ని తెలుసుకుందాం..

' రాహీబాయి సోమ్ పోపెరేది మహారాష్ట్రలోని అహ్మద్ నగర్ జిల్లాలోని అకోలే అనే గిరిజన గ్రామం. తండ్రి మహదేవ్ కోలి నిరుపేద గిరిజన రైతు. ఐదుగురు అక్క చెల్లెళ్లలో రాహీబాయి ఒకరు. చిన్నప్పటి నుంచీ కొత్త విషయాలు తెలుసుకోవడానికి తహతహలాడే ఆమెకు చదువంటే చాలా ఇష్టం. కానీ, పేదరికం ఆమెను బడికి వెళ్లనివ్వలేదు. దాంతో అమ్మానాన్నలకు చేదోడు వాదోడుగా ఉంటూ.. పదేళ్ల వయసులోనే వ్యవసాయ పనులకు వెళ్లేది. పట్టుమని పన్నెండేళ్లు రాలేదు. కానీ, ఆర్థిక ఇబ్బందులూ, కుటుంబ పరిస్థితుల వల్ల ఆ ఊరికే చెందిన సోమ్ పోపెరే అనే రైతుతో రాహీబాయికి పెళ్లి చేశారామె కుటుంబ సభ్యులు. భర్త కుటుంబానికీ వ్యవసాయమే ఆధారం. దాంతో నెమ్మదిగా కుటుంబ బాధ్యతలను ఒంటపటించుకున్నారామె. వ్యవసాయ పనులు చేస్తూ క్రమంగా సాగులో లోటు పాట్లను అర్థం చేసుకున్నారు. పంటపొలాన్నే పాఠశాలగా మార్చుకుని ప్రయోగాలెన్నో చేశారు. ఆ సమయంలోనే అనేక అనారోగ్యాలకు హైబ్రిడ్ విత్తనాలూ, రసాయనిక ఎరువులూ, మందులే కారణమని గ్రహించారు. అప్పటి నుంచి సేద్యం సంప్రదాయ పద్ధతుల్లోనే చేయాలని నిర్ణయించుకున్నారు.

**200 రకాల విత్తనాలు..** రాహీబాయి..తాను సేంద్రియ సాగు చేయడమే కాదు.. ఇతరులకూ ఇందులో మెలకువలు నేర్పించడం, దేశవాళీ విత్తనాలను భద్రపరచడం మొదలుపెట్టారు. ఇందుకోసమే ప్రత్యేకంగా చిక్కుడు, వరి, కూరగాయలు, ఔషధ మొక్కల కోసం ఓ నర్సరీని అభివృద్ధి చేశారు. ఓ ఎన్జీవో సహకారంతో తన ఇంటి పరిసరాలలో దాదాపు 200 రకాల దేశవాళీ విత్తనాలతో కూడిన విత్న భాండాగాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యంగా జెర్మ్‌ప్లాజమ్ అనే సరికొత్త విత్తన పరిరక్షణ సౌకర్యాన్ని కూడా ఇక్కడ అందుబాటులోకి తెచ్చారు. చుట్టుపక్కల ప్రాంతాల రైతులకూ, స్వయం సహాయక బృందాలకు వీటిని ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. అందుకే అప్పటి నుంచి రాహీబాయి బీజ్ మాత (సీడ్ మదర్)గా ప్రసిద్ధి చెందారు. అంతేకాదు.. పంటల ఎంపిక, సుస్థిర వ్యవసాయం కోసం సేంద్రియ పద్ధతులూ, తెగుళ్ల నిర్వహణ వంటి విషయాలపై పట్టు తెచ్చుకున్న ఆమె.. అక్షరం ముక్క రాకపోయినా.. రైతులకూ, వ్యవ సాయ విద్యార్థులకూ పాఠాలు చెబుతున్నారు. ఇలా ఇప్పటి వరకూ కనీసం 3500 మందికిపైగా రైతులు శిక్షణ పొందారు. అంతేకాకుండా భూగర్భ జలాల నిర్వహణ, చెరువుల పునర్నిర్మాణం వంటివాటి ద్వారా.. పంటలకు నీటి వసతి కల్పిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. అందుకే ఆమెకు 2020లో కేంద్రం పద్మశ్రీ పురస్కారాన్నిచ్చి సత్కరించింది. ❑

# పూలు పూయడం లేదా?

మొక్కల్ని పెంచుకోవాలనే ఆసక్తి చాలా మందికి ఉంటుంది. కానీ ఆ ప్రయత్నం చేస్తే.. కొన్ని రోజులకే చనిపోతున్నాయని కొందరు, అసలు ఎదగట్లేదని ఇంకొందరు, పూలు రావడంలేదని మరికొందరు చెబుతుంటారు. ఈ సమస్యల్ని అధిగమించడానికి ఏం చేయాలంటే..

**మట్టిసారవంతంగా..** మొక్కలి పెంచలను కున్నప్పుడు ముందు మట్టి ఏ తరహానో తెలుసుకోండి. తగిన పోషకాలు అందించి మన్నుని సారవంతం చేసుకోవాలి. ఇందుకోసం రెండు వంతుల మట్టిలో ఒకవంతు కోకోపీట్, ఒకవంతు వర్మీ కంపోస్ట్, గుప్పెడు వేపపిండి వేసి గడ్డలు లేకుండా కలపాలి. దీన్ని కుండీల్లో నింపి.. నాలుగు రోజులుపైన కాస్త నీళ్ల చల్లి అలానే వదిలేయాలి. పాత మొక్కలు ఎదగట్లేదనుకుంటే.. వేర్లు దెబ్బ తినకుండా వాటిని తీసి, మట్టిని ఇదే పద్ధతిలో సిద్ధం చేసి మరోసారి నాటుకోవాలి. ఆతావరనాన్ని బట్టి: మొక్కలు కొనేటప్పుడు అవి ఎలాంటి వాతావరణంలో పెరగేవో తెలుసుకోవాలి. ఉదాహరణకు గులాబీలకు కనీసం నాలు గైదు గంటలు ఎండ తగిలితే మేలు. కానీ పాక్షికంగా మాత్రమే సూర్యరశ్మి తగులుతుంటే మొక్కకు ఎదుగుదల ఉండదు. పూల మొక్కలకు పొటాషి యం ఎక్కువగా ఉండే ఎన్‌పికె సమ్మేళనంతో కూడాన సమగ్ర ఎరువుని అందించాలి. అలానే మగిలినవీ గమనించు కోవాలి. ఏ మొక్కకు ఎండ, నీరు ఎంత అవసరం? గాల్లో తేమ ఎలా ఉండాలింటివన్నీ చూసుకుంటే మొక్క ఆరోగ్యంగా ఎదుగుతుంది.

**సంరక్షణ తప్పనిసరి :** పెంచాలన్న ఉత్సాహంతో పాటు వాటి సంరక్షణపై దృష్టి పెటే శ్రద్ధ కూడా కావాలి. మట్టి పొడిబారకుండా చూసుకోవాలి.



ప్రతిపదిహేను రోజులకోసారి ఎరువులు వేయాలి. చీడపీడల్ని గమనించుకుంటూ ప్రూనింగ్ చేయాలి. ఎండిన కొమ్మల్ని ఎప్పటికప్పుడు కత్తిరించుకోవాలి. ఇవన్నీ సరిగా చేయగలిగినప్పుడే మొక్కలు ఆరోగ్యంగా ఎదుగుతాయి. నిండుగా పూలనూ, పళ్లనూ ఇస్తాయి. వీటికి అవసరమైన పనిముట్లనూ అందుబాటులో ఉంచుకోవాలి. ❑

కాటుక కళ్లకు మంచి

# కాటుక పెట్టుకునేటప్పుడు..

ఆకృతిని ఇవ్వడంతో పాటు అందంగా కనిపించేలా చేస్తుంది. అందుకే చిన్నపిల్లల దగ్గర్నుంచి పెద్దవాళ్లదాకా మహిళలందరూ కంటి అందాన్ని రెట్టింపు చేసుకోవడానికి కాటుకను ఉపయోగిస్తారు.

**చలువకు..** కాటుక.. కళ్లను హైలైట్ చేయడమే కాదు. కంటికి చల్లదనాన్ని కూడా అందిస్తుంది. రాత్రి పూట కళ్లకు కాటుక పెట్టుకొని పడుకోవడం వల్ల కళ్ల శుభ్రపడి కంటిలో ఉండే మలినాలు తొలగిపోతాయి.



**పెట్టుకునేటప్పుడు..** కళ్లకు కాటుక పెట్టుకోవడం కూడా ఓ కళే! కాలుక పెట్టుకునేటప్పుడుకొన్ని నియమాలు పాటిస్తే మరింత ఆకర్షణీయంగా కనిపించచ్చు.
◗ తర్వాత కళ్లను పొడిగా తుడుచుకొని మాయిశ్చరైజింగ్ క్రీమ్‌ని కళ్ల చుట్టూ మసాజ్ చేసుకోవాలి. ఒకవేళ మీది ఆయిల్‌చర్మం అయితే క్రీమ్‌కి బదులు ఫేస్ పౌడర్ ఉపయోగిస్తే సరిపోతుంది. లేదా టిష్యూ పేపర్‌తోనైనా కళ్ల చుట్టూ నీట్‌గా తుడవాలి.
◗ మొదట కంటి కింది రెప్పకు. తర్వాత పై రెప్పకు అప్లై చేసుకోవాలి. దీనికోసం మనం ఉపయోగించే పరికరం (కాజల్ టిప్) గట్టిగా, గరుకుగా, కఠినంగా ఉంది. కనుర్బొకు పైన, కింద ఒక లైన్‌లా కూడా కాటుక పెట్టుకోవచ్చు. దీనివల్ల కళ్లు మరింత ఆకర్షణీయంగా కనిపిస్తాయి.
◗ కొంతమందికి కాటుక చేత్తో పెట్టుకునే అలవాటు ఉంటుంది. అలాంటివారు కాటుక పెట్టుకునే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవడం మరిచిపోవద్దు. అలాగే వేళ్లకు గోళ్లు పెద్దగా లేకుండా చూసుకోవాలి. ◗ బ్లాక్ జెల్ లైనర్ పెట్టుకుంటే కంటి అందాన్ని మరింత ద్విగుణీకృతం చేసుకోవచ్చు. ◗ కాటుకను చల్లటి ప్రదేశంలో ఉంచాలి. ఇలా ఉంచిన కాటుకను కంటికి పెట్టుకుంటే మంచి లుక్ వస్తుంది.
◗ తక్కువ నాణ్యత గల కాటుకను ఉపయోగించడం వల్ల అందులో ఉండే హానికారక రసాయనాలు వివిధ రకాల కంటి సమస్యలను కలుగజేస్తాయి.

**మచ్చపడకుండా..** ◗ కాటుక పెట్టుకునేటప్పుడు పొరపాటున కొన్నిసార్లు ముఖంపై ఎక్కడైనా అంటుంటుంది. దీనివల్ల ఆ ప్రదేశంలో మచ్చ ఏర్పడుతుంది. గట్టిగా తుడిస్తే ఆ ప్రదేశంలో మేకప్ పోయి డల్‌గా తయారవుతుంది. మరొకన్నిసార్లు కాటుక ముఖమంతా విస్తరిస్తుంది. అలకాకుండా పెట్టుకున్న ప్రదేశం నుంచి విస్తరించకుండా. కళ్లు ఆకర్షణీయంగా కనిపించేలా కాటుకను ఎలా తీర్చిదుద్దుకోవాలో తెలుసుకుంది.. ◗ కాటుక పెట్టుకునే ముందు కళ్లకు ఫేస్ పౌడర్ అప్లై చేసుకోవాలి. దీనివల్ల కాటుకను ఫేస్ ఫౌడర్ గ్రహించి మరెక్కడా అంటుకోకుండా చేస్తుంది. ◗. కనురెప్పలు ఆయిలీగా ఉండటం వల్ల కూడ ఆకాటుక విస్తరించి మచ్చలు పడే అవకాశం ఉంటుంది. ఇలా కాకుండా ఉండాలంటే కాటుక పెట్టుకునే ముందే ఒక ఇయర్ బడ్‌ని తీసుకుని కనురెప్పలపై తుడవాలి. ఫలితంగా కాటుక విస్తరించకుండా.. కళ్లు ఆకర్షణీయంగా కనిపిస్తాయి. ◗ కాటుక పెట్టుకున్న తర్వాత కళ్లను నలపకూడదు. అలాగే కాటుక మర్కొడా అంటుకోకుండా ఉండాలంటే కాటుక పెట్టుకున్న భాగానికి కొంఎం కింది భాగలో లిక్విడ్ లైనర్‌ని అప్లై చేసుకోవాలి. దీంతో కాటుక కిందికి రాకుండా ఈ లైనర్ అడ్డుకుంటుంది. దీనివల్ల కళ్లకు మంచి లుక్ కూడా వస్తుంది. ❑


## చెలీ చిట్కా



చలి కాలంలో బ్యాక్టీరియా పెచ్చరిల్లే వకాశముంది. వైరల్ ఫీవర్లు దాడి చేయకుండా ఉండాలంటే రోగనిరోధక శక్తిని పెంచే వెల్లుల్లి తినాలి. ..

# అందరినీ ప్రేమిద్దాం, గౌరవిద్దాం

'కాగా అమ్మా, క్రొత్త ఆజ్ఞ నీకు వ్రాసినట్టు కాదు గాని మొదట నుండి మనకు కలిగిన ఆజ్ఞనే వ్రాయుచు, మనము ఒకరినొకరము ప్రేమింపవలెనని నిన్ను వేడుకొనుచున్నాను.



మనమాయన ఆజ్ఞల ప్రకారము నడుచుటయే ప్రేమ, మీరు మొదట నుండి వినిన ప్రకారము ప్రేమలో నడుచుకొనవలెను అనునదియే ఆజ్ఞ' (2 యోహాను 1:5,6). దేవుడి ఆజ్ఞ మనం ఒకరినొకరం ప్రేమించుకోవాలి. ఆధునిక యుగంలో కంప్యూటర్ శకంలో హైటెక్ నాగరికత లో ఉన్న మనం ప్రపంచాన్ని అద్భుతమైన విధానంలో అభివృద్ధిపథంలోకి తీసుకెళ్తున్నాం అని భావిస్తున్నాం. ఇది నిజమే. కాని ప్రేమలో మాత్రం చాలావరకు విఫలమైపోతున్నాం. మనుష్యుల్లో స్వార్థం విపరీతంగా పెరిగిపోతున్నది. మనుషుల మధ్య సంబంధాలు పలుచబడిపోతున్నాయి. సెల్‌ఫోన్ మైకంలో కుటుంబ అనుబంధాలను సైతం లెక్కచేయలేని తనంలో జీవిస్తున్నాం. అసలు మన గురి, గమ్యం ఏమిటో కూడా విస్మరిస్తున్నాం. ఈ పరిస్థితుల్లో దేవుడి ఆజ్ఞ ప్రకారం మనం ఇతరులను ప్రేమించడంలో ఎంతవరకు ఆయనను సంతోషపెడుతున్నాం? అని ప్రశ్నించుకుంటే బాగుంటుందేమో! సంఘాల్లో స్వార్థం పెరిగిపోయింది. ఆధిపత్యపోరు, ధనాపేక్ష, హక్కులు, పోరాటాల కోసం కేసులు వేసుకుంటూ ఒకరినొకరం ద్వేషించుకుంటు న్నాం. దేవుడు ప్రేమా మయుడు. ప్రేమించడం దేవుడి నైజం. ఆయన రక్తంలో విమోచించబడిన మనం దేవుడి అడుగుజాడల్లో పయనిస్తున్నామా? తప్పు చేస్తే ఎంత త్వరగా 'క్షమాపణ' అడిగేస్తున్నాం? పంతాలు, పట్టింపులు, గర్వపు భావాలతో మనం నిజంగా పాతాళంలోకి కూరుకునిపోతున్నామేమో అనిపిస్తుంది. నేడు క్రైస్తవ్యం ప్రపంచవ్యాప్తంగా వ్యాపించింది అంటే మన పూర్వీకులు, భక్తుల ప్రాణాలను త్యాగం చేయడం బట్టే కదా! మనం ఇతరుల కోసం ప్రాణాలను ఇవ్వనక్కర్లేదు. కాస్త ప్రేమిస్తే చాలు. ప్రేమ తప్పులు, పొరపాట్లను క్షమించేలా చేస్తుంది. లోపాలను ఎత్తిచూపేందుకు ఇష్టపడదు. దేవుడి ప్రేమను బట్టే కదా మనం రక్షించబడ్డాం. మనం ఇతరులకు ఏమీ చేయలేకపోయినా కాస్త ప్రేమిసే చాలు. దేవుడి ఆజ్ఞల్ని మనం పాటించినట్లే. కాబట్టి ఇకనుంచైనా మనం అందరినీ ప్రేమిద్దాం, గౌరవిద్దాం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# కాల్షియం తగ్గుతోందా?

**కదలికల్లోనూ, శరీర బరువును మోయడం లోనూ కీళ్లదే ప్రధాన పాత్ర. 30 ఏళ్లు నిండి నప్పటి నుంచి ఆడ వారిలో కాల్షియం శాతం తగ్గుతుంది. పిల్లలను కనడం, అధిక బరువు కీళ్ల నొప్పులకు కారణమవు తాయి. కొన్ని జాగ్రత్తలతో ఈ సమస్య బారిన పడకుండా ఉండొచ్చు.**



◗ ఇంటి పనేగా అని చాలామంది చిన్నచూపు చూస్తారు. కానీ, శరీరంపై ఎక్కువ శ్రమ పడేలా చేస్తాయివి. కూర్చోవడం సహా ఒకే భంగిమలో ఏ పనైనా ఎక్కువసేపు చేయాల్సొస్తే మధ్యలో గుర్తుంచుకుని మరీ విరామం తీసుకోవాలి. వీలున్నప్పుడల్లా చిన్న చిన్న స్ట్రెచింగ్ వ్యాయామాలు చేస్తుండాలి. ◗ గర్భం దాల్చడం, హార్మోనుల్లో మార్పులు అధిక బరువుకు కారణమవుతాయి. దీనిపై ముందు నుంచే దృష్టిపెట్టాలి. ఆరోగ్యకరమైన ఆహారం, జీవన విధానాలతో బరువు తగ్గేలా చూసుకోవాలి. ◗ శరీరానికి తగినంత నీటిని అందించాలి. లేదంటే డీహైడ్రేషన్ సమస్య వస్తుంది. దేహం తనకు అవసరమైన నీటినికార్టిలేజెస్ నుంచి గ్రహిస్తుంటుంది. ఇదీ ఎముకలు అరిగిపోవడానికి కారణమవుతుంది. చక్కెరలతో నిండినద్రవ పదార్థాలకు దూరంగా ఉండాలి. ❑

# ముగ్గులకు ఆహ్వానం



ముగ్గుల సీజన్ వచ్చేసింది. సంక్రాంతి, న్యూఇయర్ పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడుతున్నారు. ఈ సందర్భంగా చెలి కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది...

- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి.

ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.

- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

**మా చిరునామా:**
ఎడిటర్, వార్త (చెలిడెస్క్),
396, డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్,
హైదరాబాద్- 500080.
మెయిల్ :
cheli@vaartha.com

# బంగ్లాపై భారత్ ఘన విజయం



## 227 పరుగుల తేడాతో బంగ్లా ఓటమి

**ఛటోగ్రామ్:** బంగ్లాదేశ్‌పర్యటనలో ఎట్టకేలకు టీమిండియా విజయంసాధించింది. మూడు వన్డేల సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లుఓడిన టీమిండియా శనివారం జరిగిన చివరి వన్డేలో అద్భుత విజయం సాధించింది. ఏకపక్షంగా సాగిన నామమాత్రపు చివరి వన్డేలో సమిష్టిగా రాణించిన రాహుల్‌సేన 227పరుగుల భారీ తేడాతో గెలిచింది. చివరి మ్యాచ్‌లో ఓడినా బంగ్లాదేశ్ 2:1 సిరీస్ కైవసం చేసుకుంది. ఈమ్యాచ్‌లోముందుగా బ్యాటింగ్‌చేసిన టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 409 పరుగులుచేసింది. ఇషాన్‌కిషన్ 131 బంతుల్లో 24 ఫోర్లు, పదిసిక్స్‌లతో 210 పరుగులుచేసి డబుల్‌సెంచరీతో చెలరేగాడు. విరాట్‌కోహ్లీ 91 బంతుల్లో 11 ఫోర్లు, రెండు సిక్స్‌లతో 113 పరుగులుచేసి సెంచరీతో రాణించాడు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన బంగ్లాదేశ్ 34 ఓవర్లలో 182 పరుగులకే కుప్పకూలి గోరపరాజయం చవిచూసింది. షకీబ్ అల్‌హసన్ 43 మినహా అంతా విఫలం అయ్యారు.

భారత బౌలర్లలో శార్థూల్ ఠాకూర్ మూడు వికెట్లు తీయగా అక్షర్‌పటేల్, ఉమ్రాన్ మాల్లిక్ రెండేసి వికెట్లు తీసారు. మహ్మద్‌సిరాజ్, కుల్దీప్‌యాదవ్, వాషింగ్టన్‌సుందర్ తలో వికెట్‌తీసారు. ఇషాన్ కిషన్‌చేసిన 210 పరుగులను కూడా బంగ్లా బ్యాటర్లు సాధించలేకపోయారు. 410 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన బంగ్లాదేశ్‌కు ఆదిలోనే గట్టిషాక్ తగిలింది. ఓపెనర్ అనముల్‌హక్ ఎనిమిది, అక్షర్‌పేటల్ బౌలింగ్‌లో క్యాచౌట్ అయ్యాడు. ఆ కొద్దిసేపటికే కెప్టెన్ లిటన్‌దాస్ 29ని సిరాజ్ పెవిలియన్‌కు పంపించాడు. దాంతో పవర్‌ప్లేలో బంగ్లాదేశ్ రెండు వికెట్లనష్టానికి 66 పరుగులు చేసింది. అనంతరం మరింత కట్టడిగా బౌలింగ్ చేసిన భారత బౌలర్లు వరసగా వికెట్లుతీసారు. ముష్ఫికర్ రహీమ్ ఏడును అక్షర్‌పటేల్ క్లీన్‌బౌల్డ్‌చేయగా యాసిర్ ఆలీ 25ని ఉమ్రాన మాలిక్ వికెట్లముందు బోల్తాకొట్టించాడు. అర్ధ సెంచరీకి చేరువైన షకీబ్ అల్‌హసన్ 43ను కుల్దీప్ యాదవ్‌క్లీన్ బౌల్డ్‌చేయగా సిక్సర్‌తో జోరు చూపించిన మహ్మదుల్లాను సుందర్ ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. దాంతో బంగ్లాదేశ్ 143 పరుగులకే ఆరువికెట్లునష్టపోయింది. ఈ పరిస్థితుల్లో శార్థూల్ ఠాకూర్ వరుస ఓవర్లలోమూడు వికెట్లు తీసాడు. ఆఫిఫ్ హోస్సేన్ ఎనిమిది, మెహదీ హసన్ మూడు, ఎబాదత్‌హోస్సేన్‌లను పెవిలియన్‌కు పంపించాడు. టస్కిన్ అహ్మద్ 17 పరుగులుచేసి నాటౌట్‌గా ఉన్నాడు. మూడు భారీ సిక్సర్లతో అభిమానులు అలరించే యత్నంచేసాడు. ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను ఉమ్రాన్ మాల్లిక్ క్లీన్‌బౌల్డ్‌చేయడంతో భారత విజయం లాంఛనంగా పూర్తయింది. బంగ్లాదేశ్ 34 ఓవర్లలో 182 పరుగులకే ఆలౌట్ అయింది. దీనితో భారత్ 227 పరుగుల తేడాతో ఘనవిజయంసాధించింది.



## బ్రెజిల్‌పై క్రోయేషియా గెలుపు

**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న ఫిఫా ప్రపంచపోటీల్లో బ్రెజిల్‌కు క్రీడాశోకం మిగిలింది క్రోయేషియాతోజరిగిన క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లో బ్రెజిల్ ఓటమిపాలయింది. మ్యాచ్ ఆరంభం నుంచి నువ్వానేనా అన్నట్లు సాగింది. ఈక్రమం లోనే రెండుజట్లు సరైన అవకాశాలు రాబట్టుకోలేకపోయాయి. తొలిహాఫ్ టైమ్లుఓ ఒక్కగోల్‌కూడా నమోదుకాలేదు. సెకండాఫ్‌లో రెండుజట్లు బాహాబాహీ తలపడ్డాయి. ఇటుబ్రెజిల్, అటుక్రోయేషియా మంచి డిఫెన్స్‌తో ప్రత్యర్థికి ఛాన్స్ ఇవ్వకుండా ప్రయత్నుఇంచాయి. రెండో ఆట సగం కూడా గోల్‌లేకుండానేముగిసింది. దీనితో అదనంగా 30 నిమిషాలు అదనపు టైమ్ ఇచ్చినట్లు రిఫరీలు ప్రకటించారు. ఈక్రమంలోనే నెయ్‌మార్ తన సత్తాచూపించాడు. బ్రెజిల్ తరపున తొలి గోల్‌సాధించాడు. విజయం తమదేనని బ్రెజిల్ ధీమాతో ఉంది.కానీ క్రోయేషియా కూడా ఏమాత్రం తగ్గకుండా ఆదేశ ప్లేయర్ పెట్కానిక్ తన గోల్‌చేసి స్కోర్లు సమంచేసాడు. దీనితో ఎక్స్‌ట్రాటైమ్‌లోకూడా సమంస్కోర్లతోనిలిచాయి. పెనాల్టిషూటౌట్ ప్రారంభించారు. బ్రెజిల్ ఆటగాళ్లు రోడ్రిగో, మార్కినో గోల్‌చేయడంలో విఫలం అయ్యారు. అదే సమయంలో క్రోయేషియా జట్టులోని నికోలా వ్లాసిక్, లావ్రోమేయర్, లూకా మాడ్రిక్,మిస్లావ్ ఆర్సిక్ నలుగురూ గోల్స్‌చేసారు. దీనితో క్రోయేషియా జట్టు 4:2 తేడాతో బ్రెజిల్‌నుఓడించింది. క్రోయేషియా జట్టు సెమీఫైనల్స్‌లో అర్జంటీనాతో తలపడుతోంది.

## సెమీఫైనల్స్‌కు చేరిన అర్జంటీనా

### చెలరేగి గోల్స్‌చేసిన సూపర్‌స్టార్ మెస్సీ

**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న ప్రపంచ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌పోటీల్లో ఫుట్‌బాల్ సూపర్‌స్టార్ లియోనెల్ మెస్సీ మరోసారి సత్తాచూపించాడు. అర్జంటీనాజట్టుకు నాయకత్వం వహిస్తున్న ఆతను పెనాల్టీ షూటౌట్‌లో నెదర్లాండ్స్‌ను ఓడించి తమ జట్టును సెమీఫైనల్స్‌కు చేర్చాడు. హోరాహోరీగాసాగిన క్వార్టర్‌ఫైనల్స్ మ్యాచ్‌లో రెండు జట్లమధ్య తేడా మెస్సీనే అనడంలో ఎలాంటి సందేహంలేదు. మ్యాచ్‌ప్రారంభం నుంచేమెస్సీ టీమ్ ఆధిపత్యంతో కొనసాగింది. ఫస్టాఫ్‌లో 53శాతం బంతిని తమవద్దే ఉంచుకన్న అర్జంటీనా గోల్స్‌చేయడానికే పట్టుదలతో ఆడింది. ఈక్రమంలోనే సారథి మెస్సీ అద్భుతమైన షాట్‌తో ఒకగోల్‌సాధించాడు. తర్వాత నెదర్లాండ్స్ ఎంతప్రయత్నించినా తొలి హాఫ్‌లో గోల్‌చేయలేకపోయింది. దీనితో ఫస్టాఫ్‌లో అర్జంటీనా 1:0తో ఆధిక్యంలోనిలిచింది. సెకండాఫ్‌లోకూడా అర్జంటీనా బంతిని తమవద్దనే ఎక్కువ ఉంచుకుంది. ఈ క్రమంలో నెదర్లాండ్స్ ఆటగాడుచేసిన పొరపాటువల్ల అర్జంటీనాకు పెనాల్టీ దక్కింది. ఈఛాన్స్ ఉపయోగించుకని తనే కిక్‌తీసుకుని తెలివిగా బంతిని గోల్‌లోకి కొట్టి తనఖాతాలో రెండోగోల్ వేసుకున్నాడు. దీనితో అర్జంటీనా 2:0 ఆధిక్యంకు పెరిగింది.

నెదర్లాండ్స్ అప్పటినుంచి రెచ్చిపోయింది. స్టీవెన్ బర్గూయిస్ బంతిని బాక్స్ ప్రాంతంలోకి పంపగా అక్కడ ఉన్న వూట్ వెగ్రాస్ట్ చాకచక్యంగా గోల్‌చేసాడు. రిఫరీ అదనంగా మరో పదినిమిషాలు జతచేసాడు. ఆసమయంలో మరోసారి వెగ్రాస్ట్‌కు గోల్‌చేసే ఛాన్స్ వచ్చింది. దీనితో మ్యాచ్‌ముగిసే సమయానికి రెండుజట్లుసోరు 2పాయింట్లతో సమంగా నిలిచింది. దీనితో మరో 30 నిమిషాలు ఎక్స్‌ట్రా టైమ్ ఇచ్చింది. అదనంగా ఇచ్చిన సమయంలో 65శాతం పాటు బంతిని తమ వద్దనే ఉంచుకన్న అర్జంటీనా అటాక్‌చేయడానికి ప్రయత్నించలేదు. బంతిని తమ అధీనంలోనే ఉంచుకుంది. నెదర్లాండ్స్‌కూడా రీగ్రూప్ అయి అర్జంటీనా దాడిని ఎదుర్కొనడానికి సిద్ధంగా నిలిచింది. చివరి నిమిషంలో గోల్‌చేసి నెదర్లాండ్స్‌ను ఉక్కిరిబిక్కిరిచేయాలని అర్జంటీనాభావించింది. ఈక్రమంలో నెదర్లాండ్స్ పెనాల్టీ షూటౌట్‌లో విఫలం అయింది. ఛాన్స్‌కోసం కాచుకుని ఉన్న అర్జంటీనా 4:3 తేడాతో నెదర్లాండ్స్‌ను ఓడించి సెమీఫైనల్‌కు చేరింది.



## రాహుల్‌కెప్టెన్సీలోనే మళ్లీ కోహ్లీ సెంచరీ!

**ఛటోగ్రామ్:** మూడో వన్డేలో టీమిండియామాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ 91 బంతుల్లో 11ఫోర్లు, రెండు సిక్స్‌లతో 113 పరుగులుచేసి సెంచరీని దాటేసాడు. వన్డే ఫార్మాట్‌లో మూడేళ్ల నిరీక్షణకు తెరదించుతూ మూడంకెల స్కోరును అందుకున్నాడు. ఓవరాల్‌గా 72వ ఎంచరీ నమోదుచేసిన కింగ్‌కోహ్లీ ఆస్ట్రేలియా దిగ్గజం రికీ పాంటింగ్ (71)ను అధిగమించాడు. యువ ఓపెనర్ ఇషాన్‌కిషన్ డబుల్‌సెంచరీతో చెలరేగడంతో ఆతనికి అండగా యాంకర్ రోల్‌పోషించిన విరాట్ ఆతను ఔటైన తర్వాత భారీ సిక్సర్‌తో తన సెంచరీని పూర్తిచేసాడు. ఆసియా కప్ 2022 ముందువరకూ నిలకడలేమి ఫామ్‌తో ఇబ్బందిపడిన విరాట్ నెలరోజుల సుదీర్ఘ విరామంతో మళ్లీ టచ్‌లోకి వచ్చాడు. ఆసియాకప్‌లో ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లోసెంచరీ అందుకున్న కోహ్లీమూడేళ్ల తర్వాత 71సెంచరీ నమోదుచేసాడు. కెఎల్‌రాహుల్ కెప్టెన్సీలోనే 71,72వ సెంచరీలుబాదాడు. ఈ రెండుశతకాలను సిక్సర్లతోనే అందుకున్నాడు. మూడు దేశాలపై వెయ్యిపరుగులు పూర్తిచేసిన ఐదో ఆటగాడిగా కోహ్లీ ఆసీస్ మాజీ కెప్టెన్ రికీపాంటింగ్, టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీతోపాటు శ్రీలంక మాజీ కెప్టెన్ దిగ్గజాలు డిసిల్వా, అర్జున రణతుంగా పక్కనచేరాడు.

## కొడితే సిక్స్..లేదంటే బౌండరీ..

### మూడో వన్డేలో చెలరేగిన ఇషాన్‌కిషన్



**ఛటోగ్రామ్:** భారత యువ ఓపెనర్ ఇషాన్‌కిషన్ చరిత్ర సృష్టించాడు. బంగ్లాదేశ్‌తో జరుగుతున్న మూడో వన్డేలో అద్భుత ద్విశతకం సొంతంచేసుకున్నాడు. గాయపడిన రోహిత్‌శర్మ స్థానంలో జట్టులోకి వచ్చిన ఇషాన్ 126 బంతుల్లో 200 పరుగులుచేసాడు. వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా డబుల్‌సెంచరీ నమోదుచేసిన క్రికెటర్‌గా నిలిచాడు. వన్డేల్లో డబుల్‌సెంచరీనమోదుచేసిన నాలుగో భారతక్రికెటర్‌గా ఇషాన్‌కిషన్‌నిలిచాడు. శిఖర్‌ధావన్‌తోకలిసి ఓపెనర్‌గా బరిలోకి దిగిన ఇషాన్ ఆరంభంలో ఆచితూచి ఆడాడు. 50 బంతుల్లో అర్ధసెంచరీచేసిన ఇషాన్ తర్వాతచెలరేగాడు. 85 బంతుల్లో సెంచరీచేసాడు. సెంచరీ తర్వాత యువ ఓపెనర్ విశ్వరూపం చూపించాడు. కొడితేసిక్స్ లేదంటే ఫోర్‌అన్నట్లుగా షాట్లు ఆడాడు. 126 బంతుల్లో ఇషాన్ డబుల్ సెంచరీ చేసేసాడు. 24ఫోర్లు, పదిసిక్స్‌లుబాదిన ఇషాన్‌కిషన్ 156పరుగులను బౌండరీల రూపంలోనే రాబ ట్టాడు. 131 బంతుల్లో 210 పరుగులుచేసినిషాన్ భారీ షాట్‌కు యత్నించి టస్కిన్ అహ్మద్ బౌలింగ్‌లో లిటన్‌దాస్‌కు క్యాచౌట్ ఆయ్యాడు. బంగ్లాదేశ్‌లో బంగ్లాదేశ్‌పై అత్యధిక వ్యక్తిగత స్కోరునమోదుచేసిన క్రికెటర్‌గా ఇషాన్‌రికార్డు సాధించాడు. జట్టుస్కోరు 15 పరుగుల వద్ద శిఖర్‌ధావన్ మూడుపరుగులకే ఔట్‌కాగా విరాట్‌కోహ్లీతోకలిసి స్కోరుబోర్డును ఇషాన్‌పరుగులు పెట్టించాడు. రెండో వికెట్‌కు ఏకంగా 290 పరుగులజోడించాడు. అందులో 200 పరుగులు ఇషాన్‌చేసినవే.

## రుణాలపై బ్యాంకులకు ఆర్‌బిఐ హెచ్చరిక

**ముంబై, డిసెంబర్ 10:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆర్థిక పరిస్థితులు సెంట్రల్ బ్యాంకులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఆ క్రమంలోనే రిజర్వ్ బ్యాంకు ఈ యేడాది ఐదవసారి వడ్డీరేట్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇది అన్ని రకాల రుణాలపై ప్రభా వాన్ని చూపుతోంది. అయితే ఈ క్రమంలో బ్యాంకులు రుణాల వితరణ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాల్సిన సమయంగా తెలుస్తోంది. ప్రపంచం లోని పలు దేశాలను ఆర్థిక మాంద్యం ఆవ రించిన వేళ ఆర్‌బిఐ చర్యలను కట్టుదిట్టం చేసింది. ఈ క్రమంలో దేశంలోని బ్యాంకులను ముందుగానే హెచ్చరికలు జారీచేసింది. ఎందుకంటే చాలా కాలం తర్వాత దేశీయ బ్యాంకింగ్ రంగంలోని అనేక బ్యాంకులు నష్టాల భారాన్ని తగ్గించుకుని లాభాల్లోకి వచ్చాయి. ఈ క్రమంలో మొండి బకాయిల బరువు తగ్గించుకున్నాయి. అందు వల్ల వ్యాపారాలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో బ్యాంకులు రిస్క్ తీసుకునే విషయంపై రిజర్వ్ బ్యాంకు కీలక సూచనలు చేసింది. బ్యాంకులు తమ వ్యాపారాలను ముందుకు తీసుకెళ్లే క్రమం లో జాగ్రత్తగా ఉండాలని సెంట్రల్ బ్యాంకు సూచించింది. ఈ నేపథ్యంలో యూరప్, అమెరికా మార్కెట్లకు గణనీయమైన ఎక్స్పోజర్ కలిగి ఉన్న కంపెనీలకు రుణాలను ఇచ్చే విషయంలో జాగ్రత్త వహించాలని బ్యాంకులని ఆర్‌బిఐ కోరింది. రష్యా-క్రెయిన్ వివాదం ప్రారంభంతో అందులో ప్రత్యక్షంగానో లేక పరోక్షంగానో భాగస్వాములైన యుఎస్, యుకె ప్రస్తుతం దాని ప్రభావాన్ని చూస్తున్నం దున ఈ జాగ్రత్తలు చేసినట్లు సమాచారం. ఆందోళన ప్రారంభమైన తర్వాత రష్యాతో పాటు ఇతర దేశాలతో చెల్లింపులు రూపాయి మారకంగా చేయాలని భారత్ నిర్ణయించింది. అందుకోసం ప్రత్యేక రూపాయి వోస్ట్రో ఖాతాలను తెవరడానికి కేంద్రం ప్రభుత్వ యాజమాన్యంలోని బ్యాంకులను అనుమతించింది.



## వాణిజ్యం

### భారత్ విదేశీ కరెన్సీ ఖజానా కళకళ

**ముంబై, డిసెంబరు 10:** భారత్ విదేశీ మారకపు నిల్వ లు వరుసగా నాలుగో వారం కూడా పురోగ మించాయి. డిసెంబరు 2వ తేదీతో ముగిసిన వారంలో 11 బిలియన్ డాలర్లు పెరిగి 561.162 బిలియన్ డాలర్లకు చేరాయి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఈ గణాంకా లను విడుదల చేసింది. అక్టోబరు 2021న దేశ విదేశీ నిల్వలు రికార్డు స్థాయిలో 645 బిలియన్ డాలర్లకు చేరాయి. అయితే అంతర్జాతీయ పరిణామాలు, రూపాయి బలహీనత, ఒడుదుడుకులను ఎదుర్కొనేందుకు ఆర్‌బిఐ పరిమిత జోక్యం, తదితర కారణాల నేపథ్యంలో క్రమంగా 520 బిలియన్ డాలర్ల వరకూ దిగివచ్చాయి. ఒక దశలో వరుసగా ఎనిమిది నెలలూ దిగువబాటన పయనించాయి. కొంత ఒడుదుడుకు లతో డిసెంబరు 2తో గడచిన నెల రోజుల్లో విదేశీ పెరుగుదల ధోరణి ప్రారంభమైంది. తాజా గణాంకాలు విభాగాల వారీగా చూస్తే, డాలర్ల రూపంలో పేర్కొనే వివిధ దేశాల కరెన్సీ అసెట్స్ 9.694 బిలి యన్ డాలర్లు పెరిగి 496.984 బిలియన్ డాలర్లకు చేరాయి.

## భారత్ రక్షణ రంగ ఎగుమతులు రూ.14వేల కోట్లు



**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా దేశీయ రక్షణ రంగ ఎగుమతులు 2021-22లో రికార్డుస్థాయిలో రూ.14వేల కోట్లకు చేరుకున్నట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆయన 2014లోరక్షణ ఎగుమతులు రూ.900 కోట్లతో పోలిస్తే ప్రస్తుతం రూ.14వేల కోట్లు దాటాయని అన్నారు. అలాగే 2023 నాటికి రూ.19వేల కోట్లు, 2025 నాటికి రూ.25వేల కోట్ల విలువైన రక్షణ రంగ ఎగుమతుల లక్ష్యాన్ని చేరుకుంటామని మంత్రి పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా రక్షణ రంగ పరికరాలను దేశీయంగా ఉత్పత్తి చేసుకుంటున్నాము. ఇందుకు ఐఎన్ఎస్ విక్రాంత్ వంటి స్వదేశీ విమానవాహక నౌకలు ఒక ఉదాహరణ. అలాగే మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్‌కు అనుగుణంగా విదేశీ పెట్టుబడిదారులను ఆహ్వానిస్తూనే, స్వదేశీ కంపెనీల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టిసారించిందని ఆయన అన్నారు. రక్షణ మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, భారతదేశ రక్షణ ఎగుమతులు 2017-2021 మధ్య దాదాపు రూ.1,520 కోట్ల నుంచి రూ.8,435 కోట్లకు చేరుకున్నాయి. ఇది దాదాపు ఆరు రెట్లు పెరిగింది. ప్రధాని మోడీ తీసుకున్న నిర్ణయాల కారనంగా గత 8యేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ 3.5 లక్షల కోట్ల డాలర్ల జిడిపితో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని మంత్రి అన్నా రు. భారతదేశ జిడిపి రాబో యే పదేళ్లలో యుఎస్‌డి 8.5 లక్షల కోట్లకు పెరుగుతుంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 2021-22లో అత్య ధికంగా 83.6 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. అలాగే రానున్న రోజుల్లో భారత్ అత్యంత శక్తివంతమైన దేశాల్లో ఒకటిగా అవతరిస్తుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

## మార్కెట్లకు ఈ వారం ఐపిఒల క్యూ!

**ముంబై, డిసెంబర్ 10:** ప్రస్తుతం చాలా కాలం విరామం తర్వాత అనేకకంపెనీలు తమ ఐపిఒలను ఈక్విటీ మార్కెట్లోకి తీసుకొస్తున్నా యి. మార్కెట్ పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పటికీ, ధైర్యం చేసి వస్తున్న చాలా కంపెనీలు మంచి స్పందన పొందుతున్నాయి. అలా బంపర్ లిస్టింగ్ అయితే చాలా స్టాక్స్ తమ ఇన్వెస్టర్లకు మొదటిరోజే మంచిలాభాలను ఆర్జించిపెట్టాయి. అంతర్జాతీయ పరిణామాల మధ్య ఓలటైల్‌గా మారిన మార్కెట్లకు కొత్తగా వస్తున్న విజయవంతమైన ఐపిఒలు బూస్టర్ డోస్‌గా పనిచేస్తున్నాయి. ఇవి మార్కెట్లలో ఇన్వె స్టర్ల నమ్మకాన్ని కొంతమేర పెంచుతున్నాయి. ఈ క్రమంలో వచ్చే వారం దాదాపుగా రూ.1,830 కోట్లు విలువైన మూడు ఐపిఒలు దేశీయ స్టాక్ మార్కెట్లోకి వస్తున్నాయి. అయితే వీటిలో ఇన్వెస్ట్ చేసేందుకు రిటైల్ ఇన్వెస్టర్లు ఎంత వరకు మక్కువ చూపుతారు, ఏది విజయవంతంగా లిస్ట్ అవుతుందనేది మాత్రం వేచి చూడాల్సిందే. కానీ మంచి ఆదరణ పొందితే మొదటి రోజే ఇన్వెస్టర్లకు కనకవర్షం కురవడం కాయంగా కనిపిస్తోంది. దేశంలోని అతిపెద్ద వైన్ ఉత్పత్తిదారుగా ఉన్న సూలా వైన్‌యార్డ్స్ తాజాగా ఐపిఒ రూపంలో ఈక్విటీ మార్కెట్లోకి అడుగుపెడుతోంది. మరో రెండు రోజుల్లో అంటే డిసెంబర్ 12న మార్కెట్లోకి రాబోతోంది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.